




epaper. aksharakalam. com

# అక్షరకలం

తెలుగు దినపత్రిక

aksharakalam@gmail.com

సంపుటి : 19 సంచిక : 31 | 10-04-2026 శుక్రవారం | ఎడిటర్ : పిట్టల రామకృష్ణ | నల్లగొండ Published from Nalgonda, circulated throughout Telangana state | పేజీలు : 12 వెల : రూ.1.00




## తాత్కాలిక కాల్పుల విరమణ జరిగినా.. సైనిక బలగాలు ఇరాన్ చుట్టూ కొనసాగుతాయి

అమెరికా–ఇరాన్ మధ్య కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందం నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక ప్రకటన చేశారు. ఇరాన్ పూర్తిగా ఒప్పందాన్ని అమలు చేసే వరకు అమెరికా సైనిక బలగాలు అక్కడే కొనసాగుతాయని తెలిపారు.

2





## పాక్‌ను ముందు పెట్టి అమెరికా నాటకం

### హోర్ముజ్ తెరుచుకునేలా కాల్పుల విరమణ

### లెబనాన్‌పై దాడులతో మళ్లీ పీటముడి

40 రోజుల పాటు కొనసాగిన యుద్ధానికి తెర దించుతూ అమెరికా, ఇరాన్ దేశాలు రెండు వారాల కాల్పుల విరమణ ఒప్పందం చేసుకున్న సంగతి తెలిసిందే. పాకిస్థాన్ మధ్యవర్తిత్వంతో రెండు దేశాల మధ్య రాజీ కుదిరింది. రెండు దేశాల మధ్య రాజీ కుదర్చటాన్ని పాకిస్థాన్ గొప్పగా ప్రచారం చేసుకుంటోంది.

2

# రేవంత్ కన్నా...కెసిఆర్ పాలనే బెటర్



- నష్టపోయిన ప్రతి రైతును ఆదుకున్న కెసిఆర్
- తెలంగాణ ఏర్పాటు కెసిఆర్ వల్లనే సాకారమయ్యింది
- జాతీయ స్థాయిలో బిజెపి..రాష్ట్రంలో కెసిఆర్ బెటర్
- కాంగ్రెస్ పాలన చూశాక బిఆర్ఎస్ నయమన్న భావనలో ప్రజలు
- మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు
- బిఆర్ఎస్‌లో చేరుతున్నట్లు ప్రకటన

రేవంత్ రెడ్డి పాలన కంటే కేసీఆర్ పాలన బాగుందని మాజీ మంత్రి జీవన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. తాను త్వరలోనే బీఆర్ఎస్ పార్టీలో చేరబోతున్నట్లు స్పష్టం చేశారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ... నష్టపోయిన ప్రతి రైతును గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఆదుకుందని ప్రశంసించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయలేకపోతోందని విమర్శించారు. ఉద్యోగులు, నిరుద్యోగులను కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని ఆరోపించారు. ప్రజలు ఆశించిన పాలన రాలేదని జీవన్ రెడ్డి వ్యాఖ్యానించారు. రేవంత్ పాలన చూసిన తర్వాత కేసీఆర్ పాలనే బాగుందని ప్రజలు భావిస్తున్నారని చెప్పారు. జాతీయ స్థాయిలో బీజేపీ బెటర్ అని.. రాష్ట్ర స్థాయిలో కేసీఆర్ మెరుగైన నాయకుడని అభిప్రాయపడ్డారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కేసీఆర్ వల్లే సాధ్యమైందని గుర్తు చేశారు. జీవన్ రెడ్డి వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. ఇదిలావుంటే 13న జగిత్యాలలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో జీవన్ రెడ్డి బీఆర్ఎస్‌లో చేరే అవకాశం ఉందని సమాచారం.

# జీవన్‌రెడ్డిని కాంగ్రెస్ అన్నివిధాల ఆదరించింది

### గతంలో కెసిఆర్ పాలనను విమర్శించింది మరిస్తే ఎలా

### పొంగులేటిపై ఆరోపణలు కాదు..దమ్ముంటే చర్చకు రావాలి

### మీడియాతో పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్

2



మాజీ మంత్రి జీవన్‌రెడ్డి బీఆర్ఎస్ పార్టీలో చేరబోతున్న సందర్భంగా ఈ విషయంపై టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ స్పందించారు. జీవన్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీ చాలా చేసిందని ప్రస్తావించారు. ఆయనకు ఉన్నతమైన గౌరవం ఇచ్చిందన్నారు. జీవన్ రెడ్డికి కాంగ్రెస్ 14 సార్లు బీ ఫాం ఇచ్చిందని గుర్తుచేశారు. గురువారం గాంధీభవన్‌లో మీడియాతో మహేశ్ కుమార్ గౌడ్ మాట్లాడారు. ప్రజలు ఎన్నుకున్న నేత సీఎం రేవంత్‌రెడ్డి అని వ్యాఖ్యానించారు. రేవంత్‌రెడ్డి పోవాలి.. మార్పు రావాలి అనడానికి జీవన్ రెడ్డి ఎవరు..? అని ప్రశ్నించారు. కేసీఆర్ హయాంలో జరిగిన అవినీతి గురించి అనేక సార్లు జీవన్ రెడ్డి విమర్శించారని మహేశ్ కుమార్ గౌడ్ ప్రస్తావించారు. వాటిని మరచి ఇవాళ జీవన్ రెడ్డి మాట్లాడడం సరికాదన్నారు. ఆయనకు ఇష్టం లేకపోతే చేసేదేమీ లేదని, కానీ విమర్శలకు కూడా ఓ హద్దు ఉండాలని అన్నారు.



2

## నిజాయితీకి నిలువెత్తు నిదర్శనం

రాజకీయాల్లో నిఖార్సయిన నేత జీవన్‌రెడ్డిని ప్రశంసించిన కెటిఆర్ జగిత్యాలలో జీవన్‌తో భేటీ



## పాకిస్థాన్‌పై మాకు నమ్మకం లేదు

### ఇజ్రాయిల్ రాయబారి రూవెన్ అజార్ సంచలన వ్యాఖ్యలు

అమెరికా–ఇరాన్ మధ్య కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందానికి ఇజ్రాయెల్ కూడా మద్దతు పలికిన సంగతి తెలిసిందే. అయితే ఈ ఒప్పందంలో మధ్యవర్తిత్వ పాత్ర పోషించిన పాకిస్థాన్‌పై తమకు నమ్మకం లేదని ఆ దేశ రాయబారి పేర్కొన్నారు. భారత్‌లోని ఇజ్రాయెల్ రాయబారి రూవెన్ అజార్ తాజాగా మాట్లాడుతూ.. శాంతి చర్చల్లో పాక్ పాత్రపై సందేహం వ్యక్తం చేశారు. పాకిస్థాన్‌ను తాము విశ్వసించలేమని, నిర్ణయించుకుందని తాను భావిస్తున్నట్టు అజార్ పేర్కొన్నారు.

2

## బహదూర్‌పల్లి స్క్రాప్ గోదాంలో అగ్నిప్రమాదం

### సకాలంలో మంటలు ఆర్పడంతో తప్పిన ముప్పు

మేడ్చెల్, అక్షరకలం ప్రతినిధి

మేడ్చల్ జిల్లాలో భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. దుండిగల్ పరిధి బహదూర్‌పల్లి గ్రీన్‌హిల్స్ కాలనీలోని డెకరేషన్ స్క్రాప్ గోదాంలో మంటలు చెలరేగాయి. అగ్నికీలలు వేగంగా వ్యాపించడంతో పక్కనే ఉన్న అపార్ట్‌మెంట్‌లో పార్క్ చేసిన వాహనాలకు కూడా మంటలు అంటుకున్నాయి. ఈ అగ్నిప్రమాదం కారణంగా కాలనీలో దట్టమైన పొగ వ్యాపించింది. ఎగిసిపడుతున్న మంటలు, కమ్మేసిన పొగతో స్థానికులు భయాందోళనలకు గురవుతున్నారు. అగ్నిప్రమాదంపై సమాచారం అందుకున్న ఫైర్ సిబ్బంది మంటలను ఆర్పివేసేందుకు యత్నిస్తున్నారు. మరోవైపు జీడిమెట్ల పారిశ్రామిక వాడలోనూ భారీ అగ్నిప్రమాదం జరిగింది. ÷ర్ సిబ్బంది మంటలను అదుపులోకి తీసుకొచ్చారు.



2

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఉపయోగించుకోవాలి

### పలు గ్రామాల్లో ధాన్యం కొనుగోళ్లు ప్రారంభించిన పల్లా

ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి తెలిపారు. అడవి కేశవాపురం గ్రామాల్లో దాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు.

## ఆరు గ్యారెంటీలకు దిక్కేది

### రైతుల...అంగన్‌వాడీల సమస్యలు పట్టవా

### మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్

హన్మకొండ, అక్షరకలం ప్రతినిధి

:రైతుల ఓట్లు దండుకుని అధికారంలోకి వచ్చారని కాంగ్రెస్ ప్రభుత్వం వారి సమస్యలను విస్మరించిందని మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ విమర్శలు గుప్పించారు. ఎన్నికల ముందు ఆరు గ్యారంటీలు అని నమ్మించి.. ఇప్పటివరకు ఏ ఒక్క హామీని కూడా ప్రభుత్వం నెరవేర్చలేదని తెలిపారు. కేసీఆర్ పాలనలో వ్యవసాయం పండగలా ఉండేదని గుర్తుచేశారు. కేసీఆర్ ప్రభుత్వం అన్ని వేళల్లో రైతులకు అండగా ఉండేదని తెలిపారు. కేసీఆర్ పాలనలో విద్యుత్ రంగాన్ని అభివృద్ధి చేసి వ్యవయానికి 24 గంటల కరెంట్ ఇచ్చామని దాస్యం వినయ్ భాస్కర్ తెలిపారు. కానీ ఈ ప్రభుత్వం ఏ ఒక్క హామీని కూడా పూర్తిగా అమలుచేయలేదని విమర్శించారు. అంగన్‌వాడీలు రోజూ రో÷–డడెక్కి పోరాడుతున్నారని తెలిపారు. ఆశావర్కర్లది కూడా అదే పరిస్థితి అని అన్నారు. అంగన్‌వాడీల సమస్యలను తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ నెరవేర్చారని తెలిపారు. రూ.4వేలు ఉన్న జీతాన్ని రూ.7వేలకు పెంచారని గుర్తుచేశారు. మళ్లీ జీతం సరిపోవడం లేదంటే రూ.10,500కు పెంచారని అన్నారు. ఆనాడు బీఆర్ఎస్ ప్రభుత్వానిది, తెలంగాణ ఉద్యోగులది పేగుబంధంలా ఉండేదని దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఉద్యోగులకు జీతాలు పెంచామని తెలిపారు.

# తాత్కాలిక కాల్పుల విరమణ జరిగినా.. సైనిక బలగాలు ఇరాన్ చుట్టూ కొనసాగుతాయి

### స్పష్టం చేసిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్

**వాషింగ్టన్, అక్షరకలం ప్రతినిధి**

అమెరికా–ఇరాన్ మధ్య కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందం నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక ప్రకటన చేశారు. ఇరాన్ పూర్తిగా ఒప్పందాన్ని అమలు చేసే వరకు అమెరికా సైనిక బలగాలు అక్కడే కొనసాగుతాయని తెలిపారు. ఇరాన్–అమెరికా మధ్య బుధవారం రెండు వారాల కాల్పుల విరమణ ఒప్పందం కుదిరిన సంగతి తెలిసిందే. అయినప్పటికీ తమ దేశానికి చెందిన యుద్ధ నౌకలు, విమానాలు, సైనికులు, ఆయుధాలు మొదలైనవి ఇరాన్ పరిసర ప్రాంతాల్లోనే ఉంటాయని ట్రంప్ పేర్కొన్నారు .యుద్ధం ముగింపునకు సంబంధించి పూర్తి స్థాయి ఒప్పందం అమలయ్యేంత వరకు సైనికులు వెనక్కి రారని ట్రంప్ తెలిపారు. ఒకవేళ ఒప్పందాన్ని ఇరాన్ పాటించకపోతే మునుపెన్నడూ చూడని స్థాయిలో విరుచుకుపడతామని హెచ్చరించారు. హోర్ముజ్ జలసంధి మార్గం సురక్షితంగా ఉండాలని, నౌకాయానం నిరంతరం కొనసాగాలని అన్నారు. ఒప్పందం కుదిరేవరకు అమెరికా సైన్యం అక్కడే విశ్రాంతి తీసుకుంటూ, తమ తదుపరి మిషన్ కోసం ఎదురుచూస్తుందన్నారు. మరోవైపు తాత్కాలిక కాల్పుల విరమణ ఒప్పందం అమల్లో ఉన్నప్పటికీ, లెబనాన్‌పై ఇజ్రాయెల్ దాడులు భారీగా కొనసాగుతున్నాయి. ఇజ్రాయెల్ దాడుల్లో కనీసం 254 మంది మరణించినట్టు వార్తలు వస్తున్నాయి. 1,100 మందికి పైగా గాయపడ్డారని సమాచారం. ముఖ్యంగా బీరుట్, దక్షిణ లెబనాన్ ప్రాంతాల్లో నష్టం మరింత తీవ్రంగా ఉందని వార్తలు వస్తున్నాయి.

# పాక్‌ను ముందు పెట్టి అమెరికా నాటకం

### హోర్ముజ్ తెరుచుకునేలా కాల్పుల విరమణ

### లెబనాన్‌పై దాడులతో మళ్లీ పీటముడి

**న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి**


40 రోజుల పాటు కొనసాగిన యుద్ధానికి తెర దించుతూ అమెరికా, ఇరాన్ దేశాలు రెండు వారాల కాల్పుల విరమణ ఒప్పందం చేసుకున్న సంగతి తెలిసిందే. పాకిస్థాన్ మధ్యవర్తిత్వంతో రెండు దేశాల మధ్య రాజీ కుదిరింది. రెండు దేశాల మధ్య రాజీ కుదర్చటాన్ని పాకిస్థాన్ గొప్పగా ప్రచారం చేసుకుంటోంది. తనను తాను శాంతిదూతగా చెప్పుకుంటోంది. ఇలాంటి సమయంలో బ్రిటన్‌కు చెందిన ది ఫైనాన్షియల్ టైమ్స్ న్యూస్ పేపర్ సంచలన కథనాన్ని ప్రచురించింది. ఆ కథనం ప్రకారం.. అమెరికా ఒత్తిడి కారణంగానే పాకిస్థాన్ మధ్యవర్తిత్వం చేయడానికి ముందుకు వచ్చింది. ఇరాన్, అమెరికాల మధ్య రాజీ కుదిరితే హోర్ముజ్ జలసంధి మళ్లీ తెరుచుకుంటుందని అమెరికా భావించింది. అందుకే ఇరాన్‌ను యుద్ధం ఆపేలా ఒప్పించమని పాకిస్థాన్‌ను కోరింది. గత కొన్ని వారాల నుంచి ట్రంప్ ప్రభుత్వం పాకిస్థాన్‌పై ఒత్తిడి పెంచింది. అమెరికా ఒత్తిడి కారణంగానే బలవంతంగా ఇరాన్‌తో చర్చలకు పాకిస్థాన్ ఒప్పుకుంది. ఎంతో కష్టం మీద ఇరాన్‌ను రాజీకి ఒప్పించింది. అమెరికాకు సంబంధించినంత వరకు పాకిస్థాన్ మధ్యవర్తి కాదు.. ఇరాన్‌తో సంధి చేసుకోవడానికి ఓ మార్గం మాత్రమేనని ది ఫైనాన్షియల్ టైమ్స్ తన కథనంలో పేర్కొంది. ఇజ్రాయెల్ కారణంగా అమెరికా, ఇరాన్ దేశాల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం విఫలం అయ్యేలా ఉంది. ఇజ్రాయెల్ లెబెనాన్‌పై మిస్సైల్ దాడులు చేసింది. ఈ దాడుల్లో 200 మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు. ఈ నేపథ్యంలో ఇరాన్ హోర్ముజ్ జలసంధిని మళ్లీ మూసి వేసింది. దీంతో ట్రంప్ ఆగ్రహానికి గురయ్యారు. గురువారం ది ట్రూత్‌లో ఓ పోస్టు పెట్టారు. 'అమెరికా ఈజ్ బ్యాక్. ఇప్పటికే బలహీనపడిన శత్రువును పూర్తిగా నిర్మూలించేందుకు సిద్ధంగా ఉన్నాం. హోర్ముజ్‌ను తెరవకపోతే దాడులు తప్పవు. ఒప్పందం కుదరకపోతే ఈసారి తీవ్రమైన దాడులు చేస్తాం. ఎన్నడూ లేని విధంగా ఇరాన్‌పై విరుచుకుపడతాం. ఇప్పటికే ఇరాన్ చుట్టూ అమెరికా బలగాలున్నాయి. అణ్వాయుధాలను ఇరాన్ వదలాల్సిందేనని రాసుకొచ్చారు. అయితే ఇరాన్ కూడా పట్టుదలగానే ఉంది. లెబనాన్‌పై ఇజ్రాయెల్ దాడులకు ప్రతిస్పందనగా ఇరాన్ మరోసారి హోర్ముజ్ జలసంధిని మూసివేసింది. అమెరికా, ఇరాన్‌లు బుధవారం రెండు వారాల కాల్పుల విరమణను ప్రకటించాయి. దీనిలో భాగంగా, ప్రపంచ ఇంధన సరఫరాలను పునరుద్ధరించేందుకు వీలుగా హోర్ముజ్ జలసంధిని తిరిగి తెరవడానికి ఇరాన్ అంగీకరించింది. అమెరికా తీసుకున్న నిర్ణయానికి ఇజ్రాయెల్ ప్రధాన మంత్రి బెంజమిన్ నెతన్యాహు మద్దతు తెలిపారు. అయితే లెబనాన్‌తో కాల్పుల విరమణ ఉండదని చెప్పారు. లెబనాన్‌పై ఇజ్రాయెల్ భీకర దాడులు చేసింది. పది నిమిషాల వ్యవధిలో లెబనాన్‌లోని పలు ప్రాంతాలపై సుమారు 100 ఎయిర్ స్ట్రైక్స్ చేసింది. ఈ దాడుల్లో దాదాపు 180 మంది ప్రాణాలు కోల్పోయినట్టు తెలుస్తోంది. 837 మంది గాయాల పాలయ్యారు. 1982 తర్వాత లెబనాన్‌పై జరిగిన అతిపెద్ద దాడి ఇదే కావడం గమనార్హం. లెబనాన్‌పై దాడులకు నిరసనగా ఇరాన్.. హోర్ముజ్ జలసంధిని తిరిగి మూసేసింది. మెరికా– ఇరాన్ మధ్య తాజాగా కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందంలో హిజ్బుల్లాను చేర్చలేదని పేర్కొంటూ, లెబనాన్‌లో ఇజ్రాయెల్ కొనసాగిస్తున్న సైనిక చర్యకు ట్రంప్ మద్దతు తెలిపారు. 'లెబనాన్‌లో ఇజ్రాయెల్ సైనిక చర్యను ఒప్పందం నుంచి ఎందుకు మినహాయించార'ని ప్రశ్నించగా.. 'హిజ్బుల్లా కారణంగానే లెబనాన్‌ను ఒప్పందంలో చేర్చలేదు. అది కూడా త్వరలోనే పరిష్కారమవుతుంది. ఫర్వాలేదు' అని ట్రంప్ పేర్కొన్నారు.

# పాకిస్థాన్‌పై మాకు నమ్మకం లేదు

### ఇజ్రాయిల్ రాయబారి రూవెన్ అజార్ సంచలన వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి**

అమెరికా–ఇరాన్ మధ్య కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందానికి ఇజ్రాయెల్ కూడా మద్దతు పలికిన సంగతి తెలిసిందే. అయితే ఈ ఒప్పందంలో మధ్యవర్తిత్వ పాత్ర పోషించిన పాకిస్థాన్‌పై తమకు నమ్మకం లేదని ఆ దేశ రాయబారి పేర్కొన్నారు. భారత్‌లోని ఇజ్రాయెల్ రాయబారి రూవెన్ అజార్ తాజాగా మాట్లాడుతూ.. శాంతి చర్చల్లో పాక్ పాత్రపై సందేహం వ్యక్తం చేశారు. పాకిస్థాన్‌ను తాము విశ్వసించలేమని, అమెరికా తన స్వప్రయోజనాల కోసం ఆ దేశాన్ని మధ్యవర్తిగా ఉపయోగించు కోవాలని నిర్ణయించుకుందని తాను భావిస్తున్నట్టు అజార్ పేర్కొన్నారు. ఏదేమైనా ఇరాన్‌లో తాము అనుకున్న లక్ష్యాలను సాధించేందుకు అమెరికాతో సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే అమెరికా–మధ్య కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందానికి ఇజ్రాయెల్ మద్దతు ఇస్తోందన్నారు. కాల్పుల విరమణ



ఒప్పందం ఇరాన్ వరకే పరిమితం అని, లెబనాన్‌పై తమ దాడులు కొనసాగుతాయని ఇజ్రాయెల్ రాయబారి వెల్లడించారు. ఇరాన్‌పై జరిపిన ఆపరేషన్‌కు, లెబనాన్‌కు ఎలాంటి సంబంధమూ లేదని తెలిపారు. దక్షిణ లెబనాన్ ప్రాంతం నుంచి హెజ్‌బొల్లా మౌలిక సదుపాయాలను పూర్తిగా తొలగించడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు.

# రేవంత్ కన్నా... కెసిఆర్ పాలనే బెటర్

### నష్టపోయిన ప్రతి రైతును ఆదుకున్న కెసిఆర్

### తెలంగాణ ఏర్పాటు కెసిఆర్ వల్లనే సాకారమయ్యింది

### జాయతీయ స్థాయిలో బిజెపి..రాష్ట్రంలో కెసిఆర్ బెటర్

### కాంగ్రెస్ పాలన చూశాక బిఆర్ఎస్ నయమన్న

### భావనలో ప్రజలు

### మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు

### బిఆర్ఎస్‌లో చేరుతున్నట్లు ప్రకటన

**జగిత్యాల, అక్షరకలం ప్రతినిధి**

రేవంత్ రెడ్డి పాలన కంటే కేసీఆర్ పాలన బాగుందని మాజీ మంత్రి జీవన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. తాను త్వరలోనే బీఆర్ఎస్ పార్టీలో చేరబోతున్నట్లు స్పష్టం చేశారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ... నష్టపోయిన ప్రతి రైతును గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఆదుకుందని ప్రశంసించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయలేకపోతోందని విమర్శించారు. ఉద్యోగులు, నిరుద్యోగులను కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని ఆరోపించారు. ప్రజలు ఆశించిన పాలన రాలేదని జీవన్ రెడ్డి వ్యాఖ్యానించారు. రేవంత్ పాలన చూసిన తర్వాత కేసీఆర్ పాలనే బాగుందని ప్రజలు భావిస్తున్నారని చెప్పారు. జాతీయ స్థాయిలో బీజేపీ బెటర్ అని.. రాష్ట్ర స్థాయిలో కేసీఆర్ మెరుగైన నాయకుడని అభిప్రాయపడ్డారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు



కేసీఆర్ వల్లే సాధ్యమైందని గుర్తు చేశారు. జీవన్ రెడ్డి వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. ఇదిలావుంటే 13న జగిత్యాలలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో జీవన్ రెడ్డి బీఆర్ఎస్‌లో చేరే అవకాశం ఉందని సమాచారం. కేటీఆర్ జగిత్యాలలో జీవన్ రెడ్డి నివాసానికి వెళ్లి పార్టీలోకి అధికారికంగా ఆహ్వానించనున్నారు. జీవన్ రెడ్డి గతంలో కాంగ్రెస్‌లో సీనియర్ నాయకుడిగా, మంత్రిగా పని చేశారు. ఇటీవల కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హైదరాబాద్ నుంచి జగిత్యాలకు బయల్దేరారు. ఇటీవలే కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసిన మాజీ మంత్రి జీవన్ రెడ్డిని ఆయన నివాసంలో కలవనున్నారు. ఈ సందర్భంగా జగిత్యాల శివారులో బీఆర్ఎస్ శ్రేణులు కేటీఆర్‌కు స్వాగతం పలకున్నాయి. అక్కడి నుంచి బైక్ ర్యాలీతో జీవన్ రెడ్డి నివాసానికి రానున్నారు. కేటీఆర్ రాకతో జీవన్ రెడ్డి నివాసంతో పాటు జగిత్యాల పట్టణం గులాబీమయంగా మారింది. కాగా, కేటీఆర్‌తో పాటు ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, కీలక నాయకులు సైతం జీవన్‌రెడ్డి ఇంటికి రానున్నారు. రాష్ట్ర రాజకీయాలపై చర్చించిన అనంతరం ఆయనను పార్టీలోకి లాంఛనంగా కేటీఆర్ ఆహ్వానించనున్నారు. 1984లో కాంగ్రెస్ పార్టీలో చేరిన జీవన్‌రెడ్డి నలభై మూడేండ్లుగా ఉత్తర తెలంగాణలోనే కీలకమైన నాయకుడిగా గుర్తింపు పొందారు. ఆరుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన జీవన్‌రెడ్డి మూడుసార్లు రాష్ట్ర మంత్రిగా పనిచేశారు. 2014లో తెలంగాణ అవతరించిన తర్వాత ఉత్తర తెలంగాణ జిల్లాల నుంచి కాంగ్రెస్ పార్టీకి చెందిన ఏకైక ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహించారు. 2018లో ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓటమి పాలైన జీవన్‌రెడ్డి 2019లో పట్టభద్రుల నియోజకవర్గం నుంచి ఎమ్మెల్సీగా గెలిచి శాసన మండలిలో ఏకైక కాంగ్రెస్ సభ్యుడిగా కొనసాగారు. జగిత్యాల నుంచి బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా గెలిచిన డాక్టర్ సంజయ్‌కుమార్‌ను సీఎం రేవంత్‌రెడ్డి పార్టీలో చేర్చుకోవడంతో జీవన్‌రెడ్డి తీవ్ర మనస్తాపానికి గురయ్యారు. జీవన్‌రెడ్డి వర్గానికి ప్రాధాన్యత తగ్గిపోవడం, నామినేటెడ్ పదవుల కోసం ప్రతిపాదించిన వారికి పదవులను ఇవ్వకుండా ఎమ్మెల్యే సూచించిన వ్యక్తులకు ఇవ్వడం, ప్రధాన అనుచరుల్లో ఒకరు దారుణహత్యకు గురికావడంతో జీవన్‌రెడ్డి తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో జగిత్యాల, రాయికల్ పట్టణాల్లో జీవన్‌రెడ్డి వర్గానికి చెందిన వారిని కాంగ్రెస్ పక్కన పెట్టడంతో తీవ్ర ఆవేదనకు లోనైన జీవన్‌రెడ్డి గత నెల 25న కార్యకర్తలు, నాయకుల సమక్షంలో కాంగ్రెస్‌కు రాజీనామా చేశారు.

# జీవన్‌రెడ్డిని కాంగ్రెస్ అన్నివిధాల ఆదరించింది

### గతంలో కెసిఆర్ పాలనను విమర్శించింది మరిస్తే ఎలా

### పొంగులేటిపై ఆరోపణలు కాదు..దమ్ముంటే చర్చకు రావాలి

### మీడియాతో పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్

**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**

మాజీ మంత్రి జీవన్‌రెడ్డి బీఆర్ఎస్ పార్టీలో చేరబోతున్న సందర్భంగా ఈ విషయంపై టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ స్పందించారు. జీవన్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీ చాలా చేసిందని ప్రస్తావించారు. ఆయనకు ఉన్నతమైన గౌరవం ఇచ్చిందన్నారు. జీవన్ రెడ్డికి కాంగ్రెస్ 14 సార్లు బీ ఫాం ఇచ్చిందని గుర్తుచేశారు. గురువారం గాంధీభవన్‌లో మీడియాతో మహేశ్ కుమార్ గౌడ్ మాట్లాడారు. ప్రజలు ఎన్నుకున్న నేత సీఎం రేవంత్‌రెడ్డి అని వ్యాఖ్యానించారు. రేవంత్‌రెడ్డి పోవాలి.. మార్పు రావాలి అనడానికి జీవన్ రెడ్డి ఎవరు..? అని ప్రశ్నించారు. కేసీఆర్ హయాంలో జరిగిన అవినీతి గురించి అనేక సార్లు జీవన్ రెడ్డి విమర్శించారని మహేశ్ కుమార్ గౌడ్ ప్రస్తావించారు. వాటిని మరచి ఇవాళ జీవన్ రెడ్డి మాట్లాడడం సరికాదన్నారు. ఆయనకు ఇష్టం లేకపోతే చేసేదేమీ లేదని, కానీ విమర్శలకు కూడా ఓ హద్దు ఉండాలని అన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిపై వస్తున్న ఆరోపణలపై మహేశ్ కుమార్ గౌడ్ మాట్లాడారు. పొంగులేటి అవినీతిపై ఆధారాలు ఉంటే చర్చకు రావాలని ప్రతిపక్షాలకు సవాల్ విసిరారు. ఆధారాలు చూపిస్తే చర్యలు తప్పకుండా తీసుకుంటామని స్పష్టం చేశారు. ఆధారాలు ఉంటే పట్టుకొని గాంధీ భవన్‌లో చర్చకు రావాలని సవాల్ విసిరారు. బట్ట కాల్చి మీద వేస్తామంటే కుదరదని హెచ్చరించారు. కేసీఆర్ హయాంలోని పదేళ్లలో అప్పటి మంత్రులు చాలా దోచుకున్నారని ఆరోపించారు. జేబులు నింపుకొని ఈరోజు తమ మంత్రులపై విమర్శలు చేస్తారా? అని ఆగ్రహించారు. ఆనాటి దోపిడీ గురించి కేసీఆర్ కూతురు కవిత చెబుతోందన్నారు. కేసీఆర్ హయాంలో నాసిరకం ప్రాజెక్టులు కట్టి డబ్బులు దోచుకున్నారని మహేశ్ కుమార్ గౌడ్ ధ్వజమెత్తారు.

# నిజాయితీకి నిలువెత్తు నిదర్శనం

### రాజకీయాల్లో నిఖార్సయిన నేత

### జీవన్‌రెడ్డిని ప్రశంసించిన కెటిఆర్

### జగిత్యాలలో జీవన్‌తో భేటీ

**జగిత్యాల, అక్షరకలం ప్రతినిధి**

ఇటీవలే కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసిన మాజీ మంత్రి జీవన్ రెడ్డిని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జగిత్యాలలోని నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా జీవన్ రెడ్డిని కేటీఆర్ పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం మీడియా సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ.. కేసీఆర్, జీవన్ రెడ్డికి దశాబ్దాలకుపైగా పరస్పర గౌరవం, స్నేహం ఎప్పడి నుంచో ఉంది. రెండు సందర్భాల్లో నా కండ్ల ముందు జరిగినయ్ గుర్తొస్తున్నాయన్నారు. 2014 జూన్ 2న కేసీఆర్ ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టిన తర్వాత జిల్లాల్లో వారి మొట్టమొదటి అధికారిక ప్రకటన ఉమ్మడి కరీంనగర్ జిల్లాతోనే మొదలైంది. ఆ రోజు ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఒక ఆడిటోరియంలో మీటింగ్ జరిగింది. జీవన్ రెడ్డి జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న సీనియర్ నాయకుడు, ప్రతిపక్షానికి సంబంధించిన శాసనసభ్యులు.. కానీ కేసీఆర్ స్వయంగా ముందు జీవన్ రెడ్డికి మైక్ ఇవ్వండి అని చెప్పివారి మైక్ అందిస్తే వారు నేరుగా అభినందనలు చెప్పి జగిత్యాల ప్రజల తరపున నేను మిమ్మల్ని ఒకటి అడగ దలచుకున్నా.. బోర్నపల్లి గ్రామానికి సంబంధించి ఒక బ్రిడ్జి కావాలని ఒక్క మాట చిన్నగా అడిగారు. అప్పుడే మేం కొత్తగా మంత్రులైనం. కేసీఆర్ ఎట్లా స్పందిస్తరు చూస్తా ఉన్నం. సాధారణంగా చూస్తాం.. పరిశీలిస్తాం. అని చెప్పొచ్చు. జీవన్ రెడ్డి మీదున్న గౌరవం, ప్రేమ ఎట్టాంటిదంటే.. కేసీఆర్ రూ.70 కోట్ల బ్రిడ్జిని అక్కడికక్కడే మంజూరు చేసి కరీంనగర్ జిల్లాలోనే మొట్టమొదటి మంజూరు చేసిన బ్రిడ్జిని ఇచ్చారన్నారు.. 2014 ఎన్నికల ముందు కేసీఆర్ జీవన్ రెడ్డిని పార్టీలోకి ఆహ్వానించారు. జీవన్ రెడ్డి నిబద్ధత గల నాయకుడు.. కాంగ్రెస్‌లోనే కొనసాగారు. అసెంబ్లీలో ఎప్పుడూ ప్రజా సమస్యల గురించి ముఖ్యంగా రైతుల చాలా గట్టిగా మాట్లాడే నాయకుడు. జగిత్యాల జిల్లాలో నిజాం షుగర్స్ చాలా ముఖ్యమైనదని.. దాన్ని ఖచ్చితంగా తెరిపించాల్సిందేనని విద్యాసాగర్ రావు, జీవన్ రెడ్డి ఇద్దరూ కొట్లాడేవారు. షుగర్ ఫ్యాక్టరీని ఖచ్చితంగా తెరిపించాల్సిందే.. మేం కూడా మాటిస్తున్నాం.


# ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఉపయోగించుకోవాలి

### పలు గ్రామాల్లో ధాన్యం కొనుగోళ్లు ప్రారంభించిన పల్లా



**జనగామ, అక్షరకలం ప్రతినిధి**

ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి తెలిపారు. గురువారం జనగామ మండలంలోని పెంబర్తి, వడ్లకొండ, ఎర్ర గొల్ల పహాడ్, అడవి కేశవాపురం గ్రామాల్లో దాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ధాన్యం అమ్మకాలలో సమస్యలు ఉంటే వెంటనే తెలియజేయాలన్నారు. రైతుల సమస్యలను నిరంతరం ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తున్నామని గ్రామాభివృద్ధికి అందరూ కలిసికట్టుగా పని చేయాలన్నారు. మహిళా సంఘాలు మరింత బలోపేతం కావాలని మిల్లర్లు ఇబ్బందులు పెడితే చర్యలు తీసుకుంటామన్నారు. రైతుల ధాన్యం అమ్మిన తర్వాత చెల్లింపులు ఆలస్యమైతే త్వరగా జమ చేయిస్తానని , ప్రతి కొనుగోలు కేంద్రంపై ప్రత్యేక దృష్టి పెడతామన్నారు. ధాన్యం అమ్మకాలలో ఎలాంటి సమస్యలు ఎదురైనా వెంటనే



అధికారుల దృష్టికి తీసుకురావాలని, అవసరమైతే ఉన్నతాధికారులతో మాట్లాడి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. పాత బకాయిలు ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి రెండున్నరేళ్లుగా రైతుల సమస్యలను నిరంతరం ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తున్నామని వెల్లడించారు. మిల్లర్లు ఇబ్బందులు పెడితే కచ్చితంగా వారితో మాట్లాడి పరిష్కరి స్తానని స్పష్టం చేసారు. జనగామ నియోజకవర్గంలోని ప్రతి కొనుగోలు కేంద్రంపై ప్రత్యేక దృష్టి పెట్టి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా బాధ్యతగా తీసుకుంటానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనగామ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్, సర్పంచులు చిన్నబోయిన రేఖ, కాయిదాపురం మహేందర్ రెడ్డి, చిర్ర సత్యనారాయణరెడ్డి, భూ రెడ్డి చైతన్య ప్రమోద్ రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ బాల్దే సిద్ధి లింగం, నాయకులు బైరగోని యాదగిరి గౌడ్, చంద్రం గౌడ్, సీఈవో భాస్క ర్ రెడ్డి, రామ్మోహన్, పిఎసిఎస్ మాజీ చైర్మన్ చిర శ్రీనివాస్ రెడ్డి, వార్డు సభ్యుల ు పాల్గొన్నారు.



# చిట్యాల నోష్ ఫార్మా ల్యాబ్‌లో రియాక్టర్ ప్రమాదం : ఇద్దరు కార్మికులకు తీవ్ర గాయాలు

**అక్షరకలం : చిట్యాల**



నల్లగొండ జిల్లా చిట్యాల మండలం పిట్టంపల్లి శివారులోని నోష్ ఫార్మా ల్యాబ్‌లో గురువారం ప్రమాదం చోటుచేసుకుంది. కంపెనీలోని బ్లాక్-2లో ఉన్న ఒక రియాక్టర్ వద్ద అకస్మాత్తుగా మంటలు చెలరేగడంతో అక్కడ విధులు నిర్వహిస్తున్న ఇద్దరు కార్మికులు తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాదవశాత్తు ఒక్కసారిగా రియాక్టర్ వద్ద మంటలు రావడంతో ఈ ప్రమాదం జరిగినట్టు సమాచారం తెలుస్తోంది.. ఈ ప్రమాద సమయంలో అక్కడే ఉన్న ఇద్దరు కార్మికులు మంటల ధాటికి గాయాలకు గురయ్యారు. ప్రమాదం జరిగిన వెంటనే అప్రమత్తమైన ఇతర సిబ్బంది, బాధితులను హుటాహుటిన చికిత్స నిమిత్తం చౌటుప్పల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం వారి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# బీజేపీ సీనియర్ నేత దేవబత్తిని గాంధీకి ఘన నివాళి

### అండగా ఉంటామన్న బండారు కవిత రెడ్డి

**అక్షరకలం కోదాడ**



భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు దేవబత్తిని గాంధీ మృతి పట్ల బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు బండారు కవిత రెడ్డి తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. బుధవారం వారి నివాసంలో గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా బండారు కవిత రెడ్డి మాట్లాడుతూ, గాంధీ మరణం పార్టీకి మరియు వ్యక్తిగతంగా తనకు చాలా బాధాకరమని పేర్కొన్నారు. పార్టీ బలోపేతానికి ఆయన చేసిన సేవలు మరువలేనివని, క్రమశిక్షణ కలిగిన నాయకుడిగా ఆయన అందరికీ ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. గాంధీ కుటుంబానికి బీజేపీ ఎల్లప్పుడూ అండగా ఉంటుంది, వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్తాం అని ఆమె భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ దొడ్డి నరసింహారావు,ఉపసర్పంచ్ ప్రవీణ్,బీజేపీ సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి వంగవీటి శ్రీనివాసరావు, రాష్ట్ర నాయకులు బొలిశెట్టి కృష్ణయ్య, నడిగూడెం మండల అధ్యక్షులు బండారు వీరబాబు, నడిగూడెం మండల ఉపాధ్యక్షులు రామకృష్ణ,ప్రధాన కార్యదర్శి రౌతు కళ్యాణ్, గధం గురు స్వామి, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక మూడు ట్రాక్టర్ల సీజ్

**అక్షర కలం నకిరేకల్ నియోజకవర్గం**



యాదాద్రి భువనగిరి జిల్లా ?రామన్నపేట మండల పరిధిలోని శోభనాద్రిపురం గ్రామ శివారులో మూసీ వాగు నుండి అక్రమంగా ఇసుక తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను బుధవారం పోలీసులు పట్టుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నమ్మదగిన సమాచారం మేరకు ఎస్ఐ డి. నాగరాజు తన సిబ్బందితో కలిసి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ తనిఖీలలో శోభనాద్రిపురం గ్రామానికి చెందిన ముక్కముల శ్రీశైలం, ఎరుకట్ల స్వామి, బోడిగే మధు. పట్టుకొని విచారించగా ఎటువంటి అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తున్నందున, మూడు ట్రాక్టర్లను స్వాధీనం చేసుకున్నారు. అక్రమంగా ఇసుకను తరలిస్తున్న నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ డి నాగరాజు తెలిపారు. అక్రమంగా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

# డిసిసి ప్రెసిడెంట్ పున్న కైలాష్ నేత భద్రత ముప్పు...!

### గన్ మెన్ లు లేక తీవ్ర ఇబ్బంది పడుతున్న వైనం

### తక్షణమే వన్ ప్లస్ వన్ గన్మెన్లను కేటాయించాలని

### జిల్లా ఎస్పీ మరియు ఇంటెలిజెన్స్ వర్గాలకు కురుపాటి గణేష్ విజ్ఞప్తి

**అక్షరకలం, చండూరు**




నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కమిటీ అధ్యక్షులు (డిసిసి)పున్న కైలాష్ నేతకు ప్రస్తుతం భద్రత పరంగా తీవ్ర ముప్పు పొంచి ఉందని, ఆయన రక్షణ దృష్ట్యా ప్రభుత్వం తక్షణమే స్పందించాలని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్మెంట్ నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షులు కురుపాటి గణేష్ జిల్లా ఎస్పీ, మరియు ఇంటెలిజెన్స్ వర్గాలను కోరారు.. గురువారం ఆయన చండూరు మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు,భద్రత లేక తీవ్ర ఇబ్బందులు జిల్లాలో పార్టీ బలోపేతానికి నిరంతరం ప్రజల మధ్య ఉంటూ, పర్యటనలు చేస్తున్న పున్న కైలాష్ నేత కనీస భద్రత లేకపోవడం ఆందోళన కలిగించే విషయమని గణేష్ పేర్కొన్నారు..క్షేత్రస్థాయిలో పర్యటించే సమయంలో గన్ మెన్ లు లేకపోవడంతో ఆయన అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రస్తుత పరిస్థితుల్లో ఆయనకు భద్రత కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు..అధికారులకు విన్నపం"జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుల హోదాలో ఉన్న వ్యక్తికి రక్షణ కల్పించడంలో జాప్యం చేయడం తగదు..ఇంటెలిజెన్స్ వర్గాలు మరియు జిల్లా ఎస్పీ ఈ విషయాన్ని సీరియస్ గా పరిగణించాలి..ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకముందే అప్రమత్తమై, ఆయనకు తక్షణమే వన్ ప్లస్ వన్ గన్ మెన్లను కేటాయించాలి" అని కురుపాటి గణేష్ కోరారు..ప్రభుత్వానికి విజ్ఞప్తి రాజకీయాల్లో క్రియాశీలకంగా ఉంటూ, ప్రజా సమస్యల పోరాటంలో ముందున్న కైలాష్ నేత భద్రత విషయంలో నిర్లక్ష్యం వహించవద్దని,ఆయన ప్రాణాలకు ముప్పు పొంచి ఉన్న నేపథ్యంలో హోం శాఖ మరియు పోలీస్ ఉన్నతాధికారులు సానుకూలంగా స్పందించి తగిన రక్షణ చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా ఆయన విజ్ఞప్తి చేశారు...

# ఎస్సీ కార్పొరేషన్ పథకాలకు వేగం

**ఉమ్మడి నల్లగొండ బ్యూరో అక్షరకలం**

ఎస్సీ సబ్ ప్లాన్ కింద అమలు చేస్తున్న పథకాల వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు. గురువారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 28 లోగా బ్యాంకర్ల సమ్మతి పత్రాలను సిద్ధం చేసి సమర్పించాలని ఆదేశించారు. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా అభ్యర్థుల ఎంపికను మండల వారీ కమిటీలు ఏర్పాటు చేసి నిర్వహించాలని తెలిపారు. అభ్యర్థుల ఎంపికలో ప్రాధాన్యత క్రమాన్ని స్పష్టంగా పాటించాలని, ముందుగా కొత్తగా దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు, ఆ తర్వాత మహిళలు, దివ్యాంగులు, అమరవీరుల కుటుంబాలు, స్వయం ఉపాధి పొందుతున్న వారికి ఇవ్వాలని ఆదేశించారు. ప్రభుత్వం జారీ చేసిన జీవో ప్రకారం అన్ని చర్యలను కచ్చితంగా అనుసరిస్తూ, అర్హులైన లబ్ధిదారులకు వేగంగా ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

# ప్రజల మనిషి నర్రా రాఘవరెడ్డి బాటలో నడవడమే ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి

**అక్షరకలం : చిట్యాల**



నీతి, నిజాయితీలకు నిలువుటద్దంగా, ప్రజలకు నిస్వార్థ సేవలందించిన ప్రజా నాయకుడు కా, నర్రా రాఘవరెడ్డి అని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ అన్నారు. నల్లగొండ జిల్లా చిట్యాల మండలం వట్టిమర్తి గ్రామంలో సిపిఎం ఆధ్వర్యంలో జరిపిన అమరజీవి కా, నర్రా రాఘవరెడ్డి పదకొండవ వర్థంతి సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.నిరంతరం ప్రజల మధ్య ఉంటూ,ప్రజల పక్షపాతిగా అసెంబ్లీలో తమ వాణి పాలకులకు వినిపించిన రాఘవరెడ్డి లాంటి నాయకులు కరువైనారని ఆవేదన వ్యక్తం చేశారు.నల్లగొండ జిల్లా సాగు తాగునీటి కోసం పట్టుబట్టి యస్ యల్ బి సి నీటిని రప్పించిన ఘనత సిపిఎం శాసన సభ్యులకు, నర్రా రాఘవరెడ్డి కి ఉందని చెప్పారు.ఆరు పర్యాయాలు నకిరేకల్ ఎమ్మెల్యే గా, సిపిఎం శాసన సభా పక్ష నాయకుడిగా పనిచేసి, అధికార, ప్రతిపక్ష పార్టీల నేతలతో మెప్పించి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేసిన రాఘవరెడ్డి సేవలు ఉమ్మడి తెలుగు రాష్ట్రాల ప్రజలు మరువలేనివని కొనియాడారు.రాఘవరెడ్డి ఆశయ సాధన కోసం కృషి చేయడమే కమ్యూనిస్టు కార్యకర్తల ముఖ్య కర్తవ్యం అని అన్నారు.పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, మిర్యాలగూడ మాజీ శాసనసభ్యులు జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ సర్పంచ్ గా, సమితి ప్రెసిడెంట్ తోపాటు సుదీర్ఘ కాలం నకిరేకల్ ఎమ్మెల్యే గా పని చేసి, రైతు, కూలీల సమస్యలే కాకుండా కల్లు గీత,, గొర్రెల మేకల పెంపకం దారుల,గ్రామ సేవకుల హక్కుల కోసం పని చేసి, కొత్త జీ.వో లను సాధించారని అన్నారు.ప్రజా నాట్య మండలి కళాకారుడిగా పల్లె సుద్దులు చెప్పి,పాలక పక్షాల ప్రజా వ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు ఎండగడుతూ ప్రజలను చైతన్యవంతులను చేసిన ప్రజల మనిషి నర్రా రాఘవరెడ్డి అని చెప్పారు.నకిరేకల్ నియోజకవర్గం తోపాటు రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం అలుపెరుగని కృషి చేసి, మాతో పనిచేయించిన నర్రా రాఘవరెడ్డి జీవితం నేటి రాజకీయ నాయకులకు ఆదర్శప్రాయం అని అన్నారు.ముందుగా రాఘవరెడ్డి విగ్రహానికి సిపిఎం నాయకులు పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు.అక్కడ ఏర్పాటు చేసిన పార్టీ జెండాను జూలకంటి రంగారెడ్డి ఆవిష్కరించారు.పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి, పార్టీ జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి,రాష్ట్ర కమిటీ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి,నారీ ఐలయ్య, జిల్లా కమిటీ సభ్యులు అవిశెట్టి శంకరయ్య,జిట్ట సరోజ,మల్లం మహేష్,పెంజర్ల సైదులు, చింతపల్లి బయ్యన్న, మండల పార్టీ నాయకులు రాచకొండ శ్యాం సుందర్, శీలా రాజయ్య, అరూరి శ్రీను,ఐతరాజు నర్సింహా, యాదయ్య, కల్లూరి కుమార స్వామి, మెట్టు నర్సింహా, పంది నరేష్, జిట్ట స్వామి,అక్కెనపల్లి నాగయ్య వివిధ ప్రజా సంఘాల నాయకులు నర్రా కిశోర్,పాలమాకుల అర్జున్, చింతపల్లి క్రిష్ణయ్య, బూరుగు విజయ్, శ్రీను, నర్రా శేఖర్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, రమేష్, బాబురావు,యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# మిషన్ "60" డేస్

### విద్యా, వైద్య భవనాల మరమ్మతులకు కలెక్టర్ డెడ్ లైన్

### అంగన్‌వాడీల్లో సోలార్ హీటర్లు, హాస్టళ్లలో కొత్త వసతులు.. యుద్ధప్రతిపాదికన పనులు చేపట్టాలని ఆదేశం

### తాగునీరు, ఫర్నిచర్, కంప్యూటర్ల ఏర్పాటుపై అధికారులతో కలెక్టర్ చంద్రశేఖర్ సమీక్ష

**ఉమ్మడి నల్లగొండ బ్యూరో అక్షరకలం**



వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందే జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో అవసరమైన మరమ్మతు పనులను పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ ఆదేశించారు. గురువారం ఆయన తన ఛాంబర్లో పాఠశాలల్లో సివిల్ పనులు, మరమ్మతులు పై సమీక్షించారు. జిల్లాలోని అన్ని పాఠశాలల్లో సివిల్ పనులతో పాటు, డ్రైనేజీ, కిచెన్, మూత్రశాలలు, బాత్రూమ్‌ల మరమ్మతులు, తాగునీటి సదుపాయం, కాంపౌండ్ వాల్ నిర్మాణం, సీసీ రోడ్లు, ఆర్ఓ ప్లాంట్లు, ఫ్యాన్లు, ట్యూబ్ లైట్లు, కంప్యూటర్ల వంటి అన్ని అవసరాలను గుర్తించి పనులు చేపట్టాలని చెప్పారు.ఈ పనులను వివిధ కంపెనీల సహకారంతో సీఎస్ఆర్ నిధుల ద్వారా చేపట్టేలా చర్యలు తీసుకోవాలని, అంశాల వారీగా ప్రణాళిక సిద్ధం చేసి అమలు చేయాలని చెప్పారు. చిన్నపాటి మరమ్మతులను వెంటనే పూర్తి చేయాలని, పెద్ద పనులకు సంబంధించి అంచనాలు సిద్ధం చేసి సంబంధిత శాఖల ద్వారా అమలు చేయాలని ఆదేశించారు.మైనారిటీ హాస్టళ్లు, పీఆర్ విభాగానికి చెందిన భవనాలు, పాఠశాలల్లో డోర్లు, ఫ్లోరింగ్, , డ్యూయల్ డెస్క్ బెంచీలు వంటి సదుపాయాలను మరమ్మతు చేయాలని తెలిపారు. అదేవిధంగా మెడికల్ కాలేజీ, జనరల్ హాస్పిటల్‌లో పెండింగ్‌లో ఉన్న పనులను కూడా త్వరితగతిన పూర్తి చేయాలని చెప్పారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో పనిచేయని ఫ్యాన్లు, ట్యూబ్ లైట్లకు వెంటనే మరమ్మతు చేయాలని, అవసరమైన చోట సోలార్ హీటర్లు ఏర్పాటు చేయాలని తెలిపారు.జిల్లాలోని అన్ని విద్యాసంస్థలు, హాస్టళ్లు, ఆరోగ్య సంస్థల్లో ఉన్న మరమ్మతు పనులను రెండు నెలల్లోపు పూర్తి చేసి, వచ్చే అకాడమిక్ సంవత్సరం నాటికి విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించాలనే లక్ష్యంతో అధికారులు పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శేఖర్ రెడ్డి, డీఈఓ బిక్షపతి , జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి పుట్ల శ్రీనివాస్, జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటేష్, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి విజయిన్దెర్ రెడ్డి,జిల్లా సంక్షేమ అధికారి కృష్ణవేణి, పరిశ్రమల మేనేజర్ సతీష్, శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మునుగోడులో త్రాగునీటి ఎద్దడికి శాశ్వత పరిష్కారం

### సమగ్ర ప్రణాళికలు సిద్ధం చేయాలి

### అధికారులతో సమీక్షా సమావేశంలో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదేశం

**అక్షరకలం చౌటుప్పల్**



నియోజకవర్గంలో పెరుగుతున్న జనాభా అవసరాలకు అనుగుణంగా త్రాగునీటి సరఫరాను మెరుగుపరచడమే లక్ష్యంగా మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అధికారులతో కీలక సమీక్షా సమావేశం నిర్వహించారు. మునుగోడులోని క్యాంపు కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో మిషన్ భగీరథ ఉన్నతాధికారులు, చౌటుప్పల్, చండూరు మున్సిపల్ అధికారులు, నియోజకవర్గ నాయకులు పాల్గొన్నారు. గత ప్రణాళికల లోపంపై అసహనం గతంలో త్రాగునీటి కేటాయింపులు చేసినప్పుడు భవిష్యత్తు అవసరాలను పరిగణనలోకి తీసుకోకపోవడం వల్ల ప్రస్తుతం తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని రాజగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. ముఖ్యంగా చౌటుప్పల్ వంటి వేగంగా విస్తరిస్తున్న పట్టణాల్లో ప్రభుత్వ లెక్కల కంటే జనాభా పదుల రెట్లు పెరిగిందని, దానికి తగ్గట్టుగా సరఫరా లేకపోవడంపై ఆయన అధికారులను ప్రశ్నించారు. ప్రస్తుతం అవసరానికి కావలసిన త్రాగునీటి డిమాండ్ ఎంత ఉంది.?సప్లై ఎంత చేస్తున్నారు.? సప్లై లో లీకేజీల పరిస్థితి, పంపుల కెపాసిటీ ఎంత.?ఓవర్ హెడ్ ట్యాంకుల కెపాసిటీ ఎలా ఉంది అనే విషయాలకు సంబంధించి కూలంకషంగా చర్చించారు. మునుగోడు నియోజకవర్గంలో మిషన్ భగీరథ నీటి కేటాయింపులు జరిపినప్పుడు పెరుగుతున్న జనాభా డిమాండ్ కు అనుగుణంగా కేటాయింపులు జరపకపోవడం వల్ల ప్రస్తుతం పెరిగిన జనాభా కు త్రాగునీరు సరిపోవడంలేదని దీనిని అధిగమించాల్సిన అవసరం ఉందన్నారు. చౌటుప్పల్ మున్సిపాలిటీ లాంటి ప్రాంతాల్లో ప్రభుత్వం చూయించే జనాభా లెక్కల కంటే పదుల రెట్లు జనాభా పెరిగిపోయారని మిగతా పట్టణాలలో కూడా జనాభా ప్రస్తుతం పెరిగిన జనాభాతో పాటు భవిష్యత్తులో పెరగబోయే జనాభాకు అనుగుణంగా త్రాగునీటి అవసరాలు తీర్చే విధంగా మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా ఒక సమగ్రమైన త్రాగునీటి ప్రణాళికలు రూపొందించాలని అధికారులకు సూచించారు. పెరిగిన జనాభాకు అనుగుణంగా మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా 46.51 ఎం ఎల్ డి త్రాగునీరు అవసరం ఉండగా ప్రస్తుతం 27.8 ఎమ్మెల్డీల మీరు మాత్రమే వస్తుందని అధికారులు విన్నవించారు. ఈ గ్యాప్ ను పూడ్చడానికి ఎక్కువ మొత్తంలో త్రాగునీరు వచ్చేలా చేయడానికి కావాల్సిన బల్క్ సప్లై, మోటార్ల కెపాసిటీ పెంపుదల, ఇంట్రా నెట్వర్క్ కెపాసిటీ పెంపు, ఓవర్ హెడ్ ట్యాంకుల పెంపు, డిస్ట్రిబ్యూషన్ నెట్వర్క్ కెపాసిటీ పెంపు అంచనాలను రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో మిషన్ భగీరథ జిల్లా ఉన్నతాధికారులతో పాటు ఆయా మండలాల ఇంజనీర్లు, చౌటుప్పల్ చండూరు మున్సిపాలిటీల కమిషనర్లు చైర్మన్లు మునుగోడు నియోజకవర్గ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# అరైవ్ అలైవ్ వారోత్సవాన్ని విజయవంతం చేయాలి

### --జిల్లా కలెక్టర్ చంద్ర శేఖర్

**అక్షరకలం నల్గొండ**

ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక లో భాగంగా వచ్చే సోమవారం (13 వ తేదీ) నుండి వారం రోజులపాటు అరైవ్ అలైవ్ వారోత్సవాన్ని నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ తెలిపారు. ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ లో భాగంగా "అరైవ్ అలైవ్" కార్యక్రమం అమలుపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు గురువారం డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. అనంతరం జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులతో ఇదే అంశంపై సమీక్షిస్తూ, ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఈ నెల 13 వ తేది నుండి నిర్వహించే అరైవ్ అలైవ్ వారోత్సవాన్ని విజయవంతం చేయాలని ఆదేశించారు. 13 న గ్రామ సభలు నిర్వహించి రోడ్డు భద్రతా నియమాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని , తరచు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి, ప్రమాద రహితంగా తీర్చిదిద్దాలని ,వారం రోజులపాటు, ట్రాఫిక్ నియమాలపై ప్రజలకు పెద్ద ఎత్తున అవగాహన కలిగేలా విద్యార్థులచే ర్యాలీలు నిర్వహించాలని, అలాగే మండల స్థాయిలో కార్యక్రమాలు నిర్వహించాలనిచెప్పారు. వాహన చోదకులకు కంటి పరీక్షలు నిర్వహించాలని, అన్ని కార్యక్రమాలలో ప్రజలను, ప్రజా ప్రతినిధులను భాగస్వాములను చేయాలని చెప్పారు.అన్ని గ్రామాలలో రహదారి భద్రత కమిటీలు వేయడం జరిగిందని, అలాగే మున్సిపాలిటీలు, నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ లో సైతం కమిటీలు వేయయడం జరిగిందని,జిల్లాలో అన్ని శాఖల అధికారుల సమన్వయంతో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. జిల్లా ఎస్ పి శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ డ్రైవర్లతో పాటు, ప్రజలకు రోడ్డు భద్రత పై అవగాహన కల్పిస్తామన్నారు. జిల్లాలో 2024 సంవత్సరంలో 58 బ్లాక్ స్పాట్ లను గుర్తించగా ప్రస్తుతం అవి 30 కి తగ్గాయని , స్కూల్ పిల్లలకు ప్రార్థన సమయంలో రోడ్డు సేఫ్టీ పై అవగాహన కల్పించామని చెప్పారు. అంతకుముందు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల బారిన పడి ప్రజలెందరో ప్రాణాలు కోల్పోతున్నారని, అరైవ్ అలైవ్ కార్యక్రమం నిర్వహించడం ద్వారా గ్రామీణ ప్రాంతాల ప్రజలకు ట్రాఫిక్ నియమాలు, రోడ్డు భద్రతపై అవగాహన కల్పించి రోడ్డు ప్రమాదాలను తగ్గించవలసిన అవసరం ఉందన్నారు. డిజిపి శివధర్ రెడ్డి మాట్లాడుతూ, అధికారులు అరైవ్ అలైవ్ కార్యక్రమాన్ని బాధ్యతగా నిర్వహించి, రోడ్డు భద్రత పై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి, రవాణా శాఖ డిప్యూటీ కమిషనర్ వాణి, ఇతర అధికారులు ఈ వీడియో కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు.



అక్షర కలం
తెలుగు దినపత్రిక

సంపాదకీయం...

# ప్రపంచాన్ని బలి చేసిన ట్రంప్ యుద్ధోన్మాదం !

**అమెరికా-ఇజ్రాయిల్ చేసిన యుద్ధంతో సాధించిందేమిటి? ప్రపంచ దేశాల ఆర్థిక వ్యవస్థలను కుదేలు చేసిన ఈ ఇరు దేశాల నేతలు ఇప్పుడు చిద్విలాసంగానే ఉన్నారు. ఇరాన్‌ను సర్వనాశనం చేయాలని చూసి చేతులు కాల్చుకున్నారు. కానీ ప్రపంచ దేశాలు ఆయిల్, గ్యాస్ దొరక్క విలవిల్లాడాయి. ధరలు పెరిగాయి. విమానాలు రద్దయ్యాయి. ఎక్కడికి పోవాలన్నా విమాన ధరలు అందనంతగా పెరిగాయి. ఇంత విధ్వంసం చేసిన ట్రంప్ ..ఇప్పుడు తాత్కాలికంగా రెండు వారాలు యుద్ధాన్ని వాయిదా వేస్తున్నట్లుగా ప్రకటించారు. నిజానికి శాశ్వతంగా యుద్ధాన్ని ఆపేసి, ఇరాన్ సహా నష్టపోయిన దేశాల పునర్నిర్మాణంలో పాల్గొనాలి. ఇరాన్ అధినేత ఖమేనీని అంతమొందించి, ఇరాన్‌పై బాంబు దాడులు చేసి సాధించింది మాత్రం శూన్యం. ఓ రకంగా చెప్పాలంటే ఈ యుద్ధంలో ట్రంప్ ప్రథమ దోషి. తరవాతి స్థానం నెతన్యాహూది. వీరి యుద్ధ కాంక్షకు, నిరంకుశ వైఖరికి ప్రపంచ దేశాలు అల్లాడాయి. బాంబు దాడులకు ప్రతిస్పందనగా ఇరాన్ హార్ముజ్ జలసంధిని మూసివేసింది. దాంతో ప్రపంచ ఆర్థిక వ్యవస్థ అల్లకల్లోలమైపోతోంది. చమురు ధరలు పెరిగాయి. చమురు అందకుండా పోయింది. నౌకలు ఎక్కడిక్కడే నిలిచి పోయాయి. డాలర్ల లెక్కలో ముడిచమురు ధరలు పెరిగిపోయాయి. దాని వెనువెంటనే ఇతర దేశాల కరెన్సీల, ముఖ్యంగా ఆసియా దేశాల కరెన్సీల విలువలు పడిపోవడం మొదలైంది. దీని ఫలితంగా సంపన్న పెట్టుబడిదారీ దేశాలలో కన్నా ఎక్కువ మోతాదులో మూడవ ప్రపంచ దేశాలలో ద్రవ్యోల్బణం పెరిగిపోతోంది. ఇలా ద్రవ్యోల్బణం పెరిగిపోవడం వలన ప్రజల కొనుగోలు శక్తి హరించుకుపోతోంది.**

అందువలన ప్రపంచ ఆర్థిక వ్యవస్థ ఆర్థికమాంద్య ప్రమాదాన్ని ఎదుర్కొంటోంది. చమురుకు కొరత ఏర్పడినందువలన ఎరువుల ఉత్పత్తి తగ్గిపోయింది. దాంతో ఆ ఎరువుల కొరత ఏర్పడింది. దాని ఫలితంగా ఆహారధాన్యాల ఉత్పత్తి దెబ్బ తింటోంది. ముఖ్యంగా మూడవ ప్రపంచ దేశాలలో దుర్భర పరిస్థితుల మధ్య శ్రామిక ప్రజానీకం చిక్కుకుపోతున్నారు. ఇలా ట్రంప్ సాధించిన ఘనతలకు ఇవన్నీ నిదర్శనాలుగా చెప్పుకోవాలి. ఈ సంక్షోభానికి దారి తీసిన చట్టవిరుద్ధమైన, అనైతికమైన యుద్ధానికి ముగింపు తాత్కాలికం కారాదు. శాశ్వతంగా యుద్ధాన్ని ముగించేందుకు బేషరతుగా ట్రంప్ అడుగులు వేయాలి. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో చమురు చాలా చిన్న విషయమే అయినా, చమురు ధరల పెరుగుదల ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో ఇంత స్థాయిలో ప్రభావం చూపడం చూస్తున్నాం. ఎందుకంటే చమురు చుట్టే అన్నీ పెనవేసుకుని ఉన్నాయి. సామ్రాజ్యవాద విస్తరణ, ఆక్రమణ యత్నాలకు ప్రధాన కారణం ముడిపదార్థాల మీద అదుపు సంపాదిం చడమేనని ఇప్పుడు వేరుగా చెప్పాల్సిన పనిలేదు. వెనెజువెలా తరవాత ఇరాన్‌పై దాడి సులభంగా అవుతుందనుకున్న ట్రంప్‌కు ఇదొక పెద్ద షాక్. ఇకముందు ప్రపంచ దేశాలపై దాడులు చేస్తే ఆయా దేశాలు ఎదురుదాడికి సిద్ధంగా ఉంటాయని ట్రంప్ బుద్ధి తెచ్చుకోవాలి. ప్రస్తుత పరిణామాలు ఈ విషయాన్నే బలపరుస్తున్నాయి. ప్రపంచ చమురు ఉత్పత్తుల్లో–ముడి చమురు మాత్రమే కాక దాని నుంచి వచ్చే వివిధ ఉత్పత్తులన్నీ కలుపుకుని–20 శాతం మాత్రమే హార్ముజ్ జల సంధి ద్వారా రవాణా అవుతుంది. రవాణాకు ఆటంకం ఏర్పడింది. ఇంత చిన్న విషయానికే ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో ఇంత పెద్ద స్థాయిలో సంక్షోభం తలెత్తిందంటే చమురు వంటి ముడిసరుకు ఎటువంటి కీలక పాత్ర పోషిస్తోందో బోధపడుతోంది. అంత కీలకమైన పాత్ర పోషించగలగడానికి కారణం చమురు విశ్వవ్యాప్త వాణిజ్య వస్తువు కావడమే అని గుర్తించాలి. అది ఆర్థిక ఇబ్బందులను సృష్టించగలిగే అవకాశం ఎక్కువగా కలిగి ఉంది. దాని ధర పెరగడం వలన కలిగే ద్రవ్యోల్బణ ప్రభావం అంతే తీవ్రంగా ఉంటుంది. ముడి చమురు ధరలో 10 శాతం పెరుగుదల ఉంటే కలిగే ప్రభావం తక్కువగా ఉంటుంది. ముడిచమురు ధరలో వచ్చే మార్పు ఆర్థిక వ్యవస్థ మీద ఇంతటి తీవ్ర ప్రభావాన్ని కలిగించగలదని ఈ నెల రోజుల్లో మనకు



అనుభవంలోకి వచ్చింది.డాలర్ విలువ ముడిచమురు విలువతో ముడిపడిపోయి వుంది. అందుకే డాలర్ ఆధిపత్యం కొనసాగేందుకు అమెరికా డాలర్లను ముద్రించి విడుదల చేస్తోంది. ఆ డాలర్లను స్వీకరించడానికి, వాటి విలువను అంగీకరించడానికి ప్రపంచం కూడా సుముఖంగానే ఉంది. అందుచేత ఇప్పుడు ప్రపంచం అంతా డాలర్లు ఎక్కడబడితే అక్కడ ఉన్నాయి. ఈ పరిస్థితిలో డాలర్ ప్రమాణం ప్రశ్నార్థకంగా మారే పరిస్థితి దాపురిస్తే మొత్తం పెట్టుబడిదారీ ప్రపంచ స్థిరత్వమే ప్రమాదంలో పడుతుంది. అందుచేత చమురు–డాలర్ ప్రమాణాన్ని నిలబెట్టుకోవడం మరింత కీలకంగా మారింది. అలా నిలబెట్టుకోడానికే చమురును ఉత్పత్తి చేసే దేశాల మీద రాజకీయ ఆధిపత్యాన్ని చెలాయించడానికి అమెరికా పూనుకుంటోంది. అందుకే దాడులుకు తెగిస్తోంది. ముడి చమురుపై పెత్తనం కోసం చేస్తున్న యుద్ధంగా దీనిని యూడాలి. ఇరాన్‌లో ప్రభుత్వాన్ని గద్దె దించేసి తన తొత్తు ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయగలనన్న ధీమాతో అమెరికా ఇరాన్ మీద దాడికి దిగింది. అయతుల్లా ఆలీ ఖమేనీతో సహా ఇరాన్ ఉన్నతాధికారులను అంతం చేసి,ఇరాన్‌ను తన చెప్పుచేతల్లోకి తెచ్చుకోవాలని, అందుకు ఇజ్రాయిల్‌ను వాడుకోవాలని అమెరికా చూసింది. తన డాలర్ సర్వాధిపత్యాన్ని మరింత బలపరుచుకోవాలన్న ఉద్దేశంతో అమెరికా చేసిన ఈ ప్రయత్నం బెడిసి కొట్టిందనే చెప్పాలి. అయితే ప్రపంచం మాత్రం మూల్యం చెల్లించుకుంది. ఇప్పటికైనా ట్రంప్ కళ్లు తెరవాలి. యుద్ధోన్మాదం నుంచి బయటపడాలి.

# ఇల్లందు మాంటిసోరి పాఠశాల ఇరువైపులా ప్రవేశ మార్గాన్ని రేకులతో దిగ్బంధనం చేసిన ఎగ్జిబిషన్ నిర్వాహకులు.

## ఇబ్బందులకు గురైన విద్యార్థులు,తల్లిదండ్రులు.

## ఎగ్జిబిషన్ నిర్వహించడానికి లీజుకు తీసుకున్నామన్న ఎగ్జిబిషన్ నిర్వాహకులు.

అక్షర కలం / ఇల్లందు

ఇల్లందు పట్టణ కేంద్రంలోని ప్రముఖ ఇంగ్లీష్ మీడియం మాంటిసోరి పాఠశాల ప్రవేశ మార్గాన్ని ఇరువైపుల రేకులతో మూసివేసి దిగ్బంధనం చేయడంతో విద్యార్థులను తీసుకెళ్లే తల్లిదండ్రులు, ఆటో వాహనముల డ్రైవర్లు పలు ఇబ్బందులకు గురైనారు. విషయము ఏమిటని అక్షర కలం దినపత్రిక ప్రతినిధి వివరాలు తెలుసుకోగా ఇల్లందు పట్టణ కేంద్రంలోని కళాంజలి థియేటర్, మేఘన డ్రింకింగ్ వాటర్,



గ్యాస్ గోదాం పక్కన గల సుమారు ఒక ఎకరం స్థలం ఆవల నిర్మించిన మాంటిసోరి పాఠశాల విద్యార్థులు అనేక సంవత్సరాలుగా ప్రధాన రహదారి కి ఈ మార్గం గుండానే వేలాది మంది విద్యార్థులు వెళుతూ వస్తూ వుంటారు. ఈ నేపథ్యంలో గురువారం మాంటిసోరి పాఠశాల ప్రధాన ప్రవేశ మార్గం ఎదురుగా వెనుకకు వెళ్లే మరొక ప్రవేశం మార్గాన్ని ఎగ్జిబిషన్ నిర్వాకులు రేకు లతో పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులు ఎటు వెళ్లకుండా దిగ్బంధనం చేశారు. ఎగ్జిబిషన్ నిర్వహించుకోవడానికి మేఘన డ్రింకింగ్ యాజమాని అభిమన్యు ఎగ్జిబిషన్ నిర్వహించుకోవడానికి తమకు లీజుకు ఇచ్చాడని, దీంతో ఎగ్జిబిషన్ ప్రదర్శనకు సంబంధించిన సామాగ్రిని దిగుమతి చేసుకున్నామని,



మాంటిసోరి పాఠశాల ప్రధాన ప్రవేశ మార్గం వెనుక వైపుమార్గాన్ని చుట్టూ రేకులతో ప్రహరీ గోడ మాదిరిగా నిర్మించుకున్నామని తెలిపారు. ఎగ్జిబిషన్ ప్రదర్శనకు సంబంధించి మునిసిపల్ నుండి అనుమతి తీసుకున్నారా అని అడిగినప్పుడు మున్సిపల్ అధికారులు అనుమతి ఇవ్వలేదని ఎగ్జిబిషన్ నిర్వాహకులు తెలిపారు. ఈ విషయమే అక్కడే ఉన్న మేఘన డ్రింకింగ్ వాటర్ యాజమాని అభిమన్యుడిని వివరాలు అడిగేందుకు అక్షర కలం ప్రతినిధి సంప్రదించగా తమ స్థలంలో ఎగ్జిబిషన్ నిర్వహణకు లీజ్ కి ఇచ్చామని, కొద్దిగా ప్రవేశ మార్గాన్ని కొద్దిగా వదిలి తమ పనులు చేసుకోవాల్సిందిగా తెలిపామని ఆయన అన్నారు. ఈ స్థలంలో అన్ని హక్కులు గల తమకు ఎగ్జిబిషన్ ప్రదర్శనకు సంబంధించి అనుమతి కోసం మున్సిపల్ అధికారులను సంప్రదించగా అనుమతిని ఇవ్వకుండా మాంటిస్సోరి పాఠశాల యాజమాన్యంలో ఒకరు అభ్యంతరం తెలిపినట్టుగా తమ దృష్టికి వచ్చిందని దీంతో తమకు ఎగ్జిబిషన్ ప్రదర్శనకు అనుమతి ఇవ్వలేదని స్థల యాజమాన్యంలో ఒకరిగా ఉన్న అభిమన్యు పేర్కొన్నారు.

మాంటిసోరి పాఠశాల యాజమాన్యంలో ఒకరిగా ఉన్న డాక్టర్ సుధాకర్ను వివరణ కోరగా

---------------------------------

తమకు ఆ స్థలానికి సంబంధం లేదని ఎగ్జిబిషన్ ప్రదర్శనకు అనుమతి ఇవ్వకుండా మున్సిపల్ అధికారులకు ప్రజాప్రతినిధులకు తాము అభ్యంతరం చెప్పలేదని ఫిర్యాదు చేయలేదని డాక్టర్ సుధాకర్ తెలిపారు.

విద్యార్థులను తీసుకెళ్లే తల్లిదండ్రులకు పలు ఇబ్బందులకు గురైన వైనం.

---------------------------------

ద్విచక్ర వాహనంపై విద్యార్థులను తీసుకెళ్లే తల్లిదండ్రులు, ఆటోలో తీసుకెళ్లే ఆటో వాహనదారులు మాట్లాడుతూ పాఠశాల నడుస్తున్న క్రమంలో పాఠశాల ఆవరణలో చుట్టూ రేకులతో పాఠశాల నుండి ఎవరు బయటకి వెళ్లకుండా దిబ్బందనం చేయడం సరికాదని వాహన చోదకులు తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. మాంటిసోరి పాఠశాలకు సెలవులు ఇచ్చాక ఎగ్జిబిషన్ ప్రదర్శనను నిర్వహించుకుంటే బాగుండేదని తల్లిదండ్రులు పేర్కొన్నారు. ఒకవైపు గ్యాస్ గోదాం, మరొకవైపు ఎగ్జిబిషన్ ప్రదర్శన నిర్వహిస్తే ఎగ్జిబిషన్ ప్రదర్శనలో పెద్దపెద్ద విద్యుత్ ఇన్వర్టర్లను మోటార్ల ను వాడటం ద్వారా షార్ట్ సర్ క్యూట్ అయి పక్కనే ఉన్న గ్యాస్ గోదాం ద్వారా పెద్ద విస్ఫోటనం జరిగి ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని సిపిఐ సీనియర్ నాయకులు రఘుపతి 15వ వార్డు కౌన్సిలర్ సోనీ సుదర్శన్ కోరి తల్లిదండ్రుల తరఫున పేర్కొన్నారు. మాజీ వార్డు కౌన్సిలర్ కాంగ్రెస్ పార్టీ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ సుదర్శన్ కోరి బ్రదర్స్ ఎగ్జిబిషన్ నిర్వాహకులు నిర్మించిన రేకులను తొలగింప ప్రయత్నం చేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాల సెలవులకుఇంకా 15 రోజులు మిగిలి ఉందని ఈ క్రమంలో పిల్లలకు ఎగ్జామ్స్ జరిగే నేపథ్యంలో ఎగ్జిబిషన్ నిర్వహిస్తే విద్యార్థుల రాకపోకలకు తీవ్ర ఇబ్బంది నెలకొనే పరిస్థితిఉందని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారని తెలిపారు. మాంటిసోరి పాఠశాల సెలవులు ఇచ్చేంతవరకు ఎగ్జిబిషన్ ప్రదర్శనకు అనుమతి ఇవ్వకుండా చుట్టూ కట్టిన రేకులను తొలగింపజేసి విద్యార్థుల రాకపోకలకు ఇబ్బందులు కలక్కుండా చూడాలని వారు కోరారు. విద్యార్థులకు తల్లిదండ్రులకు ఆటో వాహనాలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని మాంటిసోరి పాఠశాల తల్లిదండ్రులు మున్సిపల్ చైర్ పర్సన్ కు, కమిషనర్ కు విజ్ఞప్తి చేశారు.

# కార్మికులసమస్యను పరిష్కరించకతే సమ్మెను ఉధృతం చేస్తాం సిఐటియు,సిపిఎం

అక్షర కలం / భద్రాచలం

గురువారం రోజు న విద్యుత్ కార్మికులు తమ న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం రాష్ట్రవ్యాప్తంగా సమ్మెలో భాగంగా రెండవ రోజు భద్రాచలం డివిజన్ కార్యాలయంముందుజరుగుతున్నటు వంటి దీక్ష శిబిరాన్ని సిఐటియు, సిపిఎంప్రారంభించితమసంఘీభావాన్ని



తెలియజేశారు అనంతరం సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబి.నర్సారెడ్డి,పట్టణ కార్యదర్శి గడ్డం.స్వామి,సిఐటియు జిల్లా నాయకులు వై వి.రామారావు, మాట్లాడుతూ అధికారంలోకి రాగానే ఆర్టిజన్లను అర్హతను బట్టి పోస్టులు ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం మాట తప్పిందని ఒకవైపు కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన విద్యుత్ సంస్కరణ వలన విద్యుత్ సంక్షోభం ఏర్పడే పరిస్థితి ఏర్పడిందని అది చాలదన్నట్లు గా రాష్ట్ర ప్రభుత్వం ఆర్టిజన్లకు ఏ పీ ఎస్సీ బీ సర్వీస్ రూల్స్ ను వర్తింపజేయ కుండా కార్మికులనుఇబ్బందులుపెడుతుందని కార్మికులు తమ న్యాయమైన డిమాడ్ల పరిష్కారం కోసం చేసే ఈ సమ్మెను ప్రభుత్వం గుర్తించిచర్చిలకు పిలిసి పరిష్కారం చేయాలని కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన రెండు వేల ఇరవై రెండు విద్యుత్ సవరణ చట్టం ప్రకారం రానున్న కాలంలో విద్యుత్తు శాఖలోరీఛార్జిమీటర్లుతీసుకొస్తుందని ఈవిషయాలనుప్రజల కుఅర్థమయ్యేలా కార్మిక వర్గం వివరించాలని మన పోరాటాలలోప్రజలనుభాగస్వామ్యం చేయాలని రానున్న కాలంలో ఐక్య ఉద్యమాలకు శ్రీకారం చుట్టాలని కార్మికుల ఐక్యంగా ఉండకుండా చేయడం కోసం కేంద్ర ప్రభుత్వం ఇరవై తొమ్మిది కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు కోడు లను తీసుకొచ్చిందని కార్మిక చట్టాల అమలు కోసం దేశవ్యాప్తంగా ఐక్యఉద్యమాలనుపెంపొందించుటకు సిఐటియు సిపిఎం తన శక్త మేరకు ప్రయత్నం చేస్తుందని విద్యుత్ కార్మికులు చేస్తున్న ఈ సమ్మె పరిష్కారం చేయకపోతే సమ్మెను ఉధృతం చేస్తామని వారు అన్నారు

# వినియోగదారుల స్పందన చాలా బాగుంది .. ఐటిడిఎ. పిఓ. బి.రాహుల్,

అక్షర కలం / భద్రాచలం


వినియోగదారులకు నాణ్యత మరియు మన్నికైన నిత్యవసర సరుకులు అందించడానికి నాలుగు రకాల ఆర్గానిక్ పంటలు పండించే రైతుల ద్వారా వ్యవసాయ ఉత్పత్తులు,సూక్ష్మ చిన్న తరహా పరిశ్రమలు నడుపుతున్న ఎం ఎస్ ఎం ఈ,ఎస్ హెచ్ జి గ్రూప్ మహిళలకు,జిసిసి ద్వారా అటవీ ఉత్పత్తులు సరసమైన ధరలకు అందించడానికి భద్రగిరి మార్ట్ నెలకొల్పడం జరిగిందని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ అన్నారు. గురువారం నాడు తన ఛాంబర్ నుండి భద్రగిరి మార్ట్ లో అందుబాటులో ఉంచిన నిత్యవసర సరుకుల అమ్మకాలు మరియు కొనుగోలు చేసిన వినియోగదారుల స్పందన గురించి చరవాణి ద్వారా సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్న అనంతరం ఆయన మాట్లాడుతూ గిరిజన మహిళలు మరియు గిరిజన రైతులు అలాగే అటవీ ఉత్పత్తులు మధ్య దళారుల పాలు కాకుండా నేరుగా భద్రగిరి మార్ట్ కు అందించే విధంగా ప్రత్యేకంగా చర్యలు తీసుకోవడం జరిగిందని,ప్రస్తుతం కొనుగోలు చేస్తున్న వినియోగదారుల స్పందన చాలా బాగుందని భద్రగిరి మార్ట్ నెలకొల్పడం వలన డెభై ఎస్ హెచ్ జి గ్రూప్ మహిళలు మరియు ఆర్గానిక్ పంటలు పండించే రైతులు,అటవీ ఉత్పత్తులు చాలా వరకు సేల్ అవుతున్నాయని అన్నారు. మేము ఊహించిన దానికంటే ప్రజల నుంచి స్పందన చాలా బాగుందని అన్నారు. కొత్తగా వినియోగదారులు నిత్యవసర సరుకులు కోరితే వారి కోరిక ప్రకారం కూడా భద్రగిరి మార్ట్ లో అందుబాటులో ఉంచుతామని అన్నారు. ప్రస్తుతం భద్రగిరి మార్ట్ కు వచ్చే సరుకులను డిమాండ్ ను బట్టి కల్తీ చేయకుండా అధికారుల చేత గ్రేడింగ్ చేయించడంజరుగుతుందని,ప్రత్యేకంగా ప్యాకింగ్ మరియు డిజైనింగ్ చేయించడం జరిగిందని అన్నారు. భద్రగిరి మార్ట్ నిర్వహణకు ప్రత్యేకంగా సొసైటీ ఏర్పాటు చేయడం జరిగిందని, నిత్యవసర సరుకులు కొనాలన్న, అమ్మాలన్న మొత్తం సొసైటీ సభ్యులే బాధ్యత తీసుకుంటారని అన్నారు. భద్రగిరి మార్ట్ లో దొరికే ప్రతి నిత్యవసర సరుకులు తొంభై తొమ్మిది శాతం గిరిజనుల దగ్గర నుండి సేకరించి తీసుకున్న సరుకులు మాత్రమే అమ్మకాలుచేయడంజరుగుతుందని,



త్వరలో సొరకాయ బుర్రలు, మట్టితో తయారుచేసిన వివిధ రకాల వస్తువులతో పాటు ఆకులతో తయారు చేసే ఇస్తరాకులు అందుబాటులో ఉంచుతామని అన్నారు. ఒక నెల తర్వాత భద్రగిరి మార్ట్ లోని నిత్యవసర సరుకులను హోమ్ డెలివరీ ద్వారా వినియోగదారుల ఇండ్లకు సరఫరా చేయడానికి ప్రణాళికలు రూపొందిస్తున్నామని అలాగే మూడు నెలల తర్వాత భద్రగిరి మార్ట్ బ్రాంచీలు పాల్వంచ ఖమ్మంలో కూడా ఏర్పాటు చేయడానికి ప్లాన్ చేస్తున్నామని అన్నారు. అవసరమైతే ఆర్గానిక్ సంబంధించిన నిత్యావసర సరుకులు డిమాండ్ ను బట్టి ఆంధ్ర నుంచి కూడా తెప్పించి అమ్మకాలు జరుపుతామని అన్నారు. భద్రగిరి మార్ట్ మరింత ప్రాచుర్యంలోకి రావడానికి ముఖ్యమైన కూడళ్లలో ముఖ్యంగా దేవస్థానమునకు వచ్చే భక్తులు పర్యాటకులు భద్రగిరి మార్ట్ ను సందర్శించే విధంగా దేవస్థానం ఏరియా తో పాటు ముఖ్యమైన కూడళ్లలో భద్రగిరి మార్ట్ ఫ్లెక్సీలు త్వరలో ఏర్పాటు చేస్తామని అన్నారు.వినియోగదారులకు నిత్యవసర సరుకులు అందించడమే కాక క్రీడాకారులకు వారికి ఇష్టమైన క్రీడలలో తర్ఫీదు పొందడానికి భద్రాచలం పట్టణంలో మినీ స్టేడియం నిర్మాణానికి రెండు కోట్ల యాభైలక్షలరూపాయలునిధులు మంజూరు అయ్యాయని,ఐదు ఎకరాలు స్థలానికి కూడా జీవో రావడం జరిగిందని, మంజూరైన నిధులు స్టేడియం నిర్మాణానికి సరిపోనందున క్రీడల శాఖ మాత్యులకు నివేదించడంజరిగిందని ఒక కోటి యాభై లక్షల రూపాయలు నిధులుమంజూం ుకుఅంగీకరించారని నెల రోజులలో మినీ స్టేడియం నిర్మాణానికి శంకుస్థాపన చేస్తామని అన్నారు.తెలంగాణరాష్ట్రమంత్రివర్యులు ధనసరి అనసూయ (సీతక్క) చేత ఆదివాసి కోయ ఇలవేల్పుల చరిత్రకు సంబంధించిన గ్రంథాన్ని ప్రారంభిస్తున్నామని అలాగే ఆదివాసి కోయా కల్చర్ కుసంబంధించినత లపతులుఆదివాసి పెద్దలు అందరూ సంస్కృతి సాంప్రదాయాల గురించి చర్చ గోష్టి నిర్వహించడం జరుగుతుందని అన్నారు.గతసంవత్సరంప్రారంభించినగిరిజనమ్యూజియంనకుసందర్శకులతాకిడిరోజురోజుకిపెరుగుతున్నదని,గిరిజనమ్యూజియంలోమరింతహంగులతోచూపరులకుప్రతిబింబించేలా రూపొందించడానికి కోటిరూపాయలనిధులువిడుదలయ్యాయని రెండు నెలల్లో మ్యూజియంకు సంబంధించిన డిజైనింగ్ పనులు ప్రారంభిస్తామని ఆయనఅన్నారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

ఆట



# ఐపీఎల్‌ను వెంటాడుతున్న అకాల వర్షాలు..

ఐపీఎల్ 2026 సీజన్‌ను అకాల వర్షాలు వెంటాడుతున్నాయి. గత రెండు రోజులుగా వరుణుడు మ్యాచ్‌లకు ఆటంకం కలిగిస్తున్నాడు. సోమవారం కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్ వేదికగా కోల్‌కతా నైట్ రైడర్స్, పంజాబ్ కింగ్స్ జట్ల మధ్య జరగాల్సిన మ్యాచ్ వర్షం కారణంగా టాస్ పడకుండానే రద్దైంది. ఇక మంగళవారం గౌహతి వేదికగా రాజస్థాన్ రాయల్స్, ముంబై ఇండియన్స్ మ్యాచ్‌కు వరుణుడు ఆటంకం కలిగించాడు. దీంతో మ్యాచ్‌ను 11 ఓవర్లకు కుదించారు. ఈ క్రమంలో ఇప్పుడు అందరి దృష్టి నేడు ఢిల్లీ వేదికగా జరగనున్న ఢిల్లీ క్యాపిటల్స్, గుజరాత్ టైటాన్స్ మ్యాచ్ పైనే పడింది. ఈ మ్యాచ్‌కు వాన దేవుడు ఆటంకం కలిగిస్తాడా..? ఢిల్లీలో ఈ రోజు వాతావరణం ఎలా ఉంటుంది అన్న దానిపైనే ఉంది. అక్యూవెదర్ ప్రకారం ఢిల్లీలో ఉదయం పూట వాతావరణం చాలా స్పష్టంగా ఉంటుంది. అయితే.. మధ్యాహ్నం మేఘావృతమై ఉంటుందని తెలిపింది. మధ్యాహ్నం రెండు గంటల ప్రాంతంలో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం పడే అవకాశం 51 శాతం ఉందని అంచనా వేసింది. ఢిల్లీ-ఎన్‌సిఆర్‌లో మధ్యాహ్నం 1 నుంచి 3 గంటల మధ్య వర్షం పడే అవకాశం ఉంది. అయితే.. మ్యాచ్ జరిగే సమయం రాత్రి 7 గంటల నుంచి 11 గంటల వరకు ఎలాంటి వర్షం పడదని తెలిపింది. ఆకాశం నిర్మలంగా ఉంటుందని తెలిపింది. అయితే.. మధ్యాహ్నం పడిన వర్షం తరువాత మైదానాన్ని ఎంత త్వరగా సిద్ధం చేస్తారనే దానిపైనే పూర్తి మ్యాచ్ జరగనుందా..? ఓవర్లను కుదిస్తారా..? అన్నది ఆధారపడి ఉంది.

# బుమ్రానే వణికించిన వైభవ్ సూర్యవంశీ

ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో నిన్న రాత్రి జరిగిన రాజస్థాన్ రాయల్స్, ముంబై ఇండియన్స్ మ్యాచ్‌లో యువకెరటాలు సంచలనం సృష్టించారు. రాజస్థాన్ రాయల్స్ ఓపెనర్లు వైభవ్ సూర్యవంశీ, యశస్వి జైస్వాల్ విధ్వంసకర బ్యాటింగ్ చేశారు. సీనియర్ పేసర్లకు కూడా ఎలాంటి గౌరవం లేకుండా బౌండరీలు బాదేస్తూ అందర్నీ ఆశ్చర్యానికి గురిచేశారు. తొలుత వర్షం కారణంగా నిన్న ఐపీఎల్‌లో రాజస్థాన్, ముంబై మధ్య జరిగిన మ్యాచ్‌ను 11 ఓవర్లకు అంపైర్లు కుదించారు. ఈ మ్యాచ్‌లో 15 ఏళ్ల కుర్రాడు వైభవ్ సూర్యవంశీ.. విధ్వంసకర ఇన్నింగ్స్ ఆడాడు. ఇప్పుడు అతడి ప్రదర్శనపై తెగ చర్చ జరుగుతోంది. టీమ్ఇండియా పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా బౌలింగ్‌లోనూ తొలి బంతికే వైభవ్ అవలీలగా సిక్సర్‌గా మరల్చడం పట్ల అందరి దృష్టిని ఆకర్షించాడు. తొలి బంతికే సిక్సర్ కొట్టిన విధానం ఇప్పుడు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది. గౌహతి స్టేడియం వేదికగా జరిగిన మ్యాచ్‌లో జస్‌ప్రీత్ బుమ్రా, యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ మధ్య హోరాహోరీ పోరు జరిగింది. బుమ్రా వేసిన తన మొదటి బంతిని ఎదుర్కొన్న సూర్యవంశీ ఏమాత్రం సంకోచించలేదు. అతను ఆరంభంలోనే ఒక స్లాట్ డెలివరీని అంచనా వేసి, దానిని లాంగ్-ఆన్ మీదుగా సిక్సర్‌గా మరల్చాడు. క్షణాల్లోనే ఆ క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయింది. టీమ్ఇండియా పేసర్ బుమ్రా ఏమాత్రం కనికరం లేకుండా ఆడిన తొలి ఇన్నింగ్స్ ఇదే అని ఫ్యాన్స్ కామెంట్ చేస్తున్నారు. వైభవ్ సూర్యవంశీ ప్రదర్శన రాజస్థాన్ రాయల్స్ జట్టు గెలుపులో కీలకంగా మారింది. రాజస్థాన్ ఓపెనర్లు యశస్వి జైస్వాల్, వైభవ్ సూర్యవంశీ రన్‌రేట్‌ను భారీగా పెంచడంతో ఇద్దరూ కృషి చేశారు. అయితే బుమ్రా బౌలింగ్‌లో ఏకంగా రెండు సిక్సర్లు బాది సూర్యవంశీ ఆటతో అందర్నీ ఆకట్టుకున్నాడు. ఆ విధంగా బుమ్రా బౌలింగ్‌లో ఒకే ఓవర్‌లో ఏకంగా 12 పరుగుల రాబట్టాడు. అయితే వైభవ్ సూర్యవంశీ కేవలం 14 బంతుల్లో 39 పరుగులు రాబట్టాడు. అందులో 5 సిక్సర్లు, 1 ఫోర్ ఉంది. అయితే శార్దూల్ ఠాకూర్ బౌలింగ్‌లో లాంగ్‌ఆన్‌లో తిలక్ వర్మకు క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. అయితే యశస్వి జైస్వాల్.. ఆడిన 32 బంతుల్లో 77 పరుగులు చేసి రాజస్థాన్ రాయల్స్ గెలుపులో కీలక మలుపుగా మారాడు. వీరిద్దరి భాగస్వామ్యం కేవలం 5 ఓవర్లలో 80 పరుగులు రాబట్టారు.







అక్షరకలం
తెలుగు దినపత్రిక

సినిమా
CINEMA

# పెద్ది విడుదల జూన్‌కు మారినట్లేనా?

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ హీరోగా రూపొందుతున్న పాన్ ఇండియా చిత్రం పెద్ది విడుదల తేదీపై గందరగోళం నెలకొంది. మొదట ఈ సినిమాను ఏప్రిల్ 30న విడుదల చేస్తామని ప్రకటించినప్పటికీ, తాజా పరిణామాలు చూస్తుంటే ఆ తేదీకి రావడం కష్టమేనని ఇండస్ట్రీ వర్గాలు చెబుతున్నాయి. ఇటీవల 'చెన్నై లవ్ స్టోరీ' ఈవెంట్‌లో నిర్మాత ఎస్‌కేఎన్ సినిమా వాయిదా పడే అవకాశాలపై వ్యాఖ్యలు చేయడంతో మెగా అభిమానులు తీవ్రంగా స్పందించారు. ఈ వ్యాఖ్యలపై వివాదం రేగడంతో ఆయన తర్వాత వివరణ ఇచ్చారు. మరోవైపు, 'రాకాస' టీంతో మాట్లాడిన సమయంలో 'సినిమా లేట్ అవ్వదు' అని రామ్ చరణ్ స్వయంగా చెప్పడంతో ఫ్యాన్స్ కాస్త కూల్ అయ్యారు. అయినప్పటికీ, ప్రస్తుత పరిస్థితులు చూస్తే వాయిదా అనివార్యంగా కనిపిస్తోంది.

తాజా సమాచారం ప్రకారం, 'పెద్ది' సినిమా జూన్ నెలలో విడుదలయ్యే అవకాశం ఉంది. ప్రస్తుతం చిత్ర యూనిట్ రెండు తేదీలను పరిశీలిస్తోంది. జూన్ 4 లేదా జూన్ 24. ఈ తేదీల్లో ఏదో ఒకదానిని ఫైనల్ చేయాలని భావిస్తున్నారు. త్వరలో అధికారిక ప్రకటన వచ్చే




అవకాశముంది. ప్రస్తుతం హైదరాబాద్‌లో షూటింగ్ వేగంగా కొనసాగుతోంది. కీలక సన్నివేశాల్లో రామ్ చరణ్ పాల్గొంటూ బిజీగా ఉన్నారు. సినిమాను అత్యుత్తమంగా తీర్చిదిద్దేందుకు టీమ్ కష్టపడుతోంది. ఈ చిత్రంలో రామ్ చరణ్ సరసన జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తున్నారు. ముఖ్య పాత్రల్లో శివరాజ్ కుమార్, జగపతిబాబు , అలాగే 'మిర్జాపూర్' ఫేమ్ దివ్యేందు శర్మ కనిపించనున్నారు. సంగీతాన్ని ఏఆర్ రెహమాన్ అందిస్తుండగా, ఇప్పటికే విడుదలైన పాటలు మంచి స్పందన పొందాయి. మైత్రి మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సమర్పణలో వృద్ధి సినిమాస్ బ్యానర్‌పై తెరకెక్కుతున్న ఈ సినిమా మీద అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. రిలీజ్ డేట్‌పై క్లారిటీ రాగానే ప్రమోషన్స్‌ను మరింత వేగంగా ముందుకు తీసుకెళ్లేలా యూనిట్ ప్లాన్ చేస్తోంది.

# అనన్య పాండే మూవీ చాంద్ మేరా దిల్

బాలీవుడ్ యువ నటి అనన్యా పాండే, 'కిల్' సినిమాతో మెప్పించిన లక్ష్య జంటగా నటిస్తున్న కొత్త సినిమా 'చాంద్ మేరా దిల్'. ఈ సినిమా మే 22న ప్రేక్షకుల ముందుకు రాబోతుండగా తాజాగా టీజర్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్. హైదరాబాద్ నేపథ్యంలో రాబోతున్న ఈ టీజర్ చూస్తుంటే.. ఇదొక స్వచ్ఛమైన క్యాంపస్ లవ్ స్టోరీ అని అర్థమవుతోంది. ముఖ్యంగా ఇంజనీరింగ్ కాలేజీలో ఆరవ్, చాందిని అనే ఇద్దరు విద్యార్థుల మధ్య మొదలైన ప్రేమ, ఆ తర్వాత వారి జీవితాల్లో ఎదురైన మలుపులు, బాధాకరమైన సంఘటనలను ఈ సినిమాలో చాలా ఎమోషనల్‌గా చూపించబోతున్నారు. మరో విశేషమేమిటంటే, ఈ సినిమా షూటింగ్ ఎక్కువ భాగం హైదరాబాద్‌లోనే జరిగింది, ఇది తెలుగు ప్రేక్షకులకు సినిమాపై మరింత ఆసక్తిని కలిగిస్తోంది. సచిన్-జిగర్ అందించిన మ్యూజిక్ సినిమాకు పెద్ద ప్లస్ కానుంది. నిజానికి ఈ సినిమా ఏప్రిల్‌లోనే రిలీజ్ కావాల్సి ఉంది, కానీ కొన్ని కారణాల వల్ల వాయిదా వేసి, ఇప్పుడు మే 22న థియేటర్లలోకి తీసుకురాబోతున్నారు.





అక్షరకలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

# రేడియం స్టిక్కర్ల విధానాన్ని రద్దు చేయాలి -- ఎమ్మెల్యే కు వినతిపత్రం



**అక్షరకలం కోదాడ**

రవాణా రంగంపై మోయలేని భారంగా మారినా రేడియం స్టిక్కర్ల విధానాన్ని రద్దుచేసి తమను ఆదుకోవాలని తెలంగాణ రాష్ట్ర లారీ అసోసియేషన్ చైర్మన్ రామినేని శ్రీనివాసరావు ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డిని కోరారు. గురువారం కోదాడ పట్టణంలో లారీ అసోసియేషన్ నాయకులతో ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసి పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వెయ్యి రూపాయలు విలువ చేసే రేడియం స్టిక్కర్లను ప్రభుత్వం క్యూఆర్ కోడ్ ల పేరిట ఐదు నుంచి ఆరు వేల రూపాయలు వసూలు చేయడంతో అన్ని వాహనాల యజమానులతో పాటు ముఖ్యంగా లారీ యజమానులు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆమె దృష్టికి తీసుకువెళ్లారు. గత ఎన్నికల్లో తాము కాంగ్రెస్ పార్టీకి అన్ని విధాలుగా అండగా నిలిచామని గుర్తు చేశారు. వెంటనే ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి రేడియం స్టిక్కర్ల విధానాన్ని రద్దు చేయాలని కోరారు. లేనిపక్షంలో తమ సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు, ధర్నాలు నిర్వహిస్తామని తెలిపారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి తమ న్యాయమైన సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో లారీ అసోసియేషన్ నాయకులు పైడిమర్రి వెంకటనారాయణ, యలమందల నరసయ్య, పెద్ది అంజయ్య, దొంగరి శ్రీను, గౌస్, చంద్రమౌళి, బాబా తదితరులు లారీ యజమానులు పాల్గొన్నారు.

# వీరవెళ్ళి గ్రామంలో ఉచిత వైద్య శిబిరం







**యాదాద్రి భువనగిరి అక్షర కలం**

ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక ,99 రోజులలో భాగంగా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో గురువారం భువనగిరి మండలం వీరవెళ్ళి గ్రామంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసారు. గ్రామ సర్పంచ్ తోటకూర శంకరయ్య శిభిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. ప్రజలు వ్యాధులపై అవగాహన పెంచుకొని, ముందస్తు వైద్య పరీక్షలు చేయించుకొని, ఆరోగ్యాన్ని కాపాడు కోవాలని కోరారు. టీబీ, హెపటైటిస్ –బి, ఎయిడ్స్ తదితర వ్యాధులు రాకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. వైద్య శిబిరంలో గ్రామ ప్రజలకు వైద్య పరీక్షలు చేశారు. కావలసిన వారికి మందులు ఉచితంగా అందజేశారు. ఈ వైద్య శిబిరంలో డాక్టర్ యామిని శృతి, డాక్టర్ మురళి, గ్రామ ఉప సర్పంచ్ సర్దార్ శ్రీకాంత్, పంచాయతీ కార్యదర్శి అనిల్ కుమార్, ఎం ఎల్ హెచ్ పి దివ్య, ఎం పీ హెచ్ ఎస్ ప్రపుల్ల, ఆశావర్కర్లు లత, సంతోష, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# నేడు నేతన్నలకు చేనేత భీమా, భరోసా, రుణమాఫీ పథకాల చెక్కుల పంపిణీ

**యాదాద్రి భువనగిరి అక్షర కలం**

యాదాద్రి భువనగిరి జిల్లాలోని చేనేత మరియు జౌళి శాఖ అధ్వర్యంలో భువనగిరి పట్టణ శివారులోని రాయగిరి, శ్రీ లింగ బసవ ఫంక్షన్ హాల్లో జిల్లా స్థాయి సమావేశాన్ని శుక్రవారం నిర్వహిస్తున్నట్లు యాదాద్రి భువనగిరి జిల్లా చేనేత, జౌళి శాఖ సహాయ సంచాలకులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశంలో చేనేత కార్మికులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న "నేతన్న బీమా, నేతన్న భరోసా, మరియు రుణ మాఫీ పథకాల" లబ్దిదారులకు చెక్కుల పంపిణీ చేస్తారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ చీఫ్ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య , భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా నేతన్నలకు అందజేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల శామ్యూల్ , జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి లు హాజరవుతారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమానికి చేనేత నాయకులు మరియు కార్మికులు హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని చేనేత జౌళి శాఖ సహాయ సంచాలకులు కోరారు.



# నీళ్ల లాగే "గ్యాస్" కనెక్షన్

## నల్గొండలో గ్యాస్ విప్లవం
## ఇంటింటికీ పైపుల ద్వారా సహజ వాయువు
## పిఎన్జి పనులు వేగవంతం చేయండి
## అధికారులకు కలెక్టర్ చంద్రశేఖర్ ఆదేశం
## నల్గొండ జిల్లాలో 24 గంటల పనులకు అనుమతి
## జిల్లాలో సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ నెట్‌వర్క్ విస్తరణ
## సెప్టెంబర్ 30 వరకు రాత్రింబవళ్లు పనులు
## గ్యాస్ గ్రిడ్ నిర్మాణానికి ప్రత్యేక అనుమతులు జారీ చేసిన కలెక్టర్

**ఉమ్మడి నల్లగొండ బ్యూరో అక్షరకలం**

నల్గొండ జిల్లాలో పైపుల ద్వారా సహజ వాయువు సరఫరా విస్తరణ పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ ఆదేశించారు.దీనివల్ల వాణిజ్య ఎల్‌పిజి పై ఆధార పడడాన్ని తగ్గించేందుకు జిల్లా స్థాయిలో గ్యాస్ పంపిణీ విస్తరణ కమిటీని ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. గురువారం కలెక్టర్ ఛాంబర్ లో పౌరసరఫరాలు, పరిశ్రమలు పంచాయత్ రాజ్, విద్యుత్ పోలీస్ శాఖల అధికారులతో ఈ విషయంపై సమీక్ష నిర్వహించారు. కేంద్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహార మరియు పౌర సరఫరాల శాఖ జారీ చేసిన ఉత్తర్వుల మేరకు ఈ చర్యలు చేపట్టినట్లు కలెక్టర్ తెలిపారు. మధ్యప్రాచ్యంలో కొనసాగుతున్న సంక్షోభం కారణంగా ఇంధన సరఫరాలలో అంతరాయం ఏర్పడిన నేపథ్యంలో, ముఖ్యంగా వాణిజ్య విభాగంలో ఎల్‌పిజి లభ్యతపై ప్రభావం పడుతున్నందున, పి ఎన్ జి సరఫరాను విస్తరించడం అత్యంత అవసరమని ఆయన అన్నారు.కేంద్ర ప్రభుత్వ సూచనల మేరకు సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ నెట్‌వర్క్‌లను వేగంగా విస్తరించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. దీర్ఘకాలికంగా పిఎన్జి వినియోగాన్ని ప్రోత్సహించాలనే ఉద్దేశంతో, రాష్ట్రాలకు వాణిజ్య ఎల్‌పిజి కేటాయింపును 20శాతం నుండి 50శాతం వరకు పెంచే అవకాశం కల్పించబడిందని చెప్పారు. జిల్లాలో పనిచేస్తున్న మెగా సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ద్వారా పిఎన్జి నెట్‌వర్క్ విస్తరణ పనులు నిర్వహించడం జరుగుతున్నదని, ఈ పనులను వేగవంతం చేయడానికి 24 గంటల పాటు పని చేయడానికి అనుమతి ఇచ్చినట్లు తెలిపారు. అయితే, శబ్ద కాలుష్య నిబంధనలు ,భద్రతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని ఆదేశించారు. ఈ ప్రత్యేక అనుమతి ఈ సెప్టెంబర్ 30 వరకు అమల్లో ఉంటుందని వెల్లడించారు. పైప్లైన్ ద్వారా ఇంటింటికి గ్యాస్ అందివ్వడం తాగునీటి సరఫరా లాగే ఇంటింటికి గ్యాస్ పైప్ లైన్ఇవ్వడం జరుగుతుందన్నారు. అదనంగా, సి జి డి పనులపై ఉన్న కాలానుగుణ ఆంక్షలను సడలించి, పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు.పరిశ్రమల శాఖ డైరెక్టర్‌ను రాష్ట్ర నోడల్ అధికారిగా నియమించగా, పౌర సరఫరాల శాఖను పిఎన్జి ఆయిల్ మార్కెటింగ్ కంపెనీల మధ్య సమన్వయం కోసం నియమించినట్లు చెప్పారు. వాణిజ్య మరియు పారిశ్రామిక ఎల్పిజి వినియోగదారులు ముందుగా ఓఎంసీ వద్ద నమోదు చేసుకోవడం, అలాగే సంబంధిత సిటీ గ్యాస్ సంస్థ వద్ద పిఎన్జి కోసం దరఖాస్తు చేయడం తప్పనిసరి అని కలెక్టర్ స్పష్టం చేశారు. పిఎన్జి కి మారేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటేనే 50 శాతం వరకు వాణిజ్య ఎల్పిజి కేటాయింపుకు అర్హత ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి పోలీసు శాఖతో సహా అన్ని సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ కోరారు. జిల్లాలో గ్యాస్ సరఫరా వ్యవస్థను బలోపేతం చేసి, భవిష్యత్తులో ఇంధన కొరత సమస్యలను నివారించడం ఈ చర్యల ప్రధాన లక్ష్యమని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ మేనేజర్ వంశీకృష్ణ మాట్లాడుతూ, మెగా సిటీ గ్యాస్ ప్రాజెక్టు వలిగొండ నుండి నార్కట్‌పల్లి వరకు విస్తరించి ఉందని తెలిపారు. ప్రతి మూడు కిలోమీటర్లకు ఒక ట్యాంక్ పాయింట్ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ప్రభుత్వ నిర్ణయం ప్రకారం గ్యాస్ పైప్‌లైన్‌లను ఇంటింటికి అందించే విధంగా వేగంగా పనులు జరుగుతున్నాయని పేర్కొన్నారు. నార్కట్‌పల్లి నుండి నల్గొండ వరకు పైప్‌లైన్ ద్వారా 5 గ్రామాలను కలుపుతూ టాప్ అప్ పాయింట్స్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఇంటి సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా నిరంతరంగా గ్యాస్ అందించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని స్పష్టం చేశారు. ఈ సమీక్ష సమావేశానికి రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్,ఎ ఎస్పీ రమేష్, పౌరసరపాల శాఖ అధికారి వెంకటేష్ , జిల్లా పరిశ్రమల మేనేజర్ సతీష్ ఆర్ అండ్ బి ఈ ఈ శ్రీధర్ రెడ్డి పంచాయతీరాజ్ అధికారి శేఖర్ రెడ్డి. మున్సిపల్ కమిషనర్ శరత్చంద్ర సంబంధించిన అధికారులు హజారయ్యారు.



# తాటికొల్‌లో ఉపాధి హామీ పనులపై అధికారుల మెరుపు తనిఖీ

## నాణ్యత లేని పనులు నిలిపివేయాలని ఆదేశం

**అక్షరకలం దేవరకొండ**

దేవరకొండ మండలంలోని తాటికొల్ గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధుల వినియోగంలో జరుగుతున్న అక్రమాలపై గ్రామస్తులు మరియు వివిధ పార్టీల నాయకులు గళమెత్తారు. ఈ మేరకు బీఆర్ఎస్ నాయకులు బొడ్డు గోపాల్ గౌడ్, బీజేపీ నాయకులు పబ్బు సైదులు గౌడ్, సయ్యద్ తదితరులు అధికారులకు ఫిర్యాదు చేయడంతో క్వాలిటీ అండ్ కంట్రోల్ అధికారులు వెంటనే స్పందించి గ్రామంలో పర్యటించారు.ఫిర్యాదుదారుల సమక్షంలోనే అధికారులు క్షేత్రస్థాయిలో పనులను పరిశీలించారు. ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు పాటించడం లేదని గుర్తించిన అధికారులు, ఆ పనిని వెంటనే నిలిపివేయాలని ఆదేశించారు. వీఓ (ఎూ) బిల్డింగ్ మరియు ప్రహరీ గోడల నిర్మాణాలపై పూర్తిస్థాయి నివేదికను జిల్లా కలెక్టర్‌కు అందజేస్తామని ఈ సందర్భంగా అధికారులు వెల్లడించారు.





ప్రభుత్వ సొమ్ము దుర్వినియోగం కానివ్వం: బొడ్డు గోపాల్ గౌడ్

ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు బొడ్డు గోపాల్ గౌడ్ మాట్లాడుతూ అధికారులకు పలు సూచనలు చేశారు. ఆయన మాటల్లోనే.."గ్రామ అభివృద్ధి కోసం ప్రభుత్వం కేటాయించిన నిధులను కొంతమంది ఇష్టారాజ్యంగా వాడుకుంటున్నారు. ప్రభుత్వ పాఠశాల కాంపౌండ్ వాల్ నిర్మాణంలో కనీస నాణ్యత లేదు. సిమెంట్ పాలు తక్కువగా వాడటమే కాకుండా, నాసిరకం మెటీరియల్‌తో గోడలు కడుతున్నారు. ఇలాంటి పనుల వల్ల ప్రభుత్వ నిధులు వృథా కావడమే తప్ప ప్రజలకు ఎలాంటి ఉపయోగం ఉండదు.అధికారులు ఇప్పటికైనా స్పందించి నాణ్యత లేని పనులను నిలిపివేయడం శుభపరిణామం. వి ఓ బిల్డింగ్ విషయంలో కూడా పారదర్శకమైన విచారణ జరగాలి. తప్పు చేసిన వారు ఎంతటి వారైనా వదిలిపెట్టకూడదు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకునే వరకు మేము పోరాటం ఆపం."ఈ కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ నాయకులు పబ్బు సైదులు గౌడ్, సయ్యద్, ఇతర గ్రామస్తులు మాట్లాడుతూ.. పనుల్లో పారదర్శకత ఉండాలని డిమాండ్ చేశారు. అధికారులు స్పందిస్తూ.. ప్రతి పైసాకు లెక్క ఉంటుందని, తనిఖీ నివేదిక ఆధారంగా కలెక్టర్ గారు చర్యలు తీసుకుంటారని స్పష్టం చేశారు.

# మార్కెట్ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన వేముల వీరేశం

## చిట్యాల మార్కెట్ అభివృద్ధికి రూ. 1.65 కోట్లు మంజూరు
## పాల్గొన్న తెలంగాణ డైలీ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి

**అక్షర కలం : చిట్యాల**

నల్గొండ జిల్లా నకిరేకల్ నియోజకవర్గ పరిధిలోని చిట్యాల పట్టణ మార్కెట్ యార్డును సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రభుత్వ విప్, నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం అన్నారు గురువారం నాడు మార్కెట్ యార్డులో రూ. 1.65 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న నూతన నిర్మాణ పనులకు ఆయన భూమి పూజ చేసి, శంకుస్థాపన చేశారు. ?మార్కెట్ యార్డులో మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా ప్రభుత్వం భారీగా నిధులు మంజూరు చేసింది. రూ. 1.00 కోటి రూపాయలు ,?సీసీ రోడ్ల నిర్మాణంకోసం. 65 లక్షలు రూపాయలు మొత్తం 1.65 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ కీలక ప్రకటన చేశారు. గత కొన్నేళ్లుగా చిట్యాల మండలంలోని 11 గ్రామాలు చౌటుప్పల్ మార్కెట్ పరిధిలో ఉండటం వల్ల రైతులు ఇబ్బందులు పడేవారని గుర్తు చేశారు. రైతుల సౌకర్యార్థం ఆ గ్రామాలను తిరిగి చిట్యాల మార్కెట్‌లో విలీనం చేస్తూ ప్రభుత్వం అధికారికంగా జీవో జారీ చేసిందని ఆయన వెల్లడించారు. ఇది స్థానిక రైతులకు పెద్ద ఊరటనిచ్చే అంశమని పేర్కొన్నారు. చిట్యాల మండలంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఇప్పటికే ప్రారంభించాం.అని రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. కొనుగోలు ప్రక్రియలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డైరీ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి, తహసీల్దార్ విజయ్ కుమార్, ఎంపీడీవో ఎస్.పి. జయలక్ష్మి, మార్కెట్ చైర్మన్ నర్రా వినోద్ మోహన్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ పందిరి గీత-రమేష్, మాజీ మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, వైస్ చైర్మన్ గుండెబోయిన శ్రీలక్ష్మి సైదులు, కౌన్సిలర్లు, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కాటం వెంకటేశం, మార్కెట్ డైరెక్టర్ కోనేటి యాదగిరి, నాయకులు పల్లపు బుద్ధుడు, జనగామ రవీందర్ తదితర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



అక్షర కలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

# సర్కారు బడికి అండగా "రాజన్న" భరోసా

## ప్రతిభావంతులైన విద్యార్థులకు భారీ నగదు ప్రోత్సాహకాలు

అక్షరకలం చౌటుప్పల్

బడి గుడితో సమానం.. గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేసుకోవాల్సిన బాధ్యత ప్రతి గ్రామస్తుడిపై ఉందని మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి పిలుపునిచ్చారు. మునుగోడు మండలం పులిపలుపుల గ్రామంలో జరిగిన ప్రభుత్వ పాఠశాల వార్షికోత్సవ వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యా రంగంపై తనకున్న మక్కువను, నియోజకవర్గ అభివృద్ధిపై తన విజన్‌ను విద్యార్థులు, తల్లిదండ్రులతో పంచుకున్నారు. పభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం నింపడానికి రాజ్ గోపాల్ రెడ్డి భారీ ప్రోత్సాహకాలను ప్రకటించారు. 10వ తరగతిలో మొదటి మూడు స్థానాల్లో నిలిచిన వారికి వరుసగా 15 వేలు, 10 వేలు, 7.5 వేల రూపాయలు అందజేశారు. విద్యా సంవత్సరం నుండి ఈ మొత్తాన్ని భారీగా పెంచుతూ.. ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించిన విద్యార్థులకు వరుసగా 25 వేలు, 15 వేలు, 10 వేల రూపాయల నగదు ప్రోత్సాహకం అందిస్తామని ప్రకటించారు. ప్రపంచంలో అత్యున్నత స్థాయికి ఎదిగిన వారందరూ ప్రభుత్వ బడుల్లో చదువుకున్న వారే. మా అమ్మ కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ద్వారా పేద విద్యార్థులకు, నిరుపేదలకు నా తుదిశ్వాస వరకు ఆర్థిక






సాయం అందిస్తూనే ఉంటానని ఎమ్మెల్యే తెలిపారు.

### నాడు నిర్లక్ష్యం - నేడు ప్రగతి....

పాఠశాల వేడుకల వేదికగా గత ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ, ప్రస్తుత ప్రభుత్వ అభివృద్ధి పనులను ఆయన వివరించారు. వైఎస్సార్ హయాంలో కోమటిరెడ్డి వెంకటరెడ్డి



పోరాడి తెచ్చిన ఉదయ సముద్రం (బ్రాహ్మణ వెల్లెంల) ప్రాజెక్టును గత బిఆర్ఎస్ ప్రభుత్వం 10 ఏళ్లపాటు నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే పెండింగ్ పనులను పూర్తి చేసి, సీఎం రేవంత్ రెడ్డి ద్వారా పంపులను ప్రారంభించామని గుర్తు చేశారు. డిండి పథకం కింద 2 లక్షల ఎకరాలకు నీరందించేందుకు 1800 కోట్ల రూపాయలతో ఏదుల రిజర్వాయర్ నుండి నీటి తరలింపు పనులు మొదలుపెట్టామన్నారు. నియోజకవర్గంలో లో-వోల్టేజీ సమస్య లేకుండా చేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. స్వాతంత్రం వచ్చినప్పటి నుండి 31 సబ్ స్టేషన్లు ఉంటే, కేవలం ఈ రెండు ఏళ్లలోనే 24 కొత్త సబ్ స్టేషన్లను మంజూరు చేయించినట్లు తెలిపారు.

### రాజకీయాల కంటే అభివృద్ధే ముఖ్యం...

రాజకీయ ప్రత్యర్థుల విమర్శలపై స్పందిస్తూ.. రాజకీయాలు ఎన్నికలప్పుడే ఉండాలి, మిగతా సమయమంతా అభివృద్ధిపైనే దృష్టి పెట్టాలి. మునుగోడు అభివృద్ధి కోసం నేను నిస్వార్థంగా, నిజాయితీగా పనిచేస్తున్నానని స్పష్టం చేశారు. తెలంగాణ విద్యా వ్యవస్థలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకువస్తున్న మార్పులకు తన పూర్తి మద్దతు ఉంటుందని ఈ సందర్భంగా ఆయన పునరుద్ఘాటించారు.

## అంగన్వాడీ టీచర్లకు స్మార్ట్ ఫోన్ల పంపిణీ

### డిజిటల్ బాటలో ఐసిడిఎస్ సేవలు



అక్షర కలం : నకిరేకల్ నియోజకవర్గం

చిన్నారుల ఆరోగ్యం, గర్భిణుల సంరక్షణలో కీలక పాత్ర పోషిస్తున్న అంగన్వాడీ టీచర్ల సేవలను మరింత వేగవంతం చేసేందుకు ప్రభుత్వం సాంకేతికతను అందిస్తోంది. ఇందులో భాగంగా నకిరేకల్ పట్టణంలోని గీతా మందిర ఫంక్షన్ హాల్‌లో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో, ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అంగన్వాడీ టీచర్లకు స్మార్ట్ ఫోన్లను అందజేశారు. ?ఈ సందర్భంగా చిట్యాల మండలానికి చెందిన అంగన్వాడీ టీచర్లు ఎమ్మెల్యే వేముల వీరేశం పూలగుచ్ఛాలతో సాదరంగా ఆహ్వానించి, శాలువాతో ఘనంగా సన్మానించారు. తమ విధుల్లో ఎదురవుతున్న ఇబ్బందులను గుర్తించి, డిజిటల్ సాధనాలను అందించడంలో చొరవ చూపినందుకు వారు కృతజ్ఞతలు తెలిపారు.?ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల పనితీరును మెరుగుపరచడానికి, డేటా నమోదును సులభతరం చేయడానికి స్మార్ట్ ఫోన్లు ఎంతగానో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. అంగన్వాడి టీచర్లు పడుతున్న శ్రమను ప్రభుత్వం గుర్తించిందని అన్నారు. ?ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ అధికారులు మరియు సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రెండవ రోజుకు చేరుకున్న విద్యుత్ ఆర్టిజన్ కార్మికుల సమ్మె

యాదాద్రి భువనగిరి అక్షర కలం



విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న ఆర్టిజన్ కార్మికులు, పీసు రేటు, అన్మాండ్, సొసైటీ, హమాలీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం చేస్తున్న సమ్మె గురువారం రెండవ రోజుకు చేరుకుంది. టి జి ఎస్ పీ డి సి ఎల్ (౧+ఞ్రాణజూ) కంపనీ నాయకులు బొక్క పాండరిరెడ్డి అధ్వర్యంలో భువనగిరి డివిజన్ పరిధిలోని ట్రాన్స్ కో డిస్కం , బిసి రేటు కార్మికులు ఎస్పి యం కార్మికులు పూర్తిస్థాయిలో రెండవ రోజు సమ్మెలో పాల్గొన్నారు. సమ్మె లో భువనగిరి డివిజన్ చైర్మన్ ఇంజ మహేష్, కో చైర్మన్ మల్లేష్, కో చైర్మన్ ఈదయ్య, బాలకృష్ణ , సంయుక్త కార్యదర్శి భాస్కర్, శోభన్ బాబు, బింగి శ్రీకాంత్ గౌడ్, మల్లేష్, పి ఏ ఏ వాసు, విజయలక్ష్మి, చోల్లేటి సోమేశ్, తదితర కార్మిక సంఘ నాయకులు సమ్మె లో పాల్గొన్నారు.

## సి.ఇ.సి గ్రూపును తొలగించొద్దు: డా. చింతపల్లి శ్రీనివాస్ గౌడ్



అక్షరకలం దేవరకొండ

దేవరకొండ బాలుర, కొండమల్లేపల్లి బాలికల మహాత్మా జ్యోతిబా పూలే గురుకుల పాఠశాలల నుంచి సి.ఇ.సి (జజుజ) గ్రూపును ఇతర ప్రాంతాలకు మార్చవద్దని సామాజికవేత్త, బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు. గురువారం దేవరకొండలో జరిగిన జాతీయ బిసి సంక్షేమ సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు.రాష్ట్రవ్యాప్తంగా 83 గురుకులాల్లో సి.ఇ.సి గ్రూపులను తొలగించడం సరికాదని, దీనివల్ల స్థానిక విద్యార్థులు మానసిక ఆందోళనకు గురవుతున్నారని పేర్కొన్నారు. విద్యార్థుల తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు ఈ విషయాన్ని ఎంపీ ఆర్. కృష్ణయ్య దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. మారుమూల ప్రాంత విద్యార్థులకు అన్యాయం జరిగితే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రెడ్డి కోటేశ్వరరావు, పున్న వెంకటేష్, పిరికేటి శ్రీనివాస్ చారి, భిక్షమయ్య తదితరులు పాల్గొన్నారు.

### ఎస్పీఎఫ్ ఆధ్వర్యంలో చలివేంద్రం...

అక్షర కలం నాగార్జునసాగర్/ నందికొండ



నాగార్జునసాగర్,ఏప్రిల్, 9 :నందికొండ మున్సిపాలిటీ నాగార్జునసాగర్ లో ఎస్ పి ఎఫ్ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని గురువారం జెన్కో ఎస్ ఈ రఘురాం ప్రారంభించారు. నాగార్జునసాగర్ పైలాన్ కాలనీలోని జెన్కో చీఫ్ ఇంజనీర్ కార్యాలయం పక్కన నాగార్జునసాగర్ ప్రాజెక్టు ప్రత్యేక భద్రత దళం, జెన్కో ప్రత్యేక భద్రత దళం ఆధ్వర్యంలో ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జెన్కో ఎస్. ఈ రఘురాం మాట్లాడుతూ నాగార్జునసాగర్ కు చెందిన నాగార్జునసాగర్ డ్యాం,జెన్కో ప్రత్యేక భద్రతా దళాలు ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం, స్వచ్ఛభారత్ మొదలగు కార్యక్రమాలను నిర్వహించి ఎస్ పి ఎఫ్ డైరెక్టర్ జనరల్ స్వాతి లక్రా, జోన్ డిఐజి మాధవరావులచే ప్రశంసలు అందుకుంటున్నారని అన్నారు. వేసవికాలంలో ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ఎస్ పి ఎఫ్ దళాలు చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ పి ఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ విజయభాస్కరరావు, సాగర్ డ్యాం ఆర్.ఐ.శ్రీనివాసరావు, జన్కో ఆర్.ఐ.ప్రతాప్ నాయుడు, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కరెన్సీ చెస్ట్ సిబ్బంది, ఎస్పీఎఫ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నర్రా రాఘవరెడ్డి స్ఫూర్తితో ఉద్యమించాలి

అక్షరకలం నల్గొండ

ఆదర్శ ప్రజా నాయకులు, నకిరేకల్ మాజీ శాసనసభ్యులు నర్రా రాఘవరెడ్డి స్ఫూర్తితో ప్రజా సమస్యలు పరిష్కారమయ్యే వరకు పోరాటాలు చేయాలని పార్టీ శ్రేణులకు సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం నాడు నల్లగొండలోని దొడ్డి కొమరయ్య భవన్లో అమరజీవి నర్రా రాఘవరెడ్డి 11వ వర్ధంతి సభను నిర్వహించారు. ఈ సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయడంలో గోరంగా వైఫల్యం చెందారని, కేంద్ర ప్రభుత్వం ప్రజలపై విపరీతమైన బారాలను మోపిందని ఆందోళన వ్యక్తం చేశారు. నేటి పాలకులు చట్టసభలలో ప్రజా సమస్యలను చర్చించకుండా వ్యక్తిగత దూషణలకు పాల్పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కేరళ రాష్ట్రంలో ఎల్డిఎఫ్ కు వ్యతిరేకంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి పైన వామపక్ష ప్రభుత్వం పైన యతిప్రాస కోసం చేసే విమర్శలను తప్పుపట్టారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యం చెందిందన్నారు. కేరళ రాష్ట్రంలో పేదరికం లేని రాష్ట్రంగా అభివృద్ధి చేసిన ఘనత వామపక్ష ప్రభుత్వానికే తక్కుతుందన్నారు. బడే బాయ్, చోటా బాయ్ మోడీ, రేవంత్ రెడ్డిలు ఇద్దరు కమ్యూనిస్టుల పైన విమర్శలు చేయడాన్ని కేరళం రాష్ట్ర ప్రజలు సహించరన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా సమస్యల పరిష్కరించకుండా కాలయాపన చేస్తున్నారని, రేషన్ కార్డులు, అన్ని రకాల పెన్షన్లు, ఇండ్లు ఇండ్ల స్థలాలు ఎప్పటి వరకు ఇస్తారని రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కొత్త రేషన్




కార్డులు వెంటనే ఇస్తున్న సన్న బియ్యంతో పాటు నిత్యవసర సరుకులను కూడా ఇవ్వాలన్నారు. రబీ సీజన్లో ధాన్యం కొనుగోలును వెంట వెంటనే చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఫ్లోరైడ్ విముక్తి పోరాటంలో మరియు ఎస్ఎల్బీసీ సొరంగంకై సాగిన పోరాటంలో నర్రా రాఘవ రెడ్డి ప్రముఖుడని అన్నారు. చట్టసభలలో ఇప్పుడు జరుగుతున్న చర్చలు లాగా ఆరోజు లో లేవని అన్నారు. మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టీ రామారావు గారు కొన్ని ప్రత్యేక నిర్ణయాలు తీసుకున్నప్పుడు నిర్భయంగా ఆ నిర్ణయాలను వెంటనే ఉపసంహరించుకోవాలని రాఘవరెడ్డి గారు కోరారు. నల్లగొండ జిల్లా ఫ్లోరైడ్ విముక్తి చేయాలనే తపనతోనే ఎస్ఎల్బీసీ సొరంగం అయితే ఆలస్యం అవుతుందని నార్ల తాతారావు గారిని వెంటబెట్టుకుని ఎన్టీ రామారావు దగ్గరికి తీసుకెళ్లి లిఫ్ట్ ద్వారా పూర్తి చేయాలని సూచించారు అందుకు అనుగుణంగానే నేటి ఎస్ఎల్బీసీ లిఫ్ట్ స్కీమ్ అని చెప్పారు. ఏ విషయాన్నైనా కులంకూషంగా చర్చించి పరిష్కరించే వారిని చెప్పారు. ప్రజా ప్రతినిధి అంటే నర్రా రాఘవరెడ్డి లాగా నిబద్ధత కలిగి ప్రజల్లో మమేకమై ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని, మాటలు చెప్పకుండా కాలయాపన చేయకుండా ప్రజలకు పనిచేసే విధంగా ఉండాలని అన్నారు. తన జీవితమంతా పోరాటాలతో సమస్యలతో కూడుకున్నప్పటికీ వడిదొడ్కు లేకుండా నమ్ముకున్న ఆశయం కోసం తుద కంట వరకు నిలబడ్డారని చెప్పారు. ఆయన అధికారులతో చర్చించేటప్పుడు తెలుగు భాషలోనే మాట్లాడేవారని, అధికారులతో కూడా మాతృభాషలోనే ప్రజలకు సమాధానం చెప్పాలని చెప్పే వారని చెప్పారు. సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నారి ఐలయ్య మాట్లాడుతూ నకిరేకల్ నియోజకవర్గంలో ప్రతి పెద్ద ఊర్లో హైస్కూలు నిర్మాణం చేయించారని, మంచినీటి సమస్య, ఆరోగ్య సమస్యలు లేకుండా చూశారని చెప్పారు. ఆరోగ్య సమస్యలతో నాయకత్వం గాని, ప్రజలు అనారోగ్యానికి గురి అయినప్పుడు స్వయంగా వెంటబెట్టుకొని వైద్యం చేయించే వారిని గుర్తు చేశారు. ప్రజా సమస్యలను తన సమస్యగా అనుకొని వారి సమస్యను వెంటనే పరిష్కరించిన మహనీయుడు నర్రా రాఘవరెడ్డి గారని అన్నారు. అమరజీవి నర్రా రాఘవరెడ్డి పేరుతో షుగర్ బిపి ఫిట్స్ పక్షవాతం రోగులకు మందులు ఇస్తున్నామని చెప్పారు. ఇట్టి సేవలను ప్రజలు వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు పాలడుగు నాగార్జున, సయ్యద్ హాషం, చిన్నపాక లక్ష్మీనారాయణ, పాలడుగు ప్రభావతి, ఎండి. సలీం, నర్సిరెడ్డి, పి. వరలక్ష్మి, దండెంపల్లి సత్తయ్య, బాణాల పరిపూర్ణచారి, తుమ్మల పద్మ, అవుట రవీందర్, గాదె నరసింహ, బొల్లు రవీందర్, కండె యాదగిరి, పుష్పలత, కత్తుల యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జల జీవన్ మిషన్ జల మహోత్సవం..

### ముఖ్యఅతిథిగా హాజరైన పెనుపాక ఎమ్మెల్యే పాయ వెంకటేశ్వర్లు..

అక్షర కలం/ పినపాక.

పినపాక మండలంలోని భూపాల పట్నం గ్రామపంచాయతీలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జల జీవన్ మిషన్ జల మహోత్సవం కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ప్రతి ఇంటికి శుద్ధమైన త్రాగునీరు అందించే లక్ష్యంతో హర్ ఘర్ జల్ భావనను ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు గ్రామంలో మిషన్ భగీరథ నల్ల ప్రారంభించి ప్రతి ఇంటికి సురక్షితమైన త్రాగునీరు అందేలా చర్యలు చేపట్టారు. అనంతరం గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన గ్రౌండ్ వాటర్, ఆర్ వో వాటర్, మిషన్ భగీరథ నీటి నాణ్యతను పరిశీలించి, టీడీఎస్ పరీక్ష ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. శుద్ధమైన త్రాగునీరు ప్రజల ఆరోగ్యానికి అత్యంత అవసరమని, ప్రభుత్వం అందిస్తున్న ఈ సౌకర్యాన్ని ప్రతి కుటుంబం సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సూచించారు. అలాగే నీటి సంరక్షణ, సరైన వినియోగంపై ప్రజలకు వివరణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎం పి ఓ శ్రీనివాస్




రావు, ఎంపీపీ ఓ వెంకటేశ్వర్లు, ఆర్డబ్ల్యూఎస్ అధికారులు ఏఈ ప్రవీణ్ (ఇన్‌ఫ్రా), ఏ ఈ లక్ష్మీ, గ్రిడ్ ఏఈ మహీంద్రా, ఆర్ ఐ శ్యామ్ సుందర్, మండల అధ్యక్షులు గోడిశాల రామనాథం, ముఖ్య నాయకులు, సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## 129 మందికి కోటి 29 లక్షల,15వేల కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేసిన ఇల్లెందు శాసనసభ్యులు కోరం కనుకయ్య.

అక్షర కలం / ఇల్లందు.

మొన్న బడుగు బలహీన వర్గాల ప్రజలను ఆదుకునే నిమిత్తం తక్షణ వైద్య నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా( సిఎంఆర్ఎఫ్) 103 మందికి సుమారు 34 లక్షల చెక్కులను అందించగా నేడు గురువారం ప్రభుత్వ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ రాజ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వన మేనమామ కట్నంగా షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు 129 మంది నిరుపేద కుటుంబ లబ్ధిదారులకు కోటి 29 లక్షల 14వేల ,964 రూపాయల చెక్కులను ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు కోరం కనకయ్య మాట్లాడుతూ ఈ కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలకు అండగా ఉంటుందని ఇది మహిళా ప్రభుత్వమని ప్రజలు



ఆశీర్వదించి అధికారంలోకి తీసుకువచ్చిన ప్రజలకు మహిళలకు ఎన్నో సంక్షేమ పథకాలను అందించిందని రానున్న కాలంలో ఎన్నికలలో హామీ ఇచ్చిన మేరకు మరిన్ని పథకాలను అమలు చేయబోతున్నామని ఆయన తెలిపారు. ఇప్పటికే ఇందిరమ్మ ఇండ్ల విషయంలో రాజీ పడకుండా నిరుపేదల అర్హులైన మహిళలందరికీ ఇందిరమ్మ ఇళ్ళను మంజూరు చేసామని, చాలామంది గృహప్రవేశాలు సైతం చేసుకున్నారని మిగిలిన వారు త్వరితగతిన ఇళ్లను పూర్తిచేసుకుని గృహప్రవేశాలు చేసుకోవాలని కోరారు.

# నిరంతర ప్రజా పోరాటాలకు ప్రతీక సిఆర్

-వర్ధంతి సభలో బాగం



**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

ఖమ్మం : భారతదేశంలో నిరంతర ప్రజా పోరాటాలకు ప్రతీకగా సిపిఐ అగ్రనేత చంద్ర రాజేశ్వరరావు (సిఆర్) నిలిచారని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు తెలిపారు. జమీందారి కుటుంబంలో జన్మించి ఉన్నత విద్యను అభ్యసించి తుదిశ్వాస వరకు పేదల పక్షాన పోరాడిన యోధుడన్నారు. చంద్ర రాజేశ్వరరావు వర్ధంతిని పురస్కరించుకుని గురువారం స్థానిక గిరిప్రసాద్ భవన్ లో ఆయన చిత్ర పటానికి -పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా హేమంతరావు మాట్లాడుతూ రెండున్నర దశాబ్దాల పాటు సిపిఐ జాతీయ కార్యదర్శిగా పనిచేసిన సిఆర్ చారిత్రాత్మక ౧ పోరాటాలకు నేతృత్వం వహించారన్నారు. పోరాటాల ఫలితంగా దేశ వ్యాప్తంగా లక్షల ఎకరాల భూమి పేదలకు దక్కిందన్నారు. ఇప్పుడు పాలకులు కేవలం కార్పొరేట్ల గురించి, సంపన్న వర్గాల గురించి మాత్రమే ఆలోచిస్తున్నాయని అందుకే ప్రపంచలో నాల్గవ రాజకీయ ఆర్థిక వ్యవస్థగా దేశం ఎదిగిందని చెబుతున్న దారిద్ర్య రేఖకు దిగువన బతుకుతున్న వారి సంఖ్య అదే రీతిలో పెరుగుతుందన్నారు. ఒక పక్క మతోన్మాదం, మరో పక్క పెరిగిన ఆర్థిక అసమానతలు దేశ భవిష్యత్తుకు గొడ్డలి పెట్టుగా మారాయని హేమంతరావు తెలిపారు. ప్రజల పక్షాన సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని ప్రజా -సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పార్టీ కార్యాచరణ ఉండాలని హేమంతరావు సూచించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్, సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు శింగు నర్సింహారావు, పోటు కళావతి, తాటి వెంకటేశ్వరరావు, రావి శివరామకృష్ణ, సిహెచ్ సీతామహాలక్ష్మి, మేకల శ్రీనివాసరావు, జిల్లా సమితి సభ్యులు గాదె లక్ష్మి నారాయణ, శ్రీనివాస్, తాటి నిర్మల, ఇటికాల రామకృష్ణ, ఎస్కె సైదా, జ్వాలా నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల అభివృద్ధి లక్ష్యంగా సాగునీటి వనరుల విస్తరణకు కట్టుబడి ఉన్నాం..... డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

**అక్షర కలం/ ఖమ్మం/ఎర్రుపాలెం,**

రైతుల అభివృద్ధి లక్ష్యంగా సాగునీటి వనరుల విస్తరణకు కట్టుబడి ఉన్నామని రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ప్రణాళిక, ఇంధన శాఖల మంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క అన్నారు.డిప్యూటీ సి.ఎం. మల్లు భట్టి విక్రమార్క గురువారం ఎర్రుపాలెం మండలం భీమవరం గ్రామంలో రూ. 36 కోట్ల 50 లక్షల వ్యయంతో 4200 ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందించే కట్టలేరు ఆనకట్ట, కాలువల ఆధునీకరణ పనులకు, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా డిప్యూటీ సి.ఎం. మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ ఈ ప్రాంత రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను దృష్టిలో ఉంచుకొని, కట్టలేరు ప్రాజెక్టు కాల క్రమేణా కాలువలు దెబ్బతినడం వల్ల రైతులకు నీరు సక్రమంగా చేరడం లేదని, చివరి రైతు వరకు నీరు అందించేందుకు ఆధునీకరణ పనులు చేపట్టినట్లు చెప్పారు.కట్టలేరు, వైరా నది, మున్నేరు మూడు నదుల నీటి ప్రవాహాలు ఉన్నప్పటికీ వాటిని సక్రమంగా వినియోగించలేకపోయామని పేర్కొన్నారు. తెలంగాణ ఏర్పడిన తరువాత గత ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టు పైనే దృష్టి పెట్టి ఈ ప్రాంత సమస్యలను పట్టించు కోలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత కట్టలేరు కాలువల లైనింగ్ పనులకు 36.50 కోట్లు మంజూరు చేసి చివరి రైతు వరకు నీరు చేరేలా చర్యలు చేపట్టినట్లు తెలిపారు.ఎర్రుపాలెం ప్రాంతంలో నాగార్జునసాగర్ ప్రాజెక్టు (చీరా) క్రింద కూడా సాగు ఉన్నప్పటికీ జోన్-3లో నీరు సరిగ్గా అందడం లేదని, లిఫ్ట్ ఇరిగేషన్ ప్రతిపాదించినా గత ప్రభుత్వం దానిని నిర్లక్ష్యం చేసిందన్నారు. సీతారామ ప్రాజెక్టుకు ప్రాధాన్యం ఇవ్వకపోవడం వల్ల ప్రాంతం నష్టపోయిందని తెలిపారు. జవహార్ లింక్ కాలువతో గోదావరి నీటిని ఎన్ఎస్పీతో అనుసంధానం చేసామని చెప్పారు. నీటి



సమస్యలకు శాశ్వత పరిష్కారం కోసం కాలువల ఆధునీకరణను కూడా కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిందన్నారు. వ్యవసాయ అభివృద్ధితో పాటు పరిశ్రమల ఏర్పాటును ప్రోత్సహించి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. విద్యార్థుల కోసం రెసిడెన్షియల్ పాఠశాలలు ఏర్పాటు చేయడంతో పాటు డైట్ ఛార్జీలు



పెంచినట్లు తెలిపారు. ఎర్రుపాలెంను మోడల్ మండలంగా అభివృద్ధి చేస్తామని తెలిపారు.రాబోయే జూన్ 2 నుంచి రాష్ట్రంలోని 1.15 కోట్ల కుటుంబాలకు ఇందిరమ్మ భీమా అమలు చేస్తామని, ఫైన్ రైస్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, కొత్త రేషన్ కార్డులు, పెన్షన్లు అందిస్తున్నామని తెలిపారు. టెక్నికల్ విద్యను అభివృద్ధి చేయడంతో పాటు ఏటిసి కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. రూ. 500 గ్యాస్ సిలిండర్ పథకం అమలు చేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో బ్రేక్‌ఫాస్ట్, పాలు, జావ అందించే కార్యక్రమాన్ని ప్రారంభిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, రాష్ట్ర హస్తకళాల అభివృద్ధి సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ, ఇర్రిగేషన్ ఎస్ఇ వాసంతి, ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి ఖమ్మం జిల్లా రైల్వే సమస్యలపై ఎంపీ రఘురాం రెడ్డి ప్రత్యేక చొరవ

ఢిల్లీలో కీలక భేటీ..

డోర్నకల్- మిర్యాలగూడ, డోర్నకల్ - గద్వాల రైల్వే లైన్ల అలైన్మెంట్ మార్చాలి

ప్రత్యామ్నాయంగా వెన్నారం, కురవి, అబ్బాయి పాలెం, మరిపెడ, మోతె మీదుగా ఏర్పాటు చేయండి

కొత్తగూడెం రైల్వే స్టేషన్ ఎదుట రహదారి విస్తరణకు భూ మార్పిడి చేపట్టండి

ఢిల్లీలో కేంద్ర రైల్వే మంత్రిత్వ శాఖ ఈడీని కోరిన రామసహాయం

రైల్వే నుంచి సానుకూల స్పందనతో.. త్వరలోనే పెండింగ్





## పనులకు మోక్షం

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి :**

ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో పెండింగ్‌లో ఉన్న రైల్వే సమస్యలపై ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారు. గతంలో కేంద్ర రైల్వే మంత్రి అశ్వనీ వైష్ణవ్, రైల్వే బోర్డ్ చైర్మన్, సికింద్రాబాద్ రైల్వే జీఎంలను కలిసిన విషయం విదితమే. ఈ క్రమంలో తాజాగా గురువారం ఢిల్లీలో కేంద్ర రైల్వే మంత్రిత్వ శాఖ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (ఈడీ) వికాస్ కుమార్ జైన్ ను కలిసి కీలక సమస్యలను వివరించారు. కొత్త రైల్వే లైన్లు, స్టేషన్ల అభివృద్ధి, ప్రయాణికుల సౌకర్యాల పెంపుపై త్వరితగతిన నిర్ణయాలు తీసుకోవాలని కోరారు. సమస్యల పరిష్కారానికి సానుకూల స్పందన లభించిందని ఎంపీ తెలిపారు.

### ప్రత్యామ్నాయ రైల్వే లైన్లు చేపట్టాల్సిందే..

పాలేరు నియోజకవర్గంలోని అన్ని మండలాల మీదుగా వెళ్ళనున్న డోర్నకల్ - మిర్యాలగూడ, డోర్నకల్ - గద్వాల రీ అలైన్మెంట్ల కోసం గతంలో పలు విజ్ఞాపనలు చేశామని, రైల్వే అధికారులు సర్వే కూడా పూర్తి చేశారని గుర్తు చేశారు. సానుకూల స్పందన నేపథ్యంలో ప్రత్యామ్నాయంగా వెన్నారం, కురవి, అబ్బాయిపాలెం, మరిపెడ, మోతె మీదుగా రైల్వే లైన్ ఏర్పాటు చేయాల్సిందిగా విన్నవించారు. ఇందుకోసం వేగవంతంగా చర్యలు తీసుకోవాల్సిందిగా కోరారు.

### భద్రాచలం రోడ్ (కొత్తగూడెం) రైల్వే స్టేషన్ నుంచి న్యూ గొల్లగూడెం మీదుగా జాతీయ రహదారి అంశం ప్రస్తావన, భూ మార్పిడి పై విన్నపం

రోడ్డు విస్తరణకు కొత్తగూడెం (బీడీసీఆర్) స్టేషన్ వద్ద 4,556 చ.మీ. (5,449 చదరపు గజాలు) రైల్వే భూమి అవసరమని, ఈ భూమికి బదులుగా ఖమ్మం రైల్వే స్టేషన్ వద్ద 9,969.5 చ.మీ. రాష్ట్ర ప్రభుత్వ భూమిని రైల్వేకు ఇచ్చేందుకు సిద్ధమని వివరించారు. ఈ మేరకు ఖమ్మం, భద్రాద్రి జిల్లాల కలెక్టర్ల నుంచి దక్షిణ మధ్య రైల్వేకు 2025, నవం బర్ 14న ప్రతిపాదనలు పంపినట్లు వివరించారు.

# ప్రతి విద్యార్థికి అంతర్జాతీయ స్థాయి విద్య లక్ష్యం....

డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

8వ తరగతి నుంచి 12వ తరగతి వరకు బాలురు, బాలికలకు సైకిళ్ల పంపిణీ

బోనకల్ మండలంలోని 11 పాఠశాలల్లో 777 మంది విద్యార్థులకు లబ్ధి

100 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలల నిర్మాణం -- ప్రతి ఒక్కటి రూ.200 కోట్లతో

119 తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ప్రారంభం -- అల్పాహారం, రవాణా, యూనిఫామ్ సదుపాయాలు

జూన్ 2 నుంచి ప్రభుత్వ పాఠశాలల్లో 20 లక్షల విద్యార్థులకు అల్పాహార పథకం ప్రారంభం

బోనకల్ లో ప్రభుత్వ పాఠశాల విద్యార్థినులకు సైకిళ్లను పంపిణీ చేసిన డిప్యూటీ సీఎం

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి :**

ప్రతి విద్యార్థికి అంతర్జాతీయ స్థాయి విద్య అందించడం ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ప్రణాళిక, ఇంధన శాఖల మంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క అన్నారు.గురువారం బోనకల్ మండలంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితో కలిసి ప్రభుత్వ పాఠశాల విద్యార్థినులకు డిప్యూటీ సీఎం సైకిళ్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ మొదట ఈ సైకిళ్ల పంపిణీని బాలికలకే పరిమితం చేయాలని భావించామని, తర్వాత 8వ తరగతి నుంచి 12వ తరగతి వరకు బాలురకూ ఇవ్వాలని నిర్ణయించామని తెలిపారు. బోనకల్ మండలంలోని 11 పాఠశాలల్లో మొత్తం 777 మంది విద్యార్థులు ఈ పథకం ద్వారా లబ్ధి పొందనున్నారని



ఈ పాఠశాలల్లో ఉపాధ్యాయుల నివాసాలు, మైదానాలు, ప్రయోగశాలలు, గ్రంథాలయాలు, హాస్టళ్లు తదితర అన్ని సదుపాయాలు కల్పిస్తున్నామని అన్నారు.రాబోయే విద్యా సంవత్సరంలో 119 తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ప్రారంభించనున్నామని తెలిపారు. ఈ పాఠశాలల్లో అల్పాహారం, మధ్యాహ్న భోజనం, రవాణా సదుపాయాలు కల్పించనున్నట్లు తెలిపారు. విద్యార్థులకు టై, షూస్, బెల్ట్, యూనిఫామ్ అందజేస్తామని తెలిపారు. వారానికి 3 రోజులు పాలు, 3 రోజులు రాగి జావ అందిస్తామని, నాణ్యమైన విద్యను అందిస్తామని అన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 20



అన్నారు.విద్యార్థులు బాగా చదివితే సమాజానికి ఉపయోగపడతారని, తల్లిదండ్రుల ఆశయాలను నిజం చేయాలని సూచించారు. మానవ వనరుల అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని, పేదరికం కారణంగా ఎవరూ విద్యలో వెనుకబడ కూడదని, ప్రతి విద్యార్థికి ఇంగ్లీష్ మాధ్యమంలో అంతర్జాతీయ ప్రమాణాలతో విద్య అందించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు.విద్యాశాఖ ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో ఉండడంతో ఆయన ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని తెలిపారు. విద్యార్థులు భవిష్యత్ అవసరాలకు తగిన నైపుణ్యాలు సంపాదించుకునేలా తీర్చిదిద్దాలని అన్నారు. గత ప్రభుత్వాలు విద్యపై దృష్టి పెట్టకుండా ప్రజలను దోచుకున్నాయని విమర్శించారు. సర్వే ప్రకారం అభివృద్ధి సాధ్యమయ్యేది విద్య ద్వారానేనని స్పష్టం అయిందన్నారు.ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందించేందుకు 20 నుంచి 25 ఎకరాలలో ఒక్కోటి రూ.200 కోట్ల వ్యయంతో 100 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు నిర్మిస్తున్నామని తెలిపారు.

లక్షల విద్యార్థులకు ఉదయం అల్పాహార పథకాన్ని ప్రారంభించనున్నామని, ఇందుకు అవసరమైన నిధులు బడ్జెట్‌లో కేటాయించామని తెలిపారు. జూన్ 2 నుంచి ఈ పథకం అమల్లోకి వస్తుందని అన్నారు. విద్య ద్వారానే పేదరికాన్ని నిర్మూలించవచ్చని, అక్షరం గొప్ప ఆయుధమని అన్నారు. సమానత్వ సమాజ నిర్మాణానికి విద్య కీలకమని, అన్ని వర్గాల పిల్లలు ఒకే చోట చదివితే ఐక్యత పెరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకుని జీవితంలో ఉన్నత స్థాయికి చేరాలని సూచించారు.జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ డిప్యూటీ సీఎం చేతుల మీదుగా మొత్తం 777 మంది విద్యార్థినులకు సైకిళ్లు పంపిణీ చేయడం ఆనందంగా ఉందని తెలిపారు. పేద విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తమ సౌకర్యాలు అందిస్తోందని పేర్కొన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా పాఠశాలలను నిర్మిస్తున్నామని తెలిపారు.పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించటం ప్రభుత్వ లక్ష్యమని, విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొనకుండా ఉండేందుకు సైకిళ్లు అందిస్తున్నామని అన్నారు. విద్యార్థులు బాగా చదివి గ్రామం, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని, ఉన్నత స్థాయిలకు చేరుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, రాష్ట్ర హస్త కళల అభివృద్ధి సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, విద్యార్థినులు, తదితరులు పాల్గొన్నారు.



## ప్రజాపాలన ఇందిరమ్మ ఇళ్లు ప్రారంభోత్సవం ;

- పేదోడి కలను సాకారం చేస్తున్న ముఖ్యమంత్రి రేవంతన్న సర్కార్ ;



(అక్షర కలం, నారాయణపేట జిల్లా రిపోర్టర్, ఏప్రిల్,09)

మంత్రివర్యులు శ్రీ డాక్టర్ వాకిటి శ్రీహరి ఆదేశాల మేరకు...మక్తల్ నియోజకవర్గం:నర్వ,మరికల్ మండలంలోని జిన్నారం గ్రామంలో లో నూతన ఇందిరమ్మ ఇంటి రిబ్బన్ కటింగ్ చేసిన నర్వ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీసం చెన్నయ్య సాగర్ గారు, మరికల్ మండల కాంగ్రెస్ నాయకులు సూర్య మోహన్ రెడ్డి , ఆత్మకూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కృష్ణారెడ్డి , డిసిసి జనరల్ సెక్రెటరీ నాగన్న, శ్రీనివాస్ రెడ్డి , నర్వ మండల ఉపాధ్యక్షులు శరణప్ప, మండల ప్రధాన కార్యదర్శి నాగన్న వివేక్ వర్ధన్ రెడ్డి ,జిల్లా నాయకులు నంగి మహేశ్వర్ రెడ్డి, గ్రామ అధ్యక్షులు వెంకటేష్ చారి , వాకిటి శ్రీనివాస్, దొబ్బలి ఆంజనేయులు కుర్వ వెంకటేష్, ఈడ్గి వెంకటేష్ ,సాయి చరణ్ ,ఎడివెల్లి బాలస్వామి, బర్ల అశోక్ , మరియు మరికల్ మండల నాయకులు కొందరి హరీష్ , రామకృష్ణారెడ్డి, మరియు కాంగ్రెస్ నాయకులు. ఈ కార్యక్రమంలో నర్వ మరికల్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,వార్డు మెంబర్లు,వివిధ గ్రామాల ప్రజలు పాల్గొనడం జరిగింది.

## బాధితురాలి ఇంటి వద్దకే వెళ్లి ఎఫ్ ఐ ఆర్ నమోదు: ధన్వాడ ఎస్సై వెంకటేష్ గౌడ్

(అక్షర కలం, నారాయణపేట జిల్లా రిపోర్టర్, ఏప్రిల్,09)

ధన్వాడ: ప్రజలకు ఎలాంటి కష్టం వచ్చినా వెంటనే స్పందించి సహాయం చేయడం పోలీస్ శాఖ యొక్క ముఖ్య బాధ్యత అని ధన్వాడ ఎస్సై వెంకటేష్ గౌడ్ తెలిపారు. బాధితులకు పోలీస్ స్టేషన్‌కు రావాల్సిన అవసరం లేకుండా, అవసరమైతే వారి ఇంటి వద్దకే వెళ్లి ఫిర్యాదులు స్వీకరించి ఎఫ్ఐఆర్ నమోదు చేస్తున్నామని పేర్కొన్నారు.ధన్వాడ మండలం ఎంనోన్‌పల్లి, గ్రామానికి చెందిన పెద్దమల్ల అనురాధ అనే మహిళ, గత ఐదేళ్ల క్రితం దేవరకద్ర మండలం లక్ష్మీపల్లి గ్రామానికి చెందిన పెద్దమొల్ల రవితో వివాహం చేసుకున్నట్లు తెలిపారు. వీరికి ఒక



బాబు, ఒక పాప కూడా ఉన్నారు.అయితే, వివాహం జరిగిన ఒక సంవత్సరం నుంచే తన భర్త రవి మరియు అత్త తిరుపతమ్మ అదనపు కట్నం కోసం తనను శారీరకంగా, మానసికంగా వేధిస్తున్నారని బాధితురాలు ఫిర్యాదు చేసింది. ఈ సమాచారం అందుకున్న వెంటనే ధన్వాడ ఎస్సై వెంకటేష్ గౌడ్ పోలీస్ సిబ్బందితో కలిసి బాధితురాలి గ్రామానికి వెళ్లి ఆమె ఫిర్యాదును నమోదు చేశారు. ఈ సందర్భంగా, సంఘటనపై కేసు నమోదు చేసి ఎఫ్ ఐ ఆర్ కాపీని బాధితురాలికి అందజేసినట్లు ఎస్సై తెలిపారు. కేసు దర్యాప్తు కొనసాగుతుందని పేర్కొన్నారు. ప్రజలు ఎటువంటి ఇబ్బందులు ఎదురైనా పోలీసులను సంప్రదించాలని, బాధితులకు తక్షణ సహాయం అందించేందుకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని ఆయన తెలిపారు.

## మహిళలను అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం : టీజీఐఐసి చైర్మెన్ నిర్మలా జగ్గారెడ్డి

### కుట్టు మిషన్ ల పంపిణీ, బ్యూటీషియన్ కోర్సుల ద్వారా మహిళల జీవనోపాధి మెరుగు పడుతుంది: కలెక్టర్ ప్రావీణ్య

సంగారెడ్డి ప్రతినిధి, అక్షరకలం..

సంగారెడ్డి జిల్లాలో జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ , జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో బేటి బచావో -- బేటి పడావో (దీదీద్రూ) పథకం కింద ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా 50 మంది లబ్ధిదారులకు కుట్టు యంత్రాలను పంపిణీ చేయగా, మరో 25 మంది లబ్ధిదారులకు బ్యూటీషియన్ శిక్షణ తరగతులను ప్రారంభించారు. మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించడం ద్వారా ఆర్థికంగా బలోపేతం చేయడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యంగా నిర్వహించబడింది.ప్రత్యేకంగా ఆర్థికంగా వెనుకబడిన మహిళలు, ఒంటరి మహిళలు, వితంతువులు, చదువు మధ్యలో మానేసిన వారు మరియు ఇతర అర్హులైన లబ్ధిదారులకు ఉపాధి అవకాశాలు కల్పించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశంగా నిలిచింది.ఈ కార్యక్రమాన్ని సంగారెడ్డి జిల్లా బాలసదనంలో టీజీఐసీసీ చైర్‌పర్సన్ శ్రీమతి నిర్మల జగ్గారెడ్డి మరియు జిల్లా కలెక్టర్ శ్రీ ప్రావీణ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణకు సంకేతంగా మొక్కల నాటకం కూడా నిర్వహించారు.కార్యక్రమాన్ని ఉద్దేశించి టీజీఐసీసీ చైర్‌పర్సన్ శ్రీమతి నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ, మహిళల అభ్యున్నతికి ఇటువంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని, మహిళలను అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లడం లక్ష్యమని పేర్కొన్నారు.జిల్లా కలెక్టర్ శ్రీ ప్రావీణ్య గారు మాట్లాడుతూ, బేటి బచావో -- బేటి పడావో పథకం ద్వారా కుట్టు యంత్రాల పంపిణీ



మరియు బ్యూటీషియన్ శిక్షణల ద్వారా మహిళల జీవనోపాధి మెరుగుపడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంగారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ కూన వనితా సంతోష్,జిల్లా మహిళాసాధికారత కేంద్రం సమన్వయకర్త పల్లవి, సీడీపీఓ చంద్రకళ,డీసీపీవో రత్నం, చిల్డ్రన్ సూపరింటెండెంట్ విజయ, కౌన్సిలర్లు రమేష్, అశ్విన్, నాయకులు శాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మంచి అలవాట్లతో ఆరోగ్యాన్ని రక్షించుకోండి

- చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్సె కౌన్సెల్ కే . లక్ష్మిపతి గౌడ్

(అక్షర కలం, నారాయణపేట జిల్లా రిపోర్టర్, ఏప్రిల్,09)

రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ వారి ఆదేశాలకు అనుగుణంగా గురువారం నాడు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ నారాయణపేట వారి ఆధ్వర్యంలోఉట్కూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా న్యాయ విజ్ఞాన సదస్సును చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్సె కౌన్సెల్ కే . లక్ష్మీపతి గౌడ్ ఏర్పాటు చేసారు . ఇట్టి కార్యక్రమంలో డిఫెన్స్ కౌన్సెల్ మాట్లాడుతూ ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని ప్రతి ఏడాది ఏప్రిల్ 7న 'ప్రపంచ ఆరోగ్య దినోత్సవం' జరుపుకొంటున్నామని , ప్రజలు మెరుగైన ఆరోగ్యంతో జీవించాలనేది ఈ రోజు ముఖ్య ఉద్దేశం. అయితే, నిత్యం పనుల్లో బిజీగా గడిపేస్తున్న ప్రజలు తమ ఆరోగ్యాన్ని విస్మరిస్తున్నారని , ఈ నేపథ్యంలో ప్రతి




ఒక్కరూ తమ ఆరోగ్యంపై శ్రద్ధపెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని మరియు మారుతున్న జీవనశైలి, మానసిక ఒత్తిడి, బిజీ బిజీగా ఉన్న జీవన విధానములో చాలా మంది ఆరోగ్యంపై శ్రద్ధ వహించలేకపోతున్నరని, దీంతో అనారోగ్యాల బారిన పడుతున్నారని తెలిపారు . ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండేందుకు పౌష్టికాహారం, వేళకు భోజనం: విటమిన్లు, ఫైబర్, యాంటి ఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉండే కూరగాయలు తీసుకోవాలని , దీనివల్ల దీర్ఘకాలిక వ్యాధులు దరి చేరవని, పండ్లు ఎక్కువగా తినడం వల్ల మీ శరీరం చక్కగా, సరిసమానంగా ఉంటుందని , తీపి, ఉప్పు ఎక్కువగా ఉండే ఆహారం జోలికి వెళ్లకూడదని, అలాగే, సోడా ఎక్కువగా ఉండే పానీయాలు తాగొద్దని, వ్యాయామం చేసేందుకు సమయం లేనట్లయితే మీ ఇల్లు లేదా ఆఫీసుల్లో లిఫ్ట్‌కు బదులు మెట్లు ఉపయోగించాలని, రాత్రివేళ్లలో సరైన నిద్ర అవసరమని, మానసిక ఒత్తిడిలకు గురి కావొద్దని , యోగా, ధ్యానం వంటివి చేయడం వల్ల ఒత్తిడి నుంచి ఉపశమనం పొందవచునని తెలిపారు . ఇట్టి కార్యక్రమానికి డాక్టర్లు సంతోషి , భవాని, సంజీవయ్య ఎం ఎస్సై, పోలీస్ సిబ్బంది , అంగన్వాడి టీచర్లు , ఆశావర్కర్లు , గ్రామా ప్రజలు, పారా లీగల్ వాలంటీర్లు హాజమ్మ , కె. నారాయణ , పాల్గొన్నారు .

## రోడ్ సేఫ్టీ కార్యక్రమాలు విజయవంతం చేయాలి. కలెక్టర్

గద్వాల, అక్షర కలం (ఏప్రిల్ 9):-




ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఈనెల 13 నుంచి 18 వరకు అరైవ్ అలైవ్ రోడ్ సేఫ్టీ పై నిర్వహించే కార్యక్రమాలను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సంబంధిత జిల్లా అధికారులను ఆదేశించారు. గురువారం హైదరాబాదు నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డీజీపి శివధర్ రెడ్డి, సంబంధిత ఉన్నతాధికారులతో కలిసి రోడ్ సేఫ్టీ వీక్ పై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రహదారి ప్రమాదాల్లో ఏటా తెలంగాణ రాష్ట్రంలో పెద్ద సంఖ్యలో ప్రాణ నష్టాలు జరుగుతున్నయన్నారు. గత మూడు నెలల కాలంలోనే రాష్ట్రవ్యాప్తంగా 330 మంది రహదారి ప్రమాదాల్లో మృత్యువాతపడ్డారన్నారు. ఈ నేపథ్యంలోనే రహదారి ప్రమాదాల నివారణకు 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఈనెల 13 నుంచి 18 వరకు రోడ్ సేఫ్టీ పై వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. రోజు వారీగా నిర్వహించే వివిధ అవగాహన కార్యక్రమాల గురించి తెలియజేశారు.గద్వాల ఐడిఓసి వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి సంబంధిత జిల్లా అధికారులతో కలిసి వీసీ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ వీసి అనంతరం జిల్లా అధికారులతో మాట్లాడుతూ రోడ్ సేఫ్టీ కార్యక్రమాలను జిల్లాలో విజయవంతం చేయాలన్నారు. ఈనెల 13న రోడ్ సేఫ్టీ పై గ్రామస్థాయి కమిటీ ఎన్నిక కావాలన్నారు. 14న అంబేద్కర్ జయంతి సందర్భంగా రోడ్ సేఫ్టీ ప్రతిజ్ఞ, ఇతర కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఆర్టీసీ ఆధ్వర్యంలోనూ రహదారి భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ పోలీస్ శాఖ తరపున అరైవ్, అలైవ్ కార్యక్రమాలను జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నామన్నారు. ద్విచక్ర వాహనంపై వెళ్లేటప్పుడు హెల్మెట్ ధరించడం, కారులో ప్రయాణించేటప్పుడు సీట్ బెల్టును పెట్టుకోవడం వంటి జాగ్రత్తలు పాటిస్తే రహదారి ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చు అన్నారు. పిల్లల చేత పెద్దలకు రహదారి భద్రతపై అవగాహన కలిగిస్తే పరివర్తన వస్తుందని అభిప్రాయపడ్డారు. రోడ్ సేఫ్టీ కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు సంబంధిత శాఖల అధికారులందరూ సహకరించాలని ఈ సందర్భంగా ఎస్పీ కోరారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లు లక్ష్మీనారాయణ, నర్సింగరావు, అదనపు ఎస్పీ శంకర్, కలెక్టరేట్ ఏవో భూపాల్ రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రాలను బలోపేతం చేయాలి. జిల్లా కలెక్టర్

గద్వాల, అక్షర కలం (ఏప్రిల్ 9):-



జిల్లాలో అంగన్వాడి కేంద్రాలను బలోపేతం చేసి, పిల్లల సంక్షేమం కోసం కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులను ఆదేశించారు.గురువారం ఐడీఓసీ కాన్ఫరెన్స్ హాల్‌లో అంగన్వాడీ కార్యక్రమాల అమలు,పిల్లల సంక్షేమం,పోషకాహారం,బాల్య వివాహాల నివారణ తదితర అంశాలపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అంగన్వాడి కేంద్రాలను మరింత బలోపేతం చేయాలని,ప్రతి సిబ్బంది తమ బాధ్యతలను కట్టుదిట్టంగా నిర్వహించాలని సూచించారు. పోషకాహార లోపంతో ఉన్న సామ్,మామ్ పిల్లలను ముందుగానే గుర్తించి వారికి ప్రత్యేక పోషకాహార సేవలు అందిస్తూ,వారి సంఖ్యను గణనీయంగా తగ్గించేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.పిల్లల్లో మానసిక, శారీరక ఎదుగుదలను నిరంతరం పర్యవేక్షిస్తూ, ఎదుగుదల లోపం ఉన్నవారికి పౌష్టికాహారం మరియు అవసరమైన వైద్య సేవలు అందించి సాధారణ స్థితికి తీసుకురావాలని సూచించారు.అంగన్వాడి కేంద్రాల్లో పిల్లల భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని,వారు సురక్షితంగా ఇంటికి చేరేవరకు పూర్తి బాధ్యతతో వ్యవహరించాలని సూచించారు.కేంద్రాల్లో అందించే ఆహార పదార్థాల నాణ్యతను కచ్చితంగా పాటిస్తూ, బ్యాచ్ వారీగా సరైన విధంగా పంపిణీ చేయాలని,స్టాక్ రిజిస్టర్లను పక్కాగా నిర్వహించాలని ఆదేశించారు.జిల్లాలో శిశు, మాత మరణాల రేటును తగ్గించేందుకు సమగ్ర చర్యలు తీసుకోవాలన్నారు.అంగన్వాడి కేంద్రాల్లో తాగునీరు, పరిశుభ్రత,హ్యాండ్‌వాష్ అలవాట్లపై ప్రత్యేక దృష్టి పెట్టాలని పేర్కొన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. జిల్లాలో బాల్య వివాహాలను పూర్తిగా అరికట్టాలని సూచించారు.బాల్య వివాహాల నివారణకు అధికారులు,పంచాయతీ సెక్రటరీలు, ప్రజాప్రతినిధులు కలిసి గ్రామ స్థాయిలో కమిటీలు ఏర్పాటు చేసి కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.1098 చైల్డ్ హెల్ప్‌లైన్‌పై విస్తృత అవగాహన కల్పించి, సమస్యలు ఎదురైతే వెంటనే స్పందించాలని ఆదేశించారు.అలాగే సఖి కేంద్రాల సేవలపై ప్రజల్లో అవగాహన పెంచాలని తెలిపారు. సఖి టీమ్, జిల్లా బాలల సంరక్షణ కమిటీతో సమన్వయం చేసుకుని గ్రామ సమావేశాలకు తప్పనిసరిగా హాజరుకావాలని సూచించారు. అంగన్వాడి కేంద్రాలను సమయానికి తెరచి చిన్నారులకు సేవలను క్రమబద్ధంగా అందించాలన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లల సంక్షేమానికి ఉత్తమ విధానాలు అమలు చేసిన సిబ్బందిని గుర్తించి సత్కరిస్తామని కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి సునంద, సీడీపీవోలు, సూపర్వైజర్ లు, అంగన్వాడి సిబ్బంది పాల్గొన్నారు.

## డాక్టర్ ప్రియాంకను అభినందించిన డిఎంహెచ్వో డాక్టర్ జె సంధ్య కిరణ్ మై

గద్వాల,అక్షర కలం (ఏప్రిల్ 9):-

వరల్డ్ హెల్త్ డే సందర్భంగా తెలంగాణ రాష్ట్ర, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ చేతుల మీదుగా, జోగులాంబ గద్వాల జిల్లా రామ్ నగర్ బస్తీ దవఖానలో విధులు నిర్వర్తిస్తున్న డాక్టర్ ప్రియాంకకు ఉత్తమ సేవలకు గాను బెస్ట్ మెడికల్ ఆఫీసర్..గా అభినందించి . డాక్టర్ ప్రియాంకకు, అలాగే గట్టు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ (ఏ ఏ ఎం) పెంచికలపాడు లో ఉత్తమ సేవలు అందించినందుకు ఎం ఎల్ హెచ్ పి నందకిషోర్ మరియు ఏఎన్ఎం కు రవీంద్ర భారతి హైదరాబాద్ లో, ప్రపంచ ఆరోగ్య దినోత్సవం, సందర్భంగా మెమెంటో మరియు ప్రశంషాపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గురువారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో,జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సంధ్యా కిరణమై, డాక్టర్ ప్రియాంకను అభినందించారు, ఈ సందర్భంగా ప్రోగ్రామ్ ఆఫీసర్లు.. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది ..ఈరోజు డాక్టర్ ప్రియాంకకు అభినందనలు తెలిపారు. ఇలాగే



వైద్య సిబ్బంది అందరు కూడా మంచిగా పని చేసి జిల్లాకు మంచి పేరు తేవాలని సందర్భంగా డీఎంహెచ్ఓ కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్లు డాక్టర్ రాజు, డాక్టర్ ప్రసూన, డాక్టర్ అస్గర్ అలీ,ఆఫీస్ సూపరింటెండెంట్ ముని ప్రసాద్,జిల్లా వైద్య ఆరోగ్యశాఖ వైద్య సిబ్బంది ... కే మధుసూదన్ రెడ్డి, వరలక్ష్మి, శివన్న శ్యాంసుందర్ పాల్గొన్నారు

## ఐదు గ్రామపంచాయతీలను తిరిగి భద్రాచలం లో కలపాలి.

అక్షర కలం / భద్రాచలం

భద్రాచలం హరిత టూరిజం నందు తెలంగాణ ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ల ఐక్యవేదిక వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆంధ్రాలో విలీనమైన ఐదు గ్రామపంచాయతీలను తిరిగి భద్రాచలంలో కలుపుట గురించి మీడియాసమావేశంలోముఖ్యఅతిథులుగా పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే డా,,తెల్లం.వెంకట్రావు,రాష్ట్ర



తెలంగాణ ఎంప్లాయీస్ (టిజిఈ, జెఎసి) సెక్రటరీ జనరల్ మరియు రాష్ట్రగెజిటెడ్ఆఫీసర్స్ యునియన్అధ్యక్షులుఏలూరి .శ్రీనివాసరావు,ఆంధ్రాలోకలిసినఐదుగ్రామపంచాయతీలనుతిరిగితెలంగాణలోని భద్రాచలంలో కలపాలని , ప్రస్తుత పార్లమెంటు సమావేశా ల్లో బిల్లు పెట్టాలని ఉద్దేశంతో తెలంగాణ రాష్ట్ర ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీతో పాటు ఉమ్మడి ఖమ్మం జిల్లా నాయకులు, రాష్ట్ర తెలంగాణ ఎంప్లాయీస్ (టిజిఈ , జెఎసి) సెక్రటరీ జనరల్ మరియు రాష్ట్ర గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్ అధ్యక్షులు ఏలూరి. శ్రీనివాసరావు, భద్రాచలం మేజర్ సర్పంచ్ పూనెం.కృష్ణ ,భద్రాచలం ఉద యువకులు,ప్రజలు పాల్గొన్నారు. మాట్లాడుతూ భద్రాచలం చుట్టూ ఎటు చూసినా రెండు కిలోమీటర్ల పరిధిలో ఆంధ్రప్రదేశ్ సరిహద్దు కావడంతో భద్రాచలం అభివృద్ధికి ఇబ్బందిగా మారింది.ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు కలిసి ఐదు గ్రామ పంచాయతీలను భద్రాచలంలో కలపాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ కు సరిహద్దు ప్రాంతం కావడంతో అభివృద్ధికిఇబ్బందులుఏర్పడుతున్నాం ఐ.భద్రాచలంలో కలిపినట్టు అయితే విస్తీర్ణంతో పాటు అభివృద్ధి కూడా జరుగుతుందని తెలిపారు.

అక్షర కలం

# దరఖాస్తు గడువు పొడిగింపు

**గద్వాల, అక్షర కలం (ఏప్రిల్ 9):-**

యస్సి యాక్షన్ ప్లాన్ క్రింద పాడి పశువుల పథకాల నమోదు గడువును ఈ నెల16వ తేదీ వరకు పొడిగించినట్లు ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నుషిత ఒక ప్రకటనలో తెలిపారు. 2025-26 పథకాలలో భాగంగా జోగులాంబ గద్వాల జిల్లాలో అర్హత కలిగిన ఎస్సీ నిరుద్యోగ యువత కోసం అమలు చేస్తున్న ఎస్సీ యాక్షన్ ప్లాన్ పాడి పశువుల యూనిట్ల కోసం అర్హులైన అభ్యర్థులు ఈ నెల 16వ తేదీ లోపు ఎస్సీ కార్పొరేషన్ అధికారిక పోర్టల్ ఓబి ఎంఎంఎస్ ద్వారా ఆన్లైన్‌లో నమోదు చేసుకోవాలని, ఆన్లైన్ దరఖాస్తుతో పాటు అవసరమైన అన్ని పత్రాల జిరాక్స్ కాపీలను సంబంధిత మండల కేంద్రంలో రెండు సెట్లుగా సమర్పించాల్సిందిగా ఆమె తెలిపారు. ఈ అవకాశాన్ని వినియోగించుకుని తక్షణమే నమోదు చేసుకోవాలని ఆమె కోరారు.

# వాటర్ ట్యాంక్ కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి...

**- తాసిల్దార్ కు మెమోరండం సమర్పించిన రాంపూర్ సర్పంచ్...**




**కొల్చారం, ఏప్రిల్09(అక్షర కలం):-**

కొల్చారం మండలం రాంపూర్ గ్రామ ప్రజల దాహార్తి తీర్చేందుకు ప్రభుత్వం 20 సంవత్సరాల క్రితం. రాంపూర్ ఇంద్రనగర్ కాలనీ సమీపంలో వాటర్ ట్యాంక్ నిర్మాణం చేపట్టారు. పక్కనే ఉన్న ఓ 373 సర్వేనెంబర్ ఓ కబ్జాదారుడు ప్రభుత్వం ఏర్పాటు చేసిన వాటర్ ట్యాంకును చుట్టూ ఉన్న భూమిని కబ్జా చేశారు. దీనిపై పలుమార్లు రైతుకు తెలిపిన పట్టించుకోకపోవడంతో గురువారం సర్పంచ్ నెల్లి సంగమేశ్వర్, ఉపసర్పంచ్ శ్రీశైలం ఆధ్వర్యంలో గ్రామస్తులు కలిసి తాసిల్దార్. శ్రీనివాస్ చారికి మెమొరాండం సమర్పించారు. ఈ సందర్భంగా రాంపూర్ సర్పంచ్ సంగమేశ్వర్ మాట్లాడుతూ ప్రజలకు తాగునీరు ఇబ్బందులు ఉండడం వల్ల ఆ ట్యాంకులోకి నీళ్లు సరఫరా చేసి ప్రజల దాహార్తి తీరుస్తానని సర్పంచ్ తెలిపారు. కబ్జా దారునిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గోవర్ధన్ రెడ్డి, కృష్ణ, ప్రశాంత్ , గురు ప్రసాద్, శ్రీనివాస్, నాగరాజు, కృష్ణ, తో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

# సింగూరు నుండి ఘనాపూర్ ఆనకట్టకు నీరు విడుదల చేయాలి.....



**కొల్చారం, ఏప్రిల్ 09(అక్షర కలం):-**

సింగూర్ నుండి చిన్న ఘనాపూర్ ఆయకట్టకు 0.30 నీటిని విడుదల చేయాలని గురువారం నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి గారి నేతృత్వంలో కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ముఖ్యమంత్రి ప్రత్యేక సలహాదారులు రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డి గారిని హైదరాబాదులో వారి స్వగృహంలో కలవడం జరిగిందన్నారు .ఈ సందర్భంగా ఇన్చార్జి రాజి రెడ్డి మాట్లాడుతూ చిన్న ఘనపూర్ ఆయకట్టుకు నీటిని విడుదల చేసి అక్కడ ఉన్న రైతులు ఆదుకోవాలని కోరడంతో వారు సానుకూలంగా స్పందించడం జరిగిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగలా గారి మల్లేష్ గౌడ్, చిన్న ఘనాపురం సర్పంచ్ చందాపురం మధుసూదన్ రెడ్డి, చిన్న ఘనాపురం గ్రామ శాఖ అధ్యక్షుడు గజబోయిన అశోక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు నాయి కోటి రమేష్, మోర శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన విద్యా బోధన అందించాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 09:**

ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన విద్యా బోధన అందించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. గురువారం జిల్లాలోని నస్పూర్ మండలం సీతారాంపల్లి గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి పాఠశాల పరిసరాలు, మూత్రశాలలు, రిజిస్టర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, ప్రభుత్వం విద్యారంగాన్ని బలోపేతం చేస్తూ అన్ని ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు కల్పించి నాణ్యమైన విద్య అందించే దిశగా చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ క్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని, మెనూ ప్రకారం సకాలంలో విద్యార్థులకు పౌష్టిక ఆహారం అందించాలని తెలిపారు. పాఠశాలలో ఏమైనా మరమ్మతులు ఉన్నట్లయితే వెంటనే పూర్తి చేసే విధంగా



అధికారులు చర్యలు తీసుకోవాలని, వేసవి కాలం అయినందున ఆరోగ్యం దృష్ట్యా పాటించవలసిన జాగ్రత్తలను విద్యార్థులకు వివరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎయిడ్స్‌పై అవగాహన కలిగి ఉంటే.. వ్యాధి నిర్మూలన సులువు

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్

**గద్వాల అక్షర కలం(ఏప్రిల్ 9):-**

ఎయిడ్స్ వ్యాధి సంక్రమించకుండా ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పిలుపునిచ్చారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాల్లో భాగంగా నిర్వహిస్తున్న ఆరోగ్య వారోత్సవాల్లో గురువారం ఎయిడ్స్ వ్యాధి నిర్మూలనకు సంబంధించిన కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం గద్వాల జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి వద్ద ఎయిడ్స్ అవగాహన ర్యాలీని జిల్లా కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. ప్రభుత్వ ఆసుపత్రి నుంచి అంబేద్కర్ చౌరస్తా మీదుగా కృష్ణవేణి చౌరస్తా వరకు నిర్వహించిన ర్యాలీలో అతిథులు, వైద్యాధికారులు, నర్సింగ్, మెడికల్ కళాశాలల విద్యార్థులు ఎయిడ్స్ నిర్మూలనపై ముద్రించిన ప్లకార్డులు ప్రదర్శిస్తూ, నినాదాలు చేస్తూ ర్యాలీలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎయిడ్స్ అనేది హెచ్ఐవి వైరస్ కారణంగా సంక్రమించే ఒక వ్యాధి అని, ఇది శరీరంలోని రోగ నిరోధక వ్యవస్థను దెబ్బతీస్తుందన్నారు. అసురక్షిత లైంగిక సంబంధాలు, ఎయిడ్స్ వ్యాధి కలిగిన వ్యక్తికి చేసిన సూదులతోనే ఇతరులకు చేయడం, స్క్రీనింగ్ చేయని రక్త




మార్పిడి, తదితర కారణాలతో ఎయిడ్స్ వ్యాధి ఒకరి నుంచి మరొకరికి సంక్రమిస్తుందన్నారు. తీవ్రమైన బరువు తగ్గుదల, చర్మంపై గాయాలు, దీర్ఘకాలిక విరేచనాలు, జ్వరం, వాంతులు వంటి లక్షణాలు కనిపిస్తే ఎయిడ్స్ పరీక్షలు చేసుకోవాలని సూచించారు. ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులు ఏఆర్ టీ చికిత్స తీసుకుంటే వైరస్ నియంత్రించడంలో సహాయపడుతుందన్నారు. అలాగే సకారాత్మక జీవనశైలి, ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. అనంతరం ఎయిడ్స్ వ్యాధి నిర్మూలన ప్రతిజ్ఞను చేయించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, డిఎంహెచ్ఓ సంధ్య కిరణ్మయి, జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి పర్యవేక్షకులు ఇందిర, ప్రోగ్రాం అధికారి రాజు, ఇతర వైద్యాధికారులు, డాక్టర్లు, వైద్య సిబ్బంది, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# రైతులు ఆధునిక సాంకేతికతను వినియోగించుకోవాలి....

**- విభిన్న పంటలను సాగు చేయడం ద్వారా ఆర్థికంగా బలోపేతం కావాలి....**

**- పంట మార్పిడి అవసరం....**

**- పశుసంవర్ధక శాఖ గాలి కుంట వ్యాధి నివారణ చర్యలు.....**

**మెదక్/ కొల్చారం ఏప్రిల్ 09( అక్షర కలం):-**

జిల్లాలో ఉన్న మత్స్య పారిశ్రామిక సహకార సంఘాలకు చేపల పెంపకంపై, చేపల ఉపాధి పై అవగాహన కల్పించాలి. ఉద్యానవన శాఖ ద్వారా ఆయిల్ ఫామ్ పంటపై రైతులు ముగ్గు చూపేలా చర్యలు వ్యవసాయ ఉద్యానవన, పశుసంవర్ధక శాఖ, మత్స్యశాఖల కార్యకలాపాల ప్రగతిపై సుదీర్ఘంగా. చర్చించిన కలెక్టర్ ప్రతిమా సింగ్కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ప్రతిమ సింగ్ గురువారం వ్యవసాయ శాఖ మరియు అనుబంధ



శాఖలు లీడ్ బ్యాంక్ మేనేజర్, హార్టికల్చర్ ఒ సెరికల్చర్, మత్స్య శాఖ మరియు పశువైద్య శాఖ వారికీ సమవేశం ఏర్పాటు చేసారు.ముందుగా వ్యవసాయ శాఖ ప్రగతిపై మాట్లాడుతూ రైతుల ఆదాయాన్ని పెంపొందించడంతో పాటు, వ్యవసాయంలో స్థిరత్వాన్ని సాధించేందుకు పంట వివిధీకరణ (క్రాప్ డైవర్సిఫికేషన్ ) అత్యంత అవసరమని పేర్కొన్నారు.వరి వంటి సంప్రదాయ పంటలపై ఆధారపడకుండా, పప్పుధాన్యాలు, నూనె గింజలు, కూరగాయలు, పండ్ల పంటలు వంటి ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని సూచించారు. దీని ద్వారా రైతులు మంచి లాభాలను పొందగలరని తెలిపారు.పంటల మార్పిడి (క్రాప్ రొటేషన్ ), నీటి వినియోగంలో మితవ్యత, నేల ఆరోగ్యం పరిరక్షణ వంటి అంశాలను కూడా ఈ సందర్భంగా వివరించారు. ప్రభుత్వ పథకాలు, సబ్సిడీలు, శిక్షణా కార్యక్రమాల ద్వారా రైతులకు సహాయం అందిస్తున్నట్లు అధికారులు తెలియజేశారు.పశు సంవర్ధక శాఖ పై సమీక్షిస్తూ గాలి కుంట వ్యాధి నివారణ చర్యలు చేపట్టాలన్నారు. పశువైద్యం మందులన్నీ అందుబాటులో ఉండాలన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాలను పూర్తి చేయాలన్నారు. మత్స్యశాఖ పై సమీక్షిస్తూ మత్స్య శాఖలో ఉన్న ఉద్యోగ ఖాళీలను గుర్తించి ఉన్నతాధికారులకు పంపించాలన్నారు.జిల్లాలో ఉన్న మత్స్య పారిశ్రామిక సహకార సంఘాలకు చేపల పెంపకంపై, చేపల ఉపాధి పై అవగాహనకల్పించాలన్నారు. మత్స్య పారిశ్రామిక సహకార సంఘాలు లేని గ్రామాల్లో నూతన రిజిస్ట్రేషన్లు పూర్తి చేయాలన్నారు. మత్స్యకార మహిళలకు చేప ఉత్పత్తి వంటకాలు నేర్పించి ఉపాధి పొందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఉద్యానవన శాఖ ద్వారా రైతులను పామాయిల్ పంట వైపు మొగ్గు చూపేలా ప్రోత్సహించాలన్నారు జిల్లాలో పామాయిల్ విస్తీర్ణం పెరగాలని లక్ష్యాలు సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి దేవకుమార్, పశుసంవర్ధక శాఖ అధికారి వెంకటయ్య , మత్స్య శాఖ అధికారి మల్లేశం, ఉద్యానవన శాఖ అధికారి ప్రతాప్ సింగ్ , ఎల్ .డి ఎం బాపూజీ, తదితరులు పాల్గొన్నారు.

# సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ పనులు వేగవంతం చేయాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 09:**

సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. గురువారం జిల్లాలోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో డిసిపి ఎ భాస్కర్, జిల్లా అటవీ అధికారి శివ్ ఆశిష్ సింగ్ లతో కలిసి సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ విస్తరణపై జిల్లా స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, ప్రస్తుత పరిస్థితుల నేపథ్యంలో ఎల్ పి జి సరఫరాలో ఏర్పడిన అంతరాయాలను సమర్థంగా ఎదుర్కొనేందుకు, పైప్‌లైన్ సహజ వాయువు వినియోగాన్ని ప్రోత్సహించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ విస్తరణ పనులను వేగవంతం చేయాలని, అనుమతుల ప్రక్రియను సరళీకరించడంపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ పనులకు సంబంధించిన అనుమతులను 24 గంటలలో మంజూరు చేసే విధానాన్ని ఖచ్చితంగా అమలు చేయాలని, ఆలస్యం అయితే డీమ్డ్ పర్మిషన్ గా పరిగణించడం జరుగుతుందని తెలిపారు. సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ నెట్‌వర్క్ ఏర్పాటుకు సంబంధించిన రెంటల్, లీజ్ ఛార్జీలను తాత్కాలికంగా మాఫీ చేయడం జరిగిందని, పనుల వేగవంతానికి సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ సంస్థలకు 24 గంటల పని సమయం, శబ్ద కాలుష్యం నిబంధనలను పాటించేలా అనుమతులు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. పి ఎన్ జి, ఎల్ పి జి మధ్య సమన్వయాన్ని పౌరసరఫరాల శాఖ



సమర్థవంతంగా నిర్వహించాలని, అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో పని చేసి సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ విస్తరణ పనులను వేగవంతం చేయాలని, ప్రజలకు నిరంతర ఇంధన సరఫరా అందించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీనివాసరావు, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



అక్షరకలం
APTELRNI No. 2009/27246

# మేరా యువభారత్ ఆధ్వర్యంలో క్రీడా సామగ్రి పంపిణీ ;



(అక్షర కలం, నారాయణపేట జిల్లా రిపోర్టర్, ఏప్రిల్,09)

మల్లేపల్లి గ్రామంలో గురువారం మేరా యువభారత్ ఆధ్వర్యంలో యువ మండల్ వికాస్ అభియాన్ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా గ్రామంలోని వివేకానంద యువజన సంఘం సభ్యులకు క్రీడా సామగ్రిని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మేరా యువభారత్ జిల్లా ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ అనిల్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ, గ్రామాల్లో ఉన్న యువజన సంఘాలను మేరా యువభారత్‌తో అనుసంధానం చేయడం ఈ కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ఈ అనుసంధానం ద్వారా యువజన సంఘాలకు అనేక అవకాశాలు, ప్రోత్సాహం లభిస్తాయని అన్నారు. ఈ సందర్భంగా యువజన సంఘం సభ్యులకు వాలీబాల్, ఫుట్‌బాల్, హ్యాండ్‌బాల్, ఫ్రిస్బీ, స్కిప్పింగ్ వంటి క్రీడా సామగ్రిని అందజేశారు. ప్రత్యేకంగా గ్రామ సర్పంచ్ నా. కతలప్ప గారు మాట్లాడుతూ, మేరా యువభారత్ నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం గ్రామ యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడంలో ఎంతో కీలక పాత్ర పోషిస్తోందని అన్నారు. ఇలాంటి కార్యక్రమాలు యువజన సంఘాలను బలోపేతం చేసి, వారిని సామాజిక సేవా కార్యక్రమాల వైపు ప్రోత్సహిస్తాయని ఆయన ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో యువకులు అరవింద్, బాలస్వామి, నాగేష్, శేఖర్, భాను ప్రసాద్, పి.ఎన్ లక్ష్మణ్, శీను, శివ, కురుమూర్తి, కేబి రఘు, జి అనిల్, పి.ఎన్ నరసింహ, పి.ఎన్ చిన్న ఎల్ శేఖర్, ఎల్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ గూటికి మైనారిటీ సోదరీమణుల భారీ రాక

### 200 మందికి పైగా మహిళలు పార్టీలో చేరిక

### సంజీవ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో కార్యక్రమం

మహబూబ్‌నగర్, ఏప్రిల్.09. అక్షర కలం :

జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి బలం చేకూర్చేలా మైనారిటీ సోదరీమణులు భారీగా పార్టీలో చేరారు. జిల్లా డీసీసీ అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్, టీపీసీసీ జనరల్ సెక్రటరీ (మైనారిటీ) ఉజ్మా షాకిర్ ఆధ్వర్యంలో సుమారు 200 మంది మహిళలు కాంగ్రెస్ కుటుంబంలోకి



చేరారు. ఈ సందర్భంగా సంజీవ్ ముదిరాజ్ వారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సంజీవ్ ముదిరాజ్ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ఎప్పటికీ సమానత్వం, న్యాయం, సాధికారత కోసం పోరాడుతూ వస్తోందన్నారు. పూర్వ నాయకుల నుంచి ఇప్పటి వరకు పేదలు, బలహీన వర్గాలు, ముఖ్యంగా మైనారిటీ మహిళల గొంతుకగా కాంగ్రెస్ నిలిచిందని పేర్కొన్నారు. మైనారిటీ సంక్షేమం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన తెలిపారు. విద్య, ఉపాధి, గౌరవప్రదమైన జీవితం అందించడమే లక్ష్యంగా స్కాలర్‌షిప్‌లు, మైనారిటీ విద్యాసంస్థల బలోపేతం, స్వయం ఉపాధి పథకాలు అమలు చేస్తున్నామని వివరించారు. మహిళా సాధికారతకు ప్రాధాన్యం ఇస్తూ, స్వయం సహాయక సంఘాల బలోపేతం, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాల ద్వారా ఆర్థిక స్వావలంబన కల్పిస్తున్నామని చెప్పారు. బాలికల విద్య కోసం ప్రత్యేక స్కాలర్‌షిప్‌లు, హాస్టల్ సౌకర్యాలు, మహిళల భద్రత కోసం చట్టపరమైన సహాయం అందిస్తున్నామన్నారు. రాజకీయాలు మరియు ప్రజా జీవితంలో మహిళలకు నాయకత్వ అవకాశాలు కల్పించడం కాంగ్రెస్ లక్ష్యమని తెలిపారు. "ఒక మహిళ బలంగా ఉంటే కుటుంబం బలంగా ఉంటుంది... కుటుంబాలు బలంగా ఉంటే దేశం బలంగా ఉంటుంది" అని పేర్కొంటూ, పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ కాంగ్రెస్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. మీ గొంతుక వినబడేలా, సమస్యలు పరిష్కారమయ్యేలా పూర్తి సహకారం అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ఫయాజ్ అవేజ్, డీసీసీ జనరల్ సెక్రటరీ పరమేష్, ఐఎన్‌టీయూసీ అధ్యక్షులు రాములు యాదవ్ తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# సింగూర్ నీటి విడుదలకు మంత్రి హామీ...

### – నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి....

మెదక్/ కొల్చారం ఏప్రిల్09(అక్షర కలం):-

సచివాలయంలో గురువారం నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి ఆధ్వర్యంలో నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి గారిని కలిసిన కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు. 0.3 టిఎంసి నీటిని వెంటనే సింగూర్ నుండి ఘనపూర్ ఆయకట్ట కు విడుదల చేయాలని మంత్రి గారిని కోరడంతో సానుకూలంగా స్పందించి ఈరోజు సీఎం గారితో మాట్లాడి నీటి విడుదల చేయించే ప్రయత్నం చేస్తానని హామీ ఇవ్వడం జరిగిందని కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలిపారు .ఈ ఒక్క తడితో కొల్చారం మండలంలోని రైతులకు మేలు జరుగుతుందని ఈ సందర్భంగా తెలియపరుస్తూ ఒక రిక్వెస్ట్ లెటర్ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగుల గారి మల్లేశం గౌడ్, చిన్న ఘనపూర్ గ్రామ సర్పంచ్ చందాపురం మధుసూదన్ రెడ్డి, చిన్న ఘనపూర్ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు గజ బోయిన అశోక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మోర శేఖర్, నాయకోటి రమేష్, తదితరులు పాల్గొన్నారు.



# ఎయిడ్స్‌పై అవగాహనతోనే నివారణ సాధ్యం....

### ఎయిడ్స్‌పై అవగాహన పెంపొందించడం ద్వారా....

### – సమాజాన్ని ఆరోగ్యవంతంగా ఉంచుకోవచ్చు.....

### – జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్.....

మెదక్ /కొల్చారం ఏప్రిల్ 09(అక్షర కలం):-

ఎయిడ్స్‌పై అవగాహనతోనే నివారణ సాధ్యం అని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు. 99 రోజుల ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలోలి భాగంగా ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఆరోగ్య వారోత్సవాల కింద నాలుగో రోజు ఎయిడ్స్ పై అవగాహన, నివారణ దినోత్సవం సందర్భంగా గురువారం రెడ్ రన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్, అదనపు కలెక్టర్ నగేష్ , జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీరామ్ , ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ సునీత ,డి సి హెచ్ ఎస్ శివ దయాల్, నర్సింగ్ కాలేజ్ బాలికలు హాజరై, ఈ రెడ్ రన్ వాకథాన్ ర్యాలీని జెండా ఊపి కలెక్టర్ ప్రారంభించారు. ఈ నేపథ్యంలో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి నుండి రామ్ దాస్ చౌరస్తా వరకు వరకు ఎయిడ్స్ నివారణపై అవగాహన కల్పిస్తూ ఈ రెడ్ రన్ వాకథాన్ ర్యాలీని చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎయిడ్స్ (హీవ్ /ఎయిడ్స్ ) వ్యాధిపై ప్రజల్లో అవగాహన పెంపొందించడం అత్యంత అవసరమని







పేర్కొన్నారు. ఎయిడ్స్ ఒక నివారించలేని (ఇంకరబుల్ ) వ్యాధి అయినప్పటికీ, సరైన జాగ్రత్తలు తీసుకుంటే దీనిని అరికట్టవచ్చని తెలిపారు. అసురక్షిత లైంగిక సంబంధాలు, సంక్రమిత రక్తం (ఇన్ఫెక్టెడ్ బ్లడ్ ట్రాన్స్ఫ్యూషన్ ), వాడిన సిరంజీల ద్వారా ఈ వ్యాధి వ్యాప్తి చెందుతుందని వివరించారు. అందువల్ల ప్రతి ఒక్కరూ సురక్షిత పద్ధతులను పాటిస్తూ, జాగ్రత్తగా ఉండాలన్నారు. జిల్లాలో కూడా (385) హెచ్.ఐవిఎయిడ్స్ కేసులు) బాధితులకు జిల్లా కేంద్రంలోని జిల్లా ప్రభుత్వఆస్పత్రిలో లో గల ఏఆర్టీ కేంద్రంలో అవసరమైన చికిత్స అందిస్తున్నామన్నారు. ఈ మేరకు బాధితులు భయపడకుండా ప్రభుత్వ ఆసుపత్రుల్లో చికిత్స పొందాలని సూచించారు. రాందాస్ చౌరస్తాలో ఎయిడ్స్ నివారణపై అదనపు కలెక్టర్ నగేష్ సమీక్ష సమావేశంలో మాట్లాడుతూ. ఎటువంటి భయోందాలకు గురికాకుండా హెచ్ఐవి పరీక్షలు నిర్వహించుకోవాలని పాజిటివ్ అని నిర్ధారణ అయితే తగు జాగ్రత్తలు తీసుకుంటూ హెచ్ఐవి వ్యాధిని సమూలంగా నిర్మూలించేందుకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో పల్లెల్లో, పట్టణాల్లో ఎయిడ్స్ నివారణపై అవగాహన కల్పించేందుకు కళాజాతలు, ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ప్రజలు ఈ కార్యక్రమాలలో పాల్గొని, వ్యాధి గురించి సరైన సమాచారం తెలుసుకోవాలని కోరారు. ర్యాలీలో వైద్య అధికారులు, ఆశాలు, సిబ్బంది, వైద్య విద్యార్థులు, నర్సింగ్ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని, చేతిలో ప్లకార్డులు పట్టుకొని "ఎయిడ్స్ నివారణ" నినాదాలతో ప్రజలకు సందేశం అందించారు. ఈ కార్యక్రమంలో డీఎంహెచ్ఓ డాక్టర్ శ్రీరామ్ ,ఇతర సంబంధిత వైద్యాధికారులు, ఏఎన్ఎంలు, ఆశాలు, వైద్య విద్యార్థులు, నర్సింగ్ విద్యార్థులు, ఆరోగ్య శాఖ సిబ్బంది, ఎన్జీఓలు, తదితరులు పాల్గొన్నారు.

# రెండు పడక గదుల ఇండ్లు అద్దెకిస్తే కేటాయింపు రద్దు

### మెడికల్ కళాశాల విద్యార్థుల, సిబ్బంది హాజరు నివేదించాలి.

### ఇందిర మహిళా శక్తి భవన నిర్మాణం వేగవంతం కావాలి.

### –జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్.

గద్వాల అక్షర కలం (ఏప్రిల్ 9):-

గద్వాల పట్టణ శివారులోని రెండు పడక గదుల ఇండ్ల సమీపంలో జిల్లా ఆసుపత్రి, మెడికల్, నర్సింగ్ కళాశాలలు, సెంట్రల్ మెడిసిన్ స్టోర్స్ భవనాలు నిర్మించడంతో ఈ ప్రాంతం మెడికల్ హబ్ గా అభివృద్ధి చెందబోతోందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. గురువారం గద్వాల శివారులో రూ. 5.7 కోట్ల నిధులతో నిర్మిస్తున్న ఇందిర మహిళా శక్తి భవనంతో పాటు పక్కనే కేంద్రీయ విద్యాలయ నిర్మాణానికి ప్రతిపాదించిన స్థలాన్ని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. అలాగే మెడికల్, నర్సింగ్ కళాశాలల భవనాలు, రెండు పడక గదుల ఇండ్ల సముదాయంను సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఇందిర మహిళా శక్తి భవన నిర్మాణం నిర్దేశిత సమయంలోగా పూర్తి చేయాలని గుత్తేదారును ఆదేశించారు. ఈ భవనం ప్రారంభించుకున్నాక మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులకు వివిధ సందర్భాల్లో శిక్షణ కార్యక్రమాలు, సమావేశాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. భవనంలో నిర్మిస్తున్న డార్మెటరీ హాల్స్, ఓపెన్ డైనింగ్, కిచెన్, తదితర గదులను తిరిగి పరిశీలించారు. భవనం చుట్టూ ప్రహరీ నిర్మాణానికి, ఫర్నిచర్, ఇతర సౌకర్యాలు కల్పించేందుకు అవసరమైన నిధులకై ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. కేంద్రీయ విద్యాలయ నిర్మాణానికి ఐదు ఎకరాల స్థలం కావలసి ఉండడంతో రెవెన్యూ అధికారులు ప్రతిపాదించిన స్థలాన్ని కలెక్టర్ పరిశీలించారు. మ్యాప్ ద్వారా పూర్తి వివరాలను సంబంధిత అధికారులు కలెక్టర్ కు తెలియజేశారు. ఈ



సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భవన నిర్మాణ డిజైన్ పూర్తయితే ప్రతిపాదిత స్థలం వద్ద రహదారుల నిర్మాణానికి ప్రతిపాదనలు చేయవచ్చన్నారు. 2026–2027 విద్యా సంవత్సరంలోనే కేంద్రీయ విద్యాలయ తరగతులు ప్రారంభించాల్సి ఉన్నందున భవన నిర్మాణం పూర్తయ్యే వరకు గోనుపాడు గ్రామం వద్ద ఉన్న గద్వాల మండల కస్తూరిబా విద్యాలయ భవనంలో తాత్కాలికంగా తరగతులు నిర్వహించాలన్నారు. కలెక్టరేట్ సమీపంలో ప్రస్తుతం నిర్వహిస్తున్న నర్సింగ్ కళాశాల భవనంలో కస్తూరిబా విద్యాలయ నిర్వహణకు పరిశీలించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం ని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి నూతన భవనంలో తాత్కాలికంగా నిర్వహిస్తున్న మెడికల్ కళాశాలను కలెక్టర్ సందర్శించారు. విద్యార్థుల, సిబ్బంది హాజరు నివేదికను ఎప్పటికప్పుడు తమకు పంపాలని ఆదేశించారు. కళాశాలలోని వివిధ విభాగాల్లో పనిచేసే ఔట్సోర్సింగ్ సిబ్బంది నియామకానికి ఉన్న సమస్యలను పరిష్కరించి నిబంధనల ప్రకారం నియామకాలు చేపట్టాలన్నారు. అనంతరం మెడిసిన్ విద్యార్థులు తరగతి గదిలో నిర్వహిస్తున్న క్విజ్ పోటీలను కలెక్టర్ కాసేపు కూర్చుని పరిశీలించారు. ప్రస్తుత భవనం ముందు రూ.140 కోట్ల అంచనా తో నిర్మించే మెడికల్ కళాశాల భవన నిర్మాణానికి త్వరలోనే శంకుస్థాపన చేయడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా పలువురు మెడిసిన్ విద్యార్థులు తమ సమస్యలపై కలెక్టర్ కు వినతిపత్రాలు ఇవ్వగా పరిశీలించి పరిష్కరిస్తామన్నారు. అలాగే పక్కనే రూ.12 కోట్లతో నిర్మిస్తున్న క్రిటికల్ కేర్ యూనిట్ భవనాన్ని కలెక్టర్ పరిశీలించారు. నర్సింగ్ కళాశాల అకాడమిక్, వసతి గృహ భవనాల నిర్మాణ పనులు మిగిలి ఉంటే వెంటనే పూర్తి చేయాలని కలెక్టర్ సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. నర్సింగ్ కళాశాల భవనంలో వివిధ విభాగాలను పరిశీలించి తగు సూచనలు చేశారు. అనంతరం సమీపంలోని సెంట్రల్ మెడిసిన్ స్టోర్స్ భవనాన్ని సందర్శించి అక్కడి అధికారులతో మాట్లాడారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ వైద్యశాలలకు ఇక్కడి నుంచే మందులను, ఇతర మెడికల్ సామాగ్రిని సరఫరా చేస్తున్నందున తగు సూచనలు చేశారు. చివరగా రెండు పడక గదుల ఇండ్లను సందర్శించిన జిల్లా కలెక్టర్ అక్కడి పలువురు లబ్ధిదారులతో మాట్లాడారు. డిప్పు విధానంలో రెండు పడక గదుల ఇండ్లను కేటాయించబడ్డ అర్హులైన లబ్ధిదారులే నివాసం ఉండాలని, అద్దెకు ఇవ్వడం, అమ్ముకోవడం వంటివి చేస్తే కేటాయింపు రద్దుచేసి ఇతర అర్హులైన లబ్ధిదారులకు ఆ ఇండ్లను ఇవ్వడం జరుగుతుందన్నారు. రెండు పడక గదుల ఇండ్ల సముదాయం వద్ద నీటి సమస్యను పలువురు లబ్ధిదారులు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రింగ్ రోడ్డు సమీపంలో మెడికల్ హబ్ గా అభివృద్ధి చెందుతున్న ప్రాంతంలో రెండు పడక గదుల సముదాయం నిర్మించడంతో ఈ ప్రాంతానికి భవిష్యత్తులో ఎంతో ప్రాధాన్యత ఉంటుందన్నారు. ఇలాంటి విలువైన ప్రదేశంలో నిర్మించిన రెండు పడక గదుల ఇండ్లను వినియోగించుకోకుండా దుర్వినియోగం చేయడం తగదన్నారు. లబ్ధిదారులకు ఏ సమస్య ఉన్న పరిష్కరిస్తామని, నివసించకుండా ఉన్నవాళ్లు నెల రోజుల్లోగా గృహప్రవేశాలు చేసుకోవాలని లేదంటే వారికి కేటాయించిన ఇండ్లను ఇతర అర్హులైన వారికి కేటాయింపు చేయడం జరుగుతుందని ఈ సందర్భంగా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ పర్యటనలో ఆర్డీవో శ్రీనివాసరావు, పంచాయతీరాజ్ ఈఈ ప్రభాకర్, డిఈ లక్ష్మన్న, డీఈవో విజయలక్ష్మి, టిజి ఎంఎస్ ఐడిసి డిఈ శ్రీనివాసులు, ఏఈ రహీం, మెడికల్ కళాశాల వైస్ ప్రిన్సిపల్ నాగేశ్వరరావు, పర్యవేక్షకులు ఇందిర, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ హనుమంతమ్మ, గద్వాల తహసిల్దార్ హరికృష్ణ, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955